VISALAANDHRA VIJAYAWADA PHONE No 376

6 పేజీలు 6 నయాపైసలు రిజిస్టర్డు నెం. 193

700307

విశాలాంధ్ర

సంపుటి 8] విజయవాడ • 21 అక్టోబరు 1959 • బుధవారం [సంచిక 192

అమెరికా యువకునికి సోవియట్ పౌరసత్వం

మాస్కో, అక్టోబరు 20

మాస్కోలో జరిగిన అమెరికా ప్రదర్శన సందర్భంలో అక్కడకు వచ్చిన ప్లాస్టిక్ ఇంజనీరింగ్ నిపుణుడైన ఒక అమెరికా యువకుడు [illegible] సోవియట్ పౌరసత్వం కోరాడు. సోవియట్ ప్రభుత్వం అందుకు అంగీకరించింది. [illegible] అమెరికాలో భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

సింహళంలో [illegible] సడలింపు

కొలంబో, అక్టోబరు 20

సింహళంలో నేటి మధ్యాహ్నం నుండి పత్రికా వార్తలపై ముందుగా విధించబడిన బాధనలు సడలించబడ్డాయి.

నేటి ఉదయం జరిగిన ప్రభుత్వ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఈ నిర్ణయం జరిగింది.

పి. వి. జి. రాజుగారి వర్గం కాంగ్రెసుపార్టీలో చేరిపోతుందా?

సోషలిజాన్ని గురించిన కాంగ్రెసు వైఖరికే తాము సన్నిహితంగా ఉన్నట్లు శ్రీ రాజు వెల్లడి

అయితే ప్రస్తుతానికి తాము ప్రతిపక్షంలోనే ఉన్నట్లు హైద్రాబాద్ పత్రికాగోష్ఠిలో ప్రకటన

హైద్రాబాద్, అక్టోబరు 20

సోషలిజంపట్ల, సోషలిస్టుపార్టీ ప్రదర్శిస్తున్న వైఖరి కంటె కాంగ్రెసు ప్రదర్శిస్తున్న వైఖరికే తాము సన్నిహితంగా ఉన్నామని సోషలిస్టు డెమోక్రటిక్ పార్టీ నాయకుడు శ్రీ పి. వి. జి. రాజు నేడిక్కడ పత్రికా విలేఖరుల గోష్ఠిలో స్పష్టంచేశారు. కాంగ్రెస్ రాజకీయాలను పునః పరిశీలించవలసిందిగా తన అనుయాయులను, సోషలిస్టులందరికీ ఆయన విజ్ఞప్తిచేశారు.

శ్రీ పి. వి. జి. రాజు నేడు ఒక గంటసేపు పత్రికా విలేఖరులతో జరిపిన గోష్ఠిలో తన వర్గం కాంగ్రెస్‌లో చేరబోతున్నారనే భావం పత్రికా విలేఖరులకు కలిగింది.

"ఆంధ్రప్రదేశ్ శాసనసభలో సహకార వ్యవసాయాన్ని, భూసంస్కరణలను మా వర్గంలోని 18 మంది శాసనసభ్యులు బలపరచాలంటే మేము కాంగ్రెస్‌కు [illegible]." అని ఆయన అన్నారు.

అయితే మీరు ప్రతిపక్షాన్ని వదలి కాంగ్రెస్‌లో చేరుతారా? అన్న ప్రశ్నకు శ్రీ పి. వి. జి. రాజు సూటి [illegible] సమాధానం ఇవ్వకుండా "ప్రస్తుతం ఏ విధమైన [illegible] ప్రస్తుతానికి మేము ప్రతిపక్షంలో ఉన్నట్లే లెక్క" అన్నారు.

ఇవన్నీ తన స్వంత అభిప్రాయాలు మాత్రమేనని తన పార్టీవారు ఆలోచించి ఒక నిర్ణయానికి రావలసి వుందని శ్రీ రాజు అన్నారు.

శ్రీ [illegible], శ్రీ జయప్రకాశ్, శ్రీ అశోక మెహతా మొదలైన ప్రసోషలిస్టు నాయకులతో [illegible] పోల్చితే వారికంటె అనేకరెట్లు ఎక్కువగా పండిత నెహ్రూ పోకడలకే [illegible] శ్రీ రాజు అన్నారు.

ఆంధ్ర భూసంస్కరణల బిల్లులో గరిష్టపరిమితిని గురించి, అందుకు ప్రభుత్వం [illegible] ప్రాతిపదిక గురించి అడుగగా శ్రీ రాజు ఇలా అన్నారు. "ఈ విషయంలో తెలంగాణా చట్టాన్ని ఆంధ్రప్రాంతానికి విస్తరింపజేయాలని, అందుకు తగు మార్పులు చేయాలని నా అభిప్రాయం. [illegible] 3630 [illegible] ఉండే భూమి గరిష్టపరిమితిగా నిర్ణయించాలి." నా అభిప్రాయం కూడా.

ఇది వ్యక్తికా, కుటుంబానికా? అని అడిగిన ప్రశ్నకు "అది [illegible] సంబంధించిన విషయం" అని అన్నారు.

పర్ష్యన్ సింధు శాఖలోని ఆంధ్రుల జాతీయాభిమానం

పర్ష్యన్ సింధు దుబాయి, అక్టోబరు 17

ఆంధ్రలో వరద బాధితుల సహాయార్థం పర్ష్యన్ సింధు దుబాయిలోని ఆంధ్రులు విరాళాలు పంపుతున్నట్లు శ్రీ అబ్బాస్ [illegible], శ్రీ [illegible], శ్రీ [illegible] "విశాలాంధ్ర" సంపాదకునికి వ్రాసిన లేఖలో తెలియజేశారు.

ఆ లేఖలో ఇలా వుంది:

"ఆంధ్రలో వరదలవల్ల పంట భూములు నాశనమైనట్లు, వేలకుటుంబాలు నిరాశ్రయులై [illegible] నివసిస్తున్నట్లు "విశాలాంధ్ర" ద్వారా విని ఎంతో విచారపడుతున్నాము. వరద బాధితులకోసం పర్ష్యన్ సింధు శాఖలోని తెలుగు సోదరుల వద్ద విరాళాలు వసూలుచేస్తున్నాము. ఇప్పటికి రెండువందల రూపాయలు వచ్చాయి. ఇంకా [illegible] వసూలు [illegible]"

చంద్రుని పుట్టుక

రష్యన్ శాస్త్రజ్ఞుల పరిశోధన

మాస్కో, అక్టోబరు 19

ప్రస్తుతం అంతరిక్షంలో పర్యటిస్తున్న అంతర్గ్రహ కేంద్రం చంద్రుని పుట్టుకను గురించి జరిపే పరిశోధన కృషిలో సోవియట్ శాస్త్రవేత్తలకు తోడ్పడగలదని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక "ప్రావ్దా"లో ఒక ప్రముఖ రష్యన్ శాస్త్రవేత్త నేడు తెలియజేశారు.

ఆయన పేరు నికోలాయ్ [illegible]. సోవియట్ శాస్త్ర [illegible] సభ్యులు. వారిలా చెప్పారు:

"చంద్రోపరితలం నిర్మాణానికి కారణభూతమైన భూగర్భ పదార్థాలు ఏమిటన్న సమస్యను పరిష్కరించే సమయం దగ్గరపడుతున్నది.

"[illegible] ప్రయోగింపబడిన యీ అంతర్గ్రహకేంద్రం, చంద్రుని రెండవవైపున్న ఫోటో తీసి, చంద్రునిచుట్టూ తిరిగి భూమివైపునకు వచ్చి, భూమిచుట్టూ [illegible], భూకేంద్రానికి 28 000 మైళ్ళ దూరంలోకి వచ్చింది.

కేరళ కమ్యూనిస్టు పార్టీ సమావేశం

తిరువనంతపురం, అక్టోబరు 19

కేరళ కమ్యూనిస్టు రాష్ట్ర సమితి ఎర్నాకులంలో నవంబరు 3వ తేదీన సమావేశమై ఎన్నికల ప్రణాళిక ముసాయిదాను చర్చిస్తుంది. ఈ సమావేశంలోనే పార్టీ బలపరచవలసిన స్వతంత్రులను నిర్ణయిస్తుంది.

రాష్ట్ర కార్యదర్శి శ్రీ గోవిందన్ నాయర్ యీ సందర్భంలో నేడు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, ఎన్నికల ప్రణాళికను తయారుచేయడానికి నియమించిన ఉపసంఘం పని అప్పటికి పూర్తికావచ్చునన్నారు.

ఈ ప్రణాళికను [illegible] అందుకు సంబంధించి అన్ని వర్గాలవారి అభిప్రాయాలను పరిశీలిస్తామన్నారు. ఇందుకు ఒక ప్రకటనను జారీచేస్తామని కూడా అన్నారు.

[illegible] ఎన్నికలను [illegible] శ్రీ గోవిందన్ నాయర్ మాట్లాడుతూ [illegible]

1960 సంవత్సరంలో [illegible] కార్యక్రమానికి తన [illegible] ప్రభుత్వం నిర్ణయించింది.

ఏలూరు ఛైర్మనుగా తిరిగి శ్రీ వెంకట్రావు ఎన్నిక

కాంగ్రెసు అభ్యర్థిపై కమ్యూనిస్టుపార్టీ బలపరచిన అభ్యర్థి విజయం

ఏలూరు, అక్టోబరు 20

కమ్యూనిస్టుపార్టీ బలపరిచిన అభ్యర్థి శ్రీ దామరాజు వెంకట్రావుగారు ఏలూరు మ్యునిసిపల్ ఛైర్మన్‌గా నేడు ఎన్నికయ్యారు. ఆయనతో పోటీచేసిన శ్రీ బలభద్ర కృష్ణారావు ఓడిపోయారు.

శ్రీ దామరాజు వెంకట్రావుకు 17 వోట్లు, శ్రీ బలభద్ర కృష్ణారావుకు 18 ఓట్లు వచ్చాయి.

ఛైర్మన్ పదవికి పోటీచేసిన అభ్యర్థు లిద్దరూ ఓటు చేయలేదు.

నేటి ఉదయం [illegible] ఆర్. డి. వో. అధ్యక్షతన, ఛైర్మన్‌ను ఎన్నుకొను నిమిత్తం, క్రొత్తగా ఎన్నికయిన మ్యునిసిపల్ కౌన్సిలర్ల సమావేశం జరిగింది.

ఛైర్మన్ పదవికి జరిగిన పోటీలో ఓటింగు పూర్తి అయిన తర్వాత, శ్రీ దామరాజు వెంకట్రావు ఎన్నికయినట్లు ఆర్. డి. ఓ. ప్రకటించారు.

శ్రీ దామరాజు వెంకట్రావుగారు [illegible] కమ్యూనిస్టుపార్టీ [illegible] బలపరిచింది.

ఈ ఎన్నికల్లో కాంగ్రెసువారు స్వతంత్రులుగా పోటీచేసిన [illegible]

సింహళమంత్రి బర్తరఫ్

కొలంబో, అక్టోబరు 20

సింహళ స్థానిక పరిపాలన, గృహనిర్మాణ శాఖ మంత్రిగా వున్న శ్రీమతి విమల విజయవర్ధనే నేడు మంత్రి పదవినుండి తొలగింపబడింది.

ఆమెను మంత్రిపదవినుండి తొలగించినట్లు సింహళ ప్రధాని విజయానంద దహనాయకే నేటి ఉదయం పరిపాలక ప్రభుత్వ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో వెల్లడి చేశారు.

మంత్రి పదవి నుండి ఆమె తొలగింపబడినట్లు విడుదలచేసిన అధికార ప్రకటనలో కారణం చెప్పలేదు.

1959లో మంత్రివర్గం [illegible], ఆమెను మంత్రిగా తీసుకోవడం జరిగింది.

శ్రీమతి విమల విజయవర్ధనే 1947 సంవత్సరంలో రాజకీయాల్లో ప్రవేశించింది. [illegible] శ్రీలంక ఫ్రీడం పార్టీని స్థాపించారు. సింహళ పార్లమెంటు ఎన్నికల్లో [illegible] ఆమెను బలపరిచింది.

కేలా నియోజకవర్గం నుండి 52వ సంవత్సరంలో ఆమె పార్లమెంటుకు పోటీచేసింది. అప్పుడామె ఓడిపోయింది.

ఆమె మంత్రివర్గ సభ్యురాలిగా [illegible] శ్రీ ఫిలిప్ గుణవర్ధనే [illegible] పార్లమెంటులో ప్రవేశపెట్టిన [illegible] బిల్లును ఆమె వ్యతిరేకించింది.

ఆమె సోషలిస్టు మంత్రులు [illegible]

బెంగాల్ వరదలు

ఒక్క ముర్షిదాబాద్ జిల్లాలో లక్ష ఇండ్లు కూలిపోయినవైనం

కలకత్తా, అక్టోబరు 19

పశ్చిమ బెంగాల్‌లో ఇటీవల వచ్చిన వరదల మూలంగా ముర్షిదాబాద్ జిల్లాలో దాదాపు ఒక లక్ష ఇండ్లు కూలిపోయాయని, [illegible] ప్రదేశాలలో ఈ వరదలవలన నష్టం జరిగిందని రాష్ట్ర రెవిన్యూమంత్రి శ్రీ బి. పి. సిన్హా తెలియజేశారు.

ఆ జిల్లాలో వరదలకు గురైన ప్రాంతాల్లో పర్యటించి నేటి రాత్రి శ్రీ సిన్హా కలకత్తాకు చేరుకున్నారు.

ఆ ప్రాంతంలోని పరిస్థితి అంతా ఘోరంగా పోయిందని ఆయన చెప్పారు. వరద ప్రమాదం నుండి తప్పించబడిన దాదాపు [illegible] శిబిరాల్లో తలదాచుకుంటున్నారు.

వరదలవల్ల [illegible] మంత్రి తెలిపారు.

శ్రీ నెహ్రూ బెంగాల్ పర్యటన

కలకత్తా, అక్టోబరు 19

ప్రధాని నెహ్రూ పశ్చిమబెంగాల్ వరదలకు గురైన ప్రాంతాల్లో పర్యటించడానికి అక్టోబరు 21వ తేదీన ఇక్కడకు వస్తారు. ఆయన ఆ యా ప్రాంతాలను చూస్తారని నేడిక్కడ అధికార వర్గాలు ప్రకటించినవి.

21వ తేదీ ఉదయం 10 గంటలకు శ్రీ నెహ్రూ డమ్ డమ్ విమానాశ్రయంలో దిగుతారు. వెంటనే ఆయన ఒక హెలికాప్టర్ విమానంలో మిడ్నపూర్ జిల్లాలోని [illegible] పర్యటిస్తారు.

ఆ రోజు సాయంత్రం శ్రీ నెహ్రూ కలకత్తాలో పత్రికా గోష్ఠిలో మాట్లాడగలరని తెలుస్తోంది.

చోవోయూ పర్వత ఆరోహణ యత్నం విరమణ

ఖాట్మండు, అక్టోబరు 19

హిమాలయ పర్వత శ్రేణుల్లో ఒక శిఖరమైన చోవోయూ పర్వతాన్ని [illegible] పర్వతారోహకులు [illegible] విరమించినట్లు తెలుస్తున్నది. [illegible]

[illegible] ప్రకటించింది.

30 ఎకరాల మాగాణి భూమికి పరిమితి

బీహార్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న భూకమతాల బిల్లులోని వివరాలు

పాట్నా, అక్టోబరు 19

30 ఎకరాల మాగాణి భూమిని, 90 ఎకరాల మెట్ట భూమిని గరిష్ట పరిమితిగా నిర్ణయిస్తూ బీహారు ప్రభుత్వం ఒక భూకమతాల బిల్లును శాసనసభలో నేడు ప్రవేశపెట్టింది.

ఈ బిల్లు ద్వారా ప్రభుత్వం భూకమతాలకు గరిష్ట పరిమితిని నిర్ణయిస్తున్నది. రైతులు తమ భూములను [illegible] భూములను స్వయంగా సాగు [illegible].

ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లులో యింకా ఈ క్రింది అంశాలున్నాయి: కాలువల ద్వారా సాగు జరిగే భూమికి 30 ఎకరాల గరిష్టపరిమితి (దీనిని మొదటి తరగతి భూమి అంటారు), లిఫ్టు ఇరిగేషన్, ట్యూబ్ బావులవలన సాగు జరిగే భూమికి 45 ఎకరాల పరిమితి (దానిని రెండో తరగతి భూమిగా [illegible]). పై [illegible] ఈ రెండు తరగతుల భూములుగాక, [illegible] 60 ఎకరాల చొప్పున గరిష్ట పరిమితి నిర్ణయించారు. కొండ ప్రదేశాల్లో, [illegible] ప్రదేశాల్లోనూ [illegible] భూములకు 90 ఎకరాల చొప్పున పరిమితిని నిర్ణయించారు.

శ్రీ ఎస్. కె. పాటిల్ రోమ్ పయనం

న్యూఢిల్లీ, అక్టోబరు 20

కేంద్ర ఆహారమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ ప్రపంచ ఆహార, వ్యవసాయ సంస్థ మహాసభలో పాల్గొనడానికి రోమ్ నగరానికి అక్టోబరు 27వ తేదీన ఇక్కడినుండి విమానంలో బయలుదేరతారు.

ఈ యాత్రలో [illegible] అమెరికా వెళ్ళాలన్న తన ప్రయాణాన్ని శ్రీ పాటిల్ మానుకున్నారు. అయితే ఆయన బ్రిటన్, [illegible] మంత్రులతో మాట్లాడతారు. నవంబరు 10వ తేదీకి తిరిగి ఆయన స్వదేశం చేరుకుంటారు.

పాకిస్తాన్‌కు అమెరికా సైనిక సహాయం

కొనసాగుతూనే ఉంటుందని అమెరికా రాయబారి ప్రకటన

లాహోర్, అక్టోబరు 19

పాకిస్తాన్‌కు అమెరికా సైనికసహాయం [illegible] కొనసాగుతుందని పాకిస్తాన్‌లో అమెరికా రాయబారి విలియం రౌంట్రీ నేడిక్కడ చెప్పారు.

[illegible] పాకిస్తాన్ [illegible] లాహోర్ [illegible] పాకిస్తాన్ పత్రికా విలేఖరులతో అమెరికా [illegible] గోష్ఠి జరిపారు.

ఈ ప్రాంత భద్రతకు, ఈ ప్రాంతాన్ని సంరక్షించడంలోనూ పాకిస్తాన్ ప్రముఖపాత్ర వహించవలసి ఉంది. అందువలన అమెరికా [illegible] పాకిస్తాన్‌కు పూర్తి సహాయం అవసరం.

అమెరికా ఇస్తున్న [illegible] కార్యక్రమాల [illegible] పాకిస్తాన్ ఒకటి. [illegible] అమెరికాతోగల సంబంధాల్లో [illegible] బాధించిన [illegible] ఉన్నాయి.

[illegible] సంవత్సరాలలో, ఈ దేశం [illegible] పాకిస్తాన్ ఎక్కువ సాధించింది.

[illegible] ఇద్దరు చనిపోయారు.

భద్రతా సమితి ఎన్నికలో ప్రతిష్టంభన

ఐక్యరాజ్య కార్యాలయం, అక్టోబరు 19

భద్రతాసమితిలో [illegible] కాలం పూర్తి అయినందున ఆ స్థానానికి జరుగుతున్న పోటీలో నేడు ఆరవసారి కూడా ఓటింగు జరిగింది. దాని ఫలితం ఏమీ తేలలేదు. ప్రధానంగా టర్కీ, పోలెండు పోటీపడుతున్నాయి. [illegible] తేదీన తిరిగి ఎన్నిక జరుగుతుంది.

వాలీబాల్

[illegible], అక్టోబరు 19

సింహళంలో పర్యటిస్తున్న భారత వాలీబాల్ జట్టు, సింహళ జట్టును [illegible] పోటీలో ఓడించింది.

ధనాపేక్షతో తన భార్యనే విషంపెట్టి చంపిన డాక్టరు

ముద్దాయికి ఉరిశిక్ష విధింపు

పూనా, అక్టోబరు 19

[illegible] తన [illegible] వారసుడైనందుకు, తన భార్యను విషంపెట్టి చంపిన నేరానికి పూనా జిల్లాలోని [illegible] డాక్టరు ప్రభాకర్ హరి [illegible] పూనా సెషన్సు జడ్జి నేడు ఉరిశిక్ష విధించారు.

ప్రాసిక్యూషన్ వారు చెప్పిన వివరాలు ఇలా వున్నాయి:

తన దూరపు బంధువైన [illegible] ఉద్దేశ్యంతో ముద్దాయి ఆయన శరీరంలో విషం [illegible] రూపంలో ఎక్కించాడు. [illegible] చనిపోవడానికి రెండురోజుల ముందు [illegible] ఫోర్జరీపత్రాన్ని సృష్టించాడు.

ఇదిగాక డాక్టర్ ప్రభాకర్ హరి [illegible] తన భార్య శ్రీమతి [illegible] విషంపెట్టి చంపాడు. ఇందుకు [illegible] డబ్బు సంపాదించడమే. భార్యను విషంపెట్టి చంపడానికి సరిగ్గా ఒక్క నెలముందే [illegible] భీమా పాలసీని ఆయన తీసుకున్నాడు. ఈ పాలసీ ప్రకారం భార్య [illegible] చనిపోయినా ఆ భీమా మొత్తం ముద్దాయికి [illegible] వస్తుంది.

ప్రాసిక్యూషన్ వారి ఈ రెండు ఆరోపణలు నిజంకాదని ముద్దాయి [illegible]. ఇద్దరు వ్యాధిగ్రస్తులై మరణించారని వాదించాడు.

ప్రాసిక్యూషన్ వారు చెప్పిన వివరాలు యదార్థమని న్యాయమూర్తి విశ్వసించి ముద్దాయికి ఉరిశిక్ష విధించారు.

పాలేరు పంచాయతీసమితి ఎన్నికల్లో కాంగ్రెసు ఓటమి

ఖమ్మం, అక్టోబరు 19

ఖమ్మం తాలూకా పాలేరు బ్లాకు సమితి అధ్యక్షుల సమావేశం, నేడు డిప్యూటీ కలెక్టరు అధ్యక్షతన జరిగింది. ఈ సమితికి [illegible] 6 స్థానాలకు కాంగ్రెసు పోటీపెట్టి ఓడిపోయింది. ఎన్నికల ఒప్పందంతో ఒక అంగీకారానికి వచ్చిన కమ్యూనిస్టుపార్టీకి 4, ఎస్. డి. పి. కి 2 స్థానాలు వచ్చాయి.

26వ తేదీన అధ్యక్ష, ఉపాధ్యక్ష స్థానాలకు ఎన్నిక జరుగుతుంది.

దీపావళి, ఆంధ్రప్రదేశ్ అవతరణ తృతీయ వార్షికోత్సవాల సందర్భంలో

విశాలాంధ్ర

ప్రత్యేక సంచిక

దీపావళి పండుగ ఈ నెల 30వ తేదీన, ఆంధ్రప్రదేశ్ అవతరణ తృతీయ వార్షికోత్సవం యీ నవంబరు ఒకటవ తేదీన రానున్న సందర్భమున విశాలాంధ్ర ప్రత్యేకసంచిక ½ డెమ్మీ సైజులో వివిధ వ్యాసాలు, శీర్షికలతో వెలువడనున్నది.

ఈ సంచికకు ప్రత్యేకంగా రచనలు పంపువారు త్వరలో అందచేయ కోరుచున్నాము.

పాఠకులు, ఏజంట్లు తమ కాపీలను వెంటనే రిజర్వు చేసికోండి.

మేనేజరు.

పశువులు ఎక్కువ ఆరోగ్యముగానుండి,
ఎక్కువ పాలు ఇచ్చుటకు



పశువులు ఆరోగ్యముగా పెరుగుటకు అవసరమయిన ఖనిజములన్నింటిని సూపర్-మిండిప్ సమకూర్చును. దీనివలన పశు సంపత్తి వృద్ధి చెంది, ఎక్కువ పాలు గూడా ఇచ్చును. సూపర్-మిండిప్ రోజుకు ఒక ఆవునకుగాని లేక ఒక పాడిగేదెకుగాని వాడుటకగు ఖర్చు 4 నుంచి 6 న. పైసలు మాత్రమే.

500 గ్రాములు 5, 10 మరియు 50 కిలోగ్రాముల డబ్బాలలో కెమిస్టులందరి వద్ద లభించును.

ఇండియాలో బూట్సు కంపెనీ వారిచే తయారైనది.

కోళ్ళపెంపకమునకు [illegible] ఉపయోగపడునని కూడ జ్ఞాపకముంచుకోండి.

వికారి నామ సంవత్సర
ఆశ్వయుజ బహుళ
పంచమి తె 4-58
రోహిణి ఉ 7-26

విశాలాంధ్ర

బుధవారం 21-10-1959

వెర్రితలలు

మనం రూపొందించుకొన్నది మతప్రసక్తిలేని లౌకిక రాజ్యాంగం.

మనం అవలంబించదలచుకొన్నది ప్రజాస్వామిక వ్యవస్థ.

మనం సాధించదలపెట్టినది సోషలిజం.

మత సంస్థలుగాని, ఆయా మతాలకు చెందిన దేశాలు, చర్చీలు, మసీదులు మున్నగు నవిగాని రాజకీయాల్లో జోక్యం చేసుకోవటం యీ మూడింటికీ విరుద్ధం. అందులోనూ మతానికీ రాజకీయాలకూ ముడిపెట్టటం అసలే కూడని పని.

మన రాజ్యాంగము, సమాజమూ ఏర్పాటుచేస్తున్న యీ విధి విధానాలను ఇటీవల కొంత కాలంనుంచీ కేరళలోని కేథలిక్ మతాధిపతులు బాహాటంగా సవాలు చేస్తున్నారు.

వారు, మతానికీ రాజకీయాలకూ ముడిపెట్టారు. కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వంపై తిరగబడమని కేథలిక్ మతస్థులను రెచ్చగొట్టారు. ప్రార్థనా మందిరాలైన చర్చీలలో మత బోధకులు హింసాప్రబోధం చేశారు. కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని కూలద్రోయడంకోసం విదేశాలనుంచి విపరీతంగా వచ్చిన డబ్బుతో ఎన్నో అరాచక చర్యలు జరిపించారు.

ఇంతటితో ఆగక, రేపు జరగనున్న కేరళ ఎన్నికల్లో కూడా తిరిగి మత ప్రసక్తిని ముందుకు తెస్తున్నారు. కమ్యూనిస్టులకు ఓటు చేయరాదనీ, అలాచేస్తే మతానికి విరుద్ధమనీ నిన్న 16 గురు మతాధిపతులు గావించిన ప్రకటనే ఇందుకు తార్కాణం. కమ్యూనిస్టు అభ్యర్థులకుగాని, కమ్యూనిస్టు బలపర్చే అభ్యర్థులకుగాని మతస్థులు ఓట్లివ్వకూడదని వాటికాన్ నుంచి కేథలిక్ పీఠాధిపతి పోపు ఆజ్ఞాపించారనికూడా వారా ప్రకటనలో పేర్కొన్నారు. దాన్ని చర్చిల ప్రార్థనా సమావేశాల్లో చదివి వినిపించారు.

ఇంతకంటె ఘోరం, ఇంతకంటె రాజకీయాల్లో ప్రత్యక్షమత ప్రసక్తి ఇంకొకటి ఉండబోదు. ఇది ఎంతమాత్రం క్షంతవ్యం కానిది.

ఇలా ప్రతి మతమూ ప్రార్థనా మందిరాలద్వారా రాజకీయాల్లో ప్రత్యక్షంగా జోక్యం చేసుకోవటం మొదలుపెడితే, అసలే కులమత తత్వాలతో క్రుంగిపోతున్న భారతదేశంలో రాజకీయ సామాజిక జీవితం మరింత కలుషితమై, మత దురభిమానం ప్రబలి ప్రజాస్వామ్యం మటుమాయమౌతుంది.

అందుచేత, ఏదో తాత్కాలిక ప్రయోజనాలకోసం ప్రలోభపడక, అటు కేంద్రప్రభుత్వమూ, ఇటు ప్రజలూ, ప్రజాస్వామిక సంస్థలూ రాజకీయాల్లో ప్రబలమౌతున్న యీ మత ప్రసక్తిని తీవ్రంగా ఖండించాలి. కేవలం స్వార్థపర వర్గాల ప్రయోజనంకోసం విభేదాలు కావాలని రెచ్చగొడుతున్న మత దురభిమానానికి కేథలిక్కులెవ్వరూ లోనుకావద్దని ఈ సందర్భంలో మనవిచేస్తున్నాం.

కమ్యూనిజం అనేది మత ప్రసక్తిలేని సాంఘిక, ఆర్థిక విధానం. మత విషయాల్లో ప్రతివారికీ స్వేచ్ఛవుండాలని కమ్యూనిస్టుల అభిమతం. దోపిడీని, దారిద్ర్యాన్ని నిర్మూలించి సుఖసంపదలు సర్వమానవులకూ లభ్యమయ్యేటట్లు చేయడం కమ్యూనిస్టుల లక్ష్యం. ఏ మతానికి చెందినవారైనా, తమ తమ మత విశ్వాసాలకు భంగంలేకుండా పీడిత ప్రజల ఆర్థిక, రాజకీయ పరిస్థితులను బాగుపర్చడంకోసం ఐకమత్యంగా కృషి చేయాలని కమ్యూనిస్టుల వాంఛ.

ఈ వాస్తవాన్ని మభ్యపెట్టి సాంఘిక, ఆర్థిక, రాజకీయాది విషయాల్లో సామాన్య ప్రజల స్వేచ్ఛాస్వాతంత్ర్యాలకు మతం పేరుతో భంగం కలిగించ జూస్తున్న మతాధిపతుల కుతంత్రాలను క్రైస్తవ ప్రజాసామాన్యం ప్రతిఘటిస్తారని ఆశిస్తున్నాం.

నీటివనరులు పూర్తిగా వినియోగించుకున్న మద్రాసు రాష్ట్రం

మదురై, అక్టోబరు 20

తమకున్న నీటివనరులన్నిటినీ పూర్తిగా వినియోగించుకొన్న ఏకైక రాష్ట్రం యావద్దేశం మొత్తం మీద మద్రాసు రాష్ట్రమేనని కేంద్ర ఇరిగేషను శాఖ ఉపమంత్రి శ్రీ జై. సుఖలాల్ హాథీ నిన్న అన్నారు.

నిన్న ఇక్కడ జరిగిన మద్రాసు మంత్రులు, పార్లమెంటు సభ్యులు, ఇతర అధికారుల సమావేశంలో శ్రీ హాథీ ప్రసంగించారు.

ఆంధ్రలోని గోదావరి నదీజలాలను మద్రాసు రాష్ట్రానికి కొంతవరకు వినియోగించాలన్న తమిళనాడ్ పార్లమెంటు సభ్యుల సూచనలను గురించి శ్రీ హాథీ ప్రస్తావించి, వాటిని పరిశీలించగలమన్నారు.

పోయిన కాలు అతికించడం సాధ్యమే

సోవియట్ డాక్టరు వివరణ

మాస్కో, అక్టోబరు 19

కాలుపోయిన 20 సంవత్సరాల యువతికి ఆపరేషన్‌ద్వారా కాలు అతికించగలనని సోవియట్ ప్రముఖ వైద్యుడు వ్లాడిమిర్ డెమిఖావ్ నేడు చెప్పారు.

డాక్టరు డెమిఖావ్ ఈ విధంగా చెప్పారు:

నేను చనిపోయిన మనిషి కాలు తీసుకొని, బ్రతికున్నవానికి అతికించగలను. ప్రథమ ప్రయత్నంగా, ఈ యువతికి ఆపరేషన్‌ద్వారా కాలు అతికించవలసి ఉంది.

డాక్టరు డెమిఖావ్, అంగములను అతికించు లేబరేటరీ అధిపతిగా పరిశోధనలు సాగిస్తున్నారు. ఆయన ఇంకా ఈ విధంగా చెప్పారు:

రైలుపట్టాలు దాటుచేసే ఈ యువతిని రైలు ఢీకొన్న ఫలితంగా ఆమెకు కాలు పోయింది. ఆమె అందంగా ఉంటుంది. ఆమెకు కాలు అతికించగానే, ఆమెను వివాహమాడేందుకు అనేకమంది యువకులు క్యూలో నిల్చొంటారు. అవసరమైతే, ఈరోజే నేను శస్త్రచికిత్స చేయడానికి సిద్ధంగా ఉన్నాను. కాని ప్రథమంగా పరిశీలన విషయాలు పరిపూర్ణం కావలసివున్నవి. నే నింతవరకూ ప్రత్యేకించి జంతువులలోనే ప్రయోగాలు చేశాను. ఇప్పుడు నేను మానవమాత్రునిపై ఈ పద్ధతిని ప్రయోగించేందుకు సిద్ధంగా ఉన్నాను. నాకు పూర్తి ఆత్మవిశ్వాసముంది. నేను ఈ యువతికి కొత్త కాలు అతికిస్తాను.

తమకు కొత్త అవయవాలను ఇవ్వగలరేమోనని ప్రపంచం నలుమూలలనుండి ఈ ప్రాధేయపడుతూ [illegible] వారిలో ఈ యువతి ఒకరు. ఒకనెల రెండు నెల్లలో ఒక కొత్త సంస్థను ఆయన ప్రారంభించనున్నారు. ఆ సంస్థ వచ్చే సంవత్సరంలో అవయవాల్ని అతికించే శస్త్రచికిత్సను ప్రథమంగా చేస్తుంది. అవయవాలను అతికించు శస్త్రప్రయోగాలను ఆయన 20 సంవత్సరాలనుండి సాగిస్తున్నారు.

ఉచితమైన శస్త్రచికిత్స చేయు విధానాన్ని గురించి డాక్టరు ఈ విధంగా చెప్పారు.

చనిపోయిన వ్యక్తి తనకున్న శస్త్రచికిత్స చేయించుకొనేవారితో సమానమైన [illegible] ఉండాలి. అంతేకాక మరణించిన ఆ వ్యక్తి చనిపోయి [illegible] ఉండాలి. అట్లాంటి వ్యక్తి దొరకడం అదనుగా కావలసివుంటుంది.

అవయవంతో గల నరాలూ, రక్తనాళాలూ మరల పెరిగే వరకూ, రోగికి ఈ కొత్త అవయవం వలన ఏమీ ఉపయోగం కన్పించదు.

గుండెకాయల నిల్వ

డాక్టరు డెమిఖావ్ ఇంకా ఈ విధంగా చెప్పారు:

నేను అవయవాలను అతికించు విధానంలో జయప్రదం కావడమేగాక, ప్రత్యేక ప్లాస్టిక్ పరికరాల్లో మూసివుంచి గుండెకాయనూ, ఊపిరితిత్తులనూ భద్రపరచు విధానంలో కూడా ఇదివరకు మించిన విజయాన్ని సాధించాను. అవసరమైనప్పుడు, శస్త్రచికిత్సద్వారా రోగి గుండెను ఆపివేయవలసి వచ్చినప్పుడు, ఈ నిల్వచేయబడిన గుండెను ఊపిరితిత్తులను పని చేయించవచ్చు.

కృత్రిమ గుండెను, ఊపిరితిత్తులనూ ఉపయోగించు పద్ధతులున్నాయి. నేను కనిపెట్టిన పద్ధతి విశిష్టమైనది. కొంతకాలమే గుండె - ఊపిరితిత్తుల యంత్రం పనిచేస్తుంది. కాని నా పద్ధతిలో రోగికి అసలైన గుండెను, ఊపిరితిత్తులను తిరిగి అమర్చడమంటే, శస్త్రచికిత్స ఇంకా ఎక్కువకాలం కొనసాగించవచ్చు.

శస్త్రచికిత్సలో ఇద్దరు మనుష్యులను కలిపివేయు పద్ధతి ద్వారా పరిశోధన ప్రయోగాలను ఈ నాటికి పూర్తిచేశాను. ఈ విషయంపై ఆయన ఈ విధంగా చెప్పారు:

ఉదాహరణకు ఒక పిల్లవానికి శస్త్రచికిత్స అవసరమనుకొందాం. ఆ పిల్లవాడు చాల బలహీనంగా ఉన్నాడనుకోండి. నేను అప్పుడు నాళాల ద్వారా ఆ పిల్లవాణ్ణి అతని తండ్రితో కొంతసేపు కలిపివేస్తాను. తండ్రి గుండెకాయ, ఊపిరితిత్తులూ ఆ పిల్లవాణ్ణి ఉత్తమస్థితిలో ఉంచుతాయి. ఈలోపు డాక్టరు ఆ పిల్లవాని జీవితం రక్షించడానికి ప్రయత్నిస్తారు. ఒకరికి తీవ్రమైన ఉదరవ్యాధి ఉండి, మరొకరికి ఊపిరితిత్తుల జబ్బు ఉంటే, పెద్దవాని కలిపివేయవచ్చు. అవసరమైనవిధంగా ఒకరు మరొకరి సహాయంగా ఉండడానికి తోడ్పడతారు. ఒకరి ఊపిరితిత్తులు, మరొకరి ఉదరమూ ఇద్దరినీ రక్షిస్తాయి.

ప్రతివారికీ రెండు గుండెకాయలు ఉండడం అవసరం. జబ్బుల నుండి కాపాడడానికి, విడి గుండెకాయను ఎప్పుడూ సిద్ధంగా ఉంచుకోవాలి.

అవయవాల మార్పు పద్ధతులగా, ఈ ఉద్దేశాని కలుపు పద్ధతులగా జీవితకాలం పొడిగింపబడవచ్చు. కాని జీవ రహస్యం ఇంతవరకూ రహస్యంగానే ఉండిపోయింది.

గుండెకాయను నేను సరిచేయగలను. కాని దాని అర్థం ఈనాటికి వృద్ధాప్యానొందిన మానవుణ్ణి బ్రతికించగలనని కాదు.

యు. పి. నగరాల్లో మునిసిపల్ ఎన్నికలు

స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత మొదటిసారిగా

లక్నో, అక్టోబరు 19

మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మొట్టమొదటిసారిగా ఉత్తరప్రదేశ్‌లోని ప్రధానమైన అయిదు నగరాల్లో మునిసిపల్ ఎన్నికలు ఇప్పుడు జరుగబోతున్నాయి.

కాన్పూర్, అలహాబాద్, వారణాసి, ఆగ్రా, లక్నో - ఈ అయిదు నగరాలను ఇంగ్లీషులో "[illegible]" నగరాలని పిలుస్తూ ఉంటారు.

పోలింగ్ అక్టోబరు 25వ తేదీన జరుగుతుంది. దాదాపు 18 లక్షల వోటర్లు ఈ అయిదు నగరాల్లో 297 కౌన్సిలర్లను ఎన్నుకోవలసి వుంది. కార్పొరేషన్లు డిసెంబరు మధ్యలో అమలులోకి వస్తాయి.

కాంగ్రెసు, కమ్యూనిస్టు, ప్రజా సోషలిస్టు, జనసంఘం, హిందూమహాసభ, సోషలిస్టు పార్టీలు తమ తమ అభ్యర్థులను నిలబెట్టి ప్రచారం తీవ్రంగా చేస్తున్నాయి. పార్టీల అభ్యర్థులు ఎంతమంది వున్నారో సరిగా అంతమంది స్వతంత్రులున్నారు.

అభ్యర్థుల నియామకం విషయంలో కాంగ్రెసు, ప్రజాసోషలిస్టు పార్టీలలో తగాదాలు రావడం వలన పార్టీ టిక్కెట్టు నిరాకరించబడిన అనేకమంది కాంగ్రెసు, ప్రజాసోషలిస్టులు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారు. వారందరినీ ఆ పార్టీలనుంచి సస్పెండ్ చేశారు.

పాకిస్తాన్ పత్రికా సంపాదకునికి బెయిలు

ఢాకా, అక్టోబరు 19

మార్షల్‌లాను ధిక్కరించిన రీతిలో పత్రికలో వ్యాసాలు ప్రకటించారన్న ఆరోపణలతో, బెంగాలీ పత్రిక 'ఇత్తెఫాక్' సంపాదకుడైన తఫజ్జుల్ హుస్సేన్ పైన పాకిస్తాన్ మిలిటరీ కోర్టులో విచారణ జరుగుతుంది. అనారోగ్య కారణాల మూలంగా పత్రికా సంపాదకునకు బెయిలు ఇవ్వబడింది.

జంట నగరాలకు ఒకే కార్పొరేషన్

అన్ని విధాలా మంచిదని శ్రీ సత్యనారాయణరెడ్డి ప్రకటన

హైదరాబాద్, అక్టోబరు 18

హైదరాబాద్ సికింద్రాబాద్ నగరాలను కలిపి ఒకే కార్పొరేషన్‌గా చేయడం అన్నివిధాలా శ్రేయస్కరమని ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యదర్శి, కేంద్ర ప్రభుత్వోద్యోగుల సంఘ కార్యదర్శి అయిన శ్రీ ఎస్. సత్యనారాయణరెడ్డి నేడు ఒక ప్రకటనచేశారు. ప్రకటనలో ఇలా తెలియజేశారు:

"హైదరాబాద్, సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్లను కలిపి ఒకే కార్పొరేషన్ చేయడంద్వారా దాని స్థాయి పెరుగుతుంది. ప్రజలకు సౌకర్యాలు కల్పించడంలో జరిగే కృషిని సమన్వయపరచడానికి వీలుకలుగుతుంది. పని నిర్వహణలో సామర్థ్యం పెంపొందించడమేగాక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలనుండి ఎక్కువ గ్రాంట్లు, సబ్సిడీలు, అప్పులు సంపాదించడానికి వీలవుతుంది.

ఈ రెండు నగరాల అభివృద్ధికి ఒక బృహత్ప్రణాళికను తయారుచేసి దాన్ని ఒకే పరిపాలనా వ్యవస్థ క్రింద పని జరగడం అవసరం. ఒకే పెద్ద కార్పొరేషన్ క్రింద పరిపాలన యంత్రాంగాన్ని [illegible] ఖర్చులు కూడా తగ్గుతాయి. ఆ విధంగా దాదాపు 7 లక్షలమందికి ఎక్కువ సేవలు అందివ్వడం వీలవుతుంది.

అంతేకాదు. బ్రిటిష్ సామ్రాజ్యవాద ప్రభుత్వ పరిపాలనలో కృత్రిమంగా ఈ రెండు నగరాలకు విభజన వచ్చింది. హైదరాబాద్ నగరాన్ని 'ఎ' తరగతి పట్టణంగా ప్రకటించడానికి ఎట్టి అభ్యంతరమూ వుండదు. అంతేకాక, రైల్వే, అకౌంటెంట్ జనరల్, విమానయానం, పోస్టల్ ఉద్యోగులు మొదలైన 25 వేలమంది, కేంద్ర ప్రభుత్వ శాఖలకు చెందిన ఉద్యోగులకు పది నుండి 15 శాతం ఎలవెన్సులు పెరిగే అవకాశం ఉంది. ఈ ఉద్యోగులు కూడా చాలా కాలంగా దీన్ని 'ఎ' తరగతి పట్టణంగా చేయాలని ఆందోళన చేస్తున్నారు.

అందుచేత ఉభయ కార్పొరేషన్ల కాదు, రాష్ట్ర ప్రభుత్వం సూచించిన విధంగా ప్రధానమంత్రి అభిలాష ప్రకారం ఉభయ కార్పొరేషన్లను కలిపితే ఎంతో మేలు చేసిన వారు అవుతారు.

బి, బి. సి. వ్యాఖ్యకు సింహళ రేడియో సమాధానం

ప్రసార ప్రాథమిక సూత్రాలను పాటించలేదని విమర్శ

కొలంబో, అక్టోబరు 20

సింహళం ప్రభుత్వంపై ఈమధ్య బ్రిటను బి. బి. సి. రేడియో చేసిన వ్యాఖ్యానం చాల అసందర్భంగా ఉన్నదని సింహళ రేడియో సమాధాన మిచ్చింది.

బి. బి. సి. రేడియో వ్యాఖ్యానానికి జవాబుగా సింహళ రేడియో చేసిన ప్రచారంలో ఇంకా ఈవిధంగా ఉంది:

బి. బి. సి. వ్యాఖ్యానం ఆవిధంగా చేయడం ఆ సంస్థకే నష్టం కల్గడమేగాక, ఉభయదేశాలకూ గల దీర్ఘకాల స్నేహ సంబంధాలు భగ్నమయ్యే ప్రమాదముంది.

సింహళంలో 'అత్యవసర విధానం' అన్న వాక్యంపై అక్టోబరు 9వ తారీఖున బి. బి. సి. రేడియో వ్యాఖ్యానిస్తూ, సింహళంలో ఏర్పడిన కొత్త మంత్రివర్గంలో సామాన్యులూ, అసహనంలేని ఉద్రేకపరులూ ఉన్నారని వర్ణించింది.

బి. బి. సి. ప్రసారంచేసిన వ్యాఖ్యానానికి నిరసన తెల్పుతూ సింహళ పత్రిక విజయానందపాలనాయకే నిన్న కొలంబోలో ఉన్న ఇంగ్లండు హైకమీషనరు కార్యాలయానికి ఒక ఉత్తరాన్ని వ్రాశారు.

సింహళ రేడియో ప్రసారంలో ఇంకా ఈ విధంగా ఉంది:

అంతర్జాతీయ గౌరవమున్న బి. బి. సి. వంటి సంస్థ ఇట్టి వ్యాఖ్యానాలు చేయడం శోచనీయం. ఆ ప్రచారం ప్రసార ప్రాథమిక సూత్రాలకే విరుద్ధంగా వుంది.

బండారనాయకే హత్యను గురించి ప్రతిపక్షాలు పుకార్లు వ్యాపింపచేస్తున్నాయి. వీటివలన వాతావరణంలో పోలీసుల కార్యకలాపాలకు భంగం వాటిల్లింది. రాజ్యాంగరహిత ప్రకటనలు కూడ చేయబడ్డాయి. అందువలన ప్రభుత్వం అత్యవసర విధానం చేయవలసి వచ్చింది.

అత్యవసర విధానం ఎక్కువకాలం కొనసాగదు. గతవారంలో అత్యవసర నిబంధనలు కొంతవరకు సడలించబడ్డాయి. పరిమితమైన పరిస్థితి ఏర్పడగానే ప్రభుత్వం ఈ పరిమితమైన అత్యవసర నిబంధనను తొలగిస్తుంది.

బౌద్ధ భిక్షువులు రాజకీయాల్లో పాల్గొనరాదని [illegible] ప్రభుత్వాన్ని [illegible] బౌద్ధభిక్షువుల ఒత్తిడి వలన ప్రభుత్వం [illegible] బి. బి. సి. ప్రసారం చేసిన వార్త నిజంకాదు.

ఈ వార్తలో ఏమాత్రం నిజంలేదు. ఏ సమయంలో, న్యాయమైనదో [illegible] దానికి ప్రభుత్వం దృఢనిశ్చయంతో ఉన్నది.

ప్రస్తుతమున్న మంత్రివర్గం, బండారనాయకే మంత్రివర్గమేనన్న విషయాన్ని బి. బి. సి. వ్యాఖ్యాతలు మరిచారు కాబోలు.

స్థానిక ప్రభుత్వంలో ప్రస్తుతప్రధానికి 24 సంవత్సరాల అనుభవం ఉంది. ఆయన 16 సంవత్సరాలుగా పార్లమెంటు సభ్యుడు.

రెండుతలలు మూడుచేతుల శిశువు

యలమంచిలి, అక్టోబరు 20

విశాఖజిల్లా యలమంచిలి తాలూకా కొక్కిరాపల్లి గ్రామస్తురాలు దాసరి మాణిక్యం అను [illegible] పురుడురాక చాల బాధపడు చుండగా ఆమెను యలమంచిలి ఆస్పత్రికి తీసికొని వచ్చారు. డాక్టరు బి. సుబ్బన్నాచారి గారు గర్భములోని శిశువు చనిపోయినట్లు తెలిసికొని తల్లికి ఆపరేషనుచేసి ఒక మగ శిశువును వెలికితీశారు. ఆ పిల్లవానికి రెండుతలలు, మూడు చేతులు ఉన్నాయి. ఈ దృశ్యము చూచుటకు వందలాది ప్రజలు వచ్చారు. తల్లి సజీవిగా ఉన్నందుకు డాక్టరును చాల అభినందించారు.

నల్లగొండ జిల్లాలో పంచాయతీ సమితుల నిర్మాణం

హైదరాబాద్, అక్టోబరు 19

నల్లగొండజిల్లాలో ప్రథమ, ద్వితీయ విడతలలో బ్లాకుల సమితిని ఏర్పరచవలసినదిగా ప్రభుత్వం ఉత్తర్వు చేసింది. ఈ బ్లాకుల పేర్లు ఇవి: ప్రథమదశ: భువనగిరి, చౌటుప్పల, నారాయణపురం, నకిరేకల్లు, సూర్యాపేట, హుజూర్‌నగర్, చింతపల్లి.

రెండవదశ: మిర్యాలగూడ, కొండపూర, దేవరకొండ. అక్టోబరు 25నుండి సభ్యుల ఎన్నికలు ప్రారంభమై 29తో ముగుస్తాయి. అధ్యక్ష ఉపాధ్యక్షుల ఎన్నికలు నవంబరు 6వ తేదీనుండి ప్రారంభమై నవంబరు 7వ తేదీతో ముగుస్తాయి.

నకిరేకల్లు బ్లాకు

నల్లగొండజిల్లా ప్రణాళిక సంఘం సూచన ప్రకారం నకిరేకల్లు బ్లాకును పునర్వ్యవస్థ చేయడానికి ప్రభుత్వం అంగీకరించింది. పునర్వ్యవస్థ ప్రకారం ఉత్తిపాముల రివెన్యూ ఫిర్కా నుండి శాలిగౌరారం, గుర్జాల్, తడివడి, అర్వపల్లి, పుటుపూరు, వంగమర్తి, మద్దారం, ఉప్పలూరు, కాలింగోటం.

పంచాయతీ ఎన్నికలు

గూడూరు, అక్టోబరు 20

నెల్లూరుజిల్లా రాపూరు తాలూకా కాగితం పంచాయతీ ఎన్నికలలో ఏకమొగ వ్యవసాయ కార్మిక సంఘ కార్యకర్తలు ఘన విజయం పొందారు. మయూరు ఇరవై సంవత్సరాల నుండి పరిపాలనచేస్తూ వచ్చిన పెత్తందారు కాలన రామిరెడ్డి, అతని వర్గంవారు తుదకు ఓట్లతేడాతో ఓడిపోయారు.

ఎన్నికైన అభ్యర్థులు: శ్రీయుతులు కందాటి వీరరాఘవరెడ్డి, కగ్గు వీరరాఘవయ్య, కారా తెంచలయ్య, మెంటా పిచ్చయ్య, వందికుండల వెంకట్రామా, కొండూరు సుబ్బారామా, యానిబోయిన వీరయ్య.

రంగసముద్రం

నెల్లూరుజిల్లా కావలి తాలూకా రంగసముద్రం పంచాయతీకి ఈ క్రింది వారు ఎన్నుకోబడ్డారు.

శ్రీయుతులు వక్కాగు బాషా మొహిద్దీన్, కిష్టన వస్తాదయ్య, కాకుటూరు వెంకటయ్య (వీరు ముగ్గురూ కమ్యూనిస్టుపార్టీ సానుభూతిపరులు) సంగటరపు మాలకొండారెడ్డి, మునగల వెంకటయ్య, పేటచి వెంకటయ్య, గోగుల చి మాలకొండయ్య.

మనుబోలుపాడు

నెల్లూరుజిల్లా కావలి తాలూకా మనుబోలుపాడు పంచాయతీకి ఈ క్రిందివారు ఎన్నుకోబడ్డారు.

శ్రీయుతులు బ్బా ఎల్లారెడ్డి, ముత్తయ్య, వడ్డెల కోటయ్య, పేర్ల సుబ్బారెడ్డి, గెలటాటి చిన్నయ్య, పైడి నర్సయ్య, కాంద్ర నర్సయ్య.

బోగోలు

నెల్లూరుజిల్లా కావలితాలూకా బోగోలు గ్రామపంచాయతీ సర్పంచ్‌గా శ్రీమతి మనగాల మోచర్లగారు (కావలి కమ్యూనిస్టు కమిటీ సభ్యురాలు) ఎన్నికైనారు.

లక్కరాజుగార్లపాడు

గుంటూరుజిల్లా సత్తెనపల్లి తాలూకా లక్కరాజు గార్లపాడు పంచాయతీకి ఈ దిగువవారు ఎన్నికైనారు.

శ్రీయుతులు కాసుకోటయ్య, కొండవీటి కిష్టారావు, చెరుకూరి వెంకటేశ్వర్లు, చెరుకూరి రామయ్య, కొల్లికొండ వెంకటేశ్వర్లు, కల్పూరి బాలకోటయ్య, ముప్పాళ్ళ సుబ్బయ్య, శ్రీమతి తిరుమలశెట్టి కోటమ్మ.

విన్నకోడేరు

విన్నకోడేరు పంచాయతీకి యీ దిగువవారు ఎన్నికయ్యారు.

శ్రీయుతులు సామంతపూడి సూర్యనారాయణరాజు, సామంతపూడి వెంకటనారాయణరాజు, ఇందుకూరి నాగరాజు, కాల్లపూడి చిన్నయ్య, కొల్లి ధర్మారావు, పరిశెట్టి సోమన్న, వడ్డెల్లి నారాయణ, కస్తుల ఎల్లప్ప, కూనిశెట్టి వెంకన్న.

అమ్మవారి రుద్రవరం

కృష్ణాజిల్లా కైకలూరు తాలూకా అమ్మవారి రుద్రవరం పంచాయతీకి ఈ క్రింది సభ్యులను ఎన్నుకొన్నారు.

శ్రీయుతులు గుడిపాటి సీతారామయ్య, గుడిపాటి సత్యనారాయణమూర్తి, పొత్తూరు వెంకటేశ్వరరావు, పద్మా కృష్ణమూర్తి, కంచెర్ల కోటయ్య, చిలుకూటి రత్నం, కరణం చింతయ్య.

లాం

గుంటూరు తాలూకా లాం పంచాయతీ ఎన్నికలలో భూస్వామ్య స్వతంత్రపార్టీ ప్రముఖుడు శ్రీ గాదిపల్లి సీతారామయ్యగారి వర్గంవారు, మునగల గారి వర్గంవారు మధ్య తీవ్రమైన పోటీ జరిగింది. శ్రీ గాదిపల్లి సీతారామయ్యగారితోసహా ఆయన వర్గం అభ్యర్థులందరూ ఓడిపోయారు.

గెలిచిన అభ్యర్థులు; శ్రీయుతులు పోలిపల్లి నరసింహారావు, షేక్ కాశిం అలీ, పూనాది సాంబిరెడ్డి, గోలి వెంకయ్య, షేక్ బుడె సాహెబ్, రాయపూడి జానిబ్, లాలాది సాగరయ్య.

పునాదిపాడు

విజయవాడ తాలూకా పునాదిపాడు పంచాయతీకి శ్రీయుతులు పి.కె.టి. సోమేశ్వరరావు, పొత్తూరు కోటేశ్వరరావు, పిన్నిబోయిన వీరయ్య, అనుమోలు రాయకోటేశ్వరరావు, గుంజా నారాయణ, మట్ల అబ్రహాం, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, నిరాల రాయకోటయ్య గార్లు ఎన్నికయ్యారు.

కోమర్రు

పశ్చిమగోదావరిజిల్లా కోమర్రు పంచాయతీకి శ్రీయుతులు నడ్డి నర్సరాజు, జాను సుబ్బారావు, బుద్ధరామారావు, మద్దు సుంతో సుఖం, బయ్యేరు గా బ్రహ్మయ్య గార్లు ఎన్నికయ్యారు.

పోతార్లంక

గుంటూరుజిల్లా పోతార్లంక పంచాయతీకి శ్రీ నర్సుమ్మగారు, శ్రీమతి గుంటూరు సు. తోపమ్మగారు ఎన్నుకోబడ్డారు.

కేరళ మంత్రివర్గం అనుసరించిన మూల విధానాలు సరైనవే

కేరళ రాష్ట్ర కమ్యూనిస్టు సమితి తీర్మానం

తిరువనంతపురం, అక్టోబరు 19

"గత ఇరవై ఎనిమిది నెలలుగా కేరళను పరిపాలించిన కమ్యూనిస్టు ప్రభుత్వమూ కమ్యూనిస్టు పార్టీ అనుసరించిన మూల విధానాలు మొత్తంగా సరియైనవేననీ, ఈ విధానాలు కేరళ పురోభివృద్ధిని లక్ష్యంగా కల్గి ఉండటమేగాక అత్యధిక సంఖ్యాక ప్రజల ప్రయోజనాలను రక్షించేవిగా ఉన్నాయని కేరళ కమ్యూనిస్టు సమితి నేడు తీర్మానించింది.

ఈ విషయం ఎవరూ కాదనడానికి వీలులేని విధంగా అనుభవం స్పష్టం చేసింది. అయితే, తన పరిపాలనా కాలంలో కొన్ని పొరపాట్లు, తప్పులు జరగకపోలేదనీ, అయితే ఇవి అనుభవం లేకపోవడం వల్ల జరిగాయనీ, వీటిని సరిదిద్దడానికి పార్టీ చేయగలిగినంతా చేస్తుందని ఈ తీర్మానంలో తెలియజేశారు. తీర్మానంలో ఇంకా ఈ విధంగా వుంది:

కమ్యూనిస్టు వ్యతిరేక పార్టీల నాయకులు అసత్య ప్రచారంతోను, అక్రమాలతోను, కాంగ్రెస్ యాజమాన్యం స్వార్థపరులైన ధనిక వర్గాల వారి ప్రభుత్వాన్ని నెలకొల్పడానికి పూనుకున్నారు.

కాంగ్రెస్, పి. ఎస్. పి., ముస్లిం లీగ్‌ల మధ్య ఏర్పడిన ఎలక్షను ప్రతికూల స్వభావంతో ఏర్పడిన అపవిత్ర కూటమి ఎవరూ కాదనలేని వ్యతిరేకతో ఏర్పడిన ఇటువంటి సంఘటన ఆయా పార్టీల మధ్యగల వైరుధ్యాలను, స్వార్థాలను చక్కబరచలేవు. అటువంటిగా ఆయా పార్టీల వైరుధ్యాలను, స్వార్థ ప్రయోజనాలను సరిచేయలేవు.

ఈ పొత్తు రాజకీయంగా సోషలిస్టు పార్టీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా కాంగ్రెసుతో చేతులు కలపడానికి దారితీస్తున్నది.

ఆర్. ఎస్. పి. తన వైఖరి గురించి పునరాలోచించుకుంటుందని కార్మిక వర్గ శక్తులతో చేయి కలిపి ఐక్యంగా నిలబడుతుందని ప్రామాణికంగా ఈ పార్టీ ప్రజల ప్రయోజనాలను రక్షించుకుంటుందని ఆశిస్తున్నాము.

కేరళ ప్రజలముందు రెండే రెండు మార్గాలున్నాయని భావిస్తున్నాము. కమ్యూనిస్టుపార్టీని బలపరచి తన్మూలాన కేరళ ప్రయోజనాలను, ప్రజలందరి ప్రయోజనాలను కాపాడటమో లేక ప్రయోజనాలకు విరుద్ధంగా రాజకీయ శక్తులకు, ప్రభుత్వ అధికారం అప్పగించి సుస్థిర ప్రభుత్వం ఏర్పడేటట్లు చేయడమో తేల్చుకోవాలి.

కేరళప్రజల సంక్షేమాన్ని పురోభివృద్ధిని కాంక్షించే ప్రతి వారూ మొదటి మార్గాన్ని అనుసరిస్తారని కమ్యూనిస్టుపార్టీ విశ్వసిస్తోంది.

"కమ్యూనిస్టులు విద్రోహులు" అంటూ కొందరు అభివృద్ధి నిరోధక నాయకులు కేకలువేసి ప్రజలను తప్పుదోవల్లో నడిపించాలని యత్నిస్తున్నారు. కాని ఈ దుష్ప్రచారం వమ్ము కాక తప్పదు. ఈ అసంబద్ధ ప్రచారాలకు ఎటువంటి విలువ ఉన్నా అటువంటి విలువ మాత్రమే ప్రజలు యిస్తారని కేరళ రాష్ట్ర కమ్యూనిస్టు సమితి ఎట్టి సందేహమూ లేకుండా విశ్వసిస్తుంది.

యు.పి. కాంగ్రెస్‌లో తగాదాలు

మధ్యవర్తిత్వం నెరపడానికి శ్రీ గోపాలరెడ్డి నియామకం

న్యూఢిల్లీ, అక్టోబరు 19

ఉత్తరప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల్లో వివిధ గ్రూపులమధ్య వచ్చిన తగాదాల విషయంలో మధ్యవర్తిత్వం వహించేందుకు కాంగ్రెసు అధిష్టానవర్గం శ్రీ బెజవాడ గోపాలరెడ్డి గారిని నియమించినట్లు కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ నేడిక్కడ తెలియజేశారు.

ఈ తగాదాలు ముఖ్యంగా కాంగ్రెసులో దగా సభ్యత్వాన్ని గురించి వివిధ గ్రూపుల వారు పరస్పరం చేసుకొన్న ఆరోపణలు, జిల్లా ఎన్నికల నిర్వహణాధికారుల నియామకం, నియోజకవర్గానికి తిరిగి నిర్ణయించడం మొదలుగా గల విషయాలను గురించినవి.

హైదరాబాద్ డ్రైనేజి కార్మికులకు బకాయీలు

హైదరాబాద్, అక్టోబరు 19

హైదరాబాద్ డ్రైనేజి కార్మిక సంఘ కార్యవర్గం నిన్న యిక్కడ సమావేశమై తమకు రావలసిన 19 నెల రూపాయల బకాయీలను గురించి చర్చించారు. హనుమంతరావు కమిటీ సిఫారసుల ఫలితంగా పనివారికి వచ్చిన అదనపు మొత్తాలకు ఈ బకాయీలు చెల్లించాలి.

19 నెలల తరువాత అయితే ఈ బకాయీలు చెల్లించుటకు అంగీకరించవలసిందని డ్రైనేజి కార్మికసంఘం కోరింది. 19 నెల బకాయీలక్రింద సుమారు [illegible] వేల రూపాయలు మాత్రమే యివ్వగల్గినట్లు తెలుస్తోంది.

ఢాకా చర్చలు:

సరిహద్దులో సైనికసూత్రాలపై ఉభయప్రభుత్వాల అంగీకారం

ఢాకా, అక్టోబరు 19

భారత - పాకిస్తాన్ తూర్పు సరిహద్దున ఉభయదేశాల సరిహద్దు సైన్యాలు పాటించవలసిన నియమాలను గురించి గత శనివారంనాడు ఢిల్లీలో ఉభయదేశాల సైనిక ప్రతినిధుల ఒడంబడిక కుదిరింది. ఆ సరిహద్దు సమస్యపైన ఢాకాలో ప్రస్తుతం సాగిస్తున్న సంప్రతింపుల్లో, గత ఒడంబడిక కొద్ది మార్పులతో ఆమోదించబడింది.

ఈ సమావేశం రేపుకూడ కొనసాగుతుంది.

ఉభయ దేశాల సైనిక ప్రతినిధులు కష్టంగా సాధించిన ఒడంబడికగా ఇది చెప్పబడుతూంది. ఈ ఒడంబడికను భారత, పాకిస్తాన్ ప్రభుత్వాలు ధ్రువీకరించవలసి ఉంది. ఈ ప్రతిపాదనను భారత తూర్పుసరిహద్దు సైన్యాధిపతి థోరట్, పాకిస్తాన్ జనరల్ ఉమ్రావ్‌ఖాన్‌లు ప్రవేశపెట్టారు.

నేటి ఉదయం 10-30 గంటలకు ఉభయ దేశాల ఉద్యోగ ప్రతినిధులు సమావేశమయ్యారు. ప్రతినిధి వర్గాల నాయకులు సర్దార్ స్వరణ్ సింగ్, షేక్ ముఖ్యమైన చర్చల్లో ఉండిపోయారు. ప్రతినిధుల సమావేశానికి వారు 11-30 గంటలకు వచ్చారు.

ఆ తరువాత సమావేశం మూడు గంటలపాటు కొనసాగి రేపటికి వాయిదా పడింది.

సమావేశానంతరం సర్దార్ స్వరణ్‌సింగ్ పత్రికల వారితో ఈ విధంగా చెప్పారు:

కొంతకాలంగా కొన్ని వివాదాలు సమావేశాల్లో ఉండడం మూలంగా వాటిల్లో చాలా భాగం పరిష్కారం చేయడం సాధ్యం.

ఈ సమావేశంలో మంచి అభివృద్ధి సాధించబడింది. రేపుకూడ సంప్రదింపులు కొనసాగుతాయి.

మేము ఢిల్లీవెళ్ళేముందు, ఢాకా సమావేశంలో జరిగిన విశేషాలను గురించి [illegible] సంయుక్త ప్రకటన చేయవచ్చు.

సరిహద్దు వివాదాల పరిష్కారానికి ఈ సమావేశం ఎంతవరకు తోడ్పడిందన్న ప్రశ్నకు ఆయన ఈ విధంగా సమాధానమిచ్చారు.

మీరు వాటిని సరిహద్దు వివాదాలని పిలుస్తారెందుకు? సరిహద్దు సమస్యలను మేము సంప్రదించాం అని చెప్పండి.

సమావేశం చాల బాగా జరుగుతోంది అని పాకిస్తాన్ ప్రతినిధివర్గ నాయకుడు జనరల్ షేక్ చెప్పారు.

ప్రధాని నెహ్రూ భారత వైద్య సంస్థ ఉత్తరప్రదేశ్ శాఖ రజతోత్సవానికి అక్టోబరు 24న ప్రారంభోత్సవం జరుపుతారు.

చిరుమర్తి బోర్డు అధ్యక్షుని ఇంటిపై కాంగ్రెసువారి దాడి

మిర్యాలగూడెం, అక్టోబరు 18

నల్లగొండజిల్లా మిర్యాలగూడెం తాలూకా చిరుమర్తి పంచాయతీబోర్డు అధ్యక్షుడు శ్రీ యాయ పాపిరెడ్డిగారి ఇంటిపై ఈ నెల 11వ తేదీన 83 మంది కాంగ్రెసువారు దాడి చేశారు. తోపుచర్ల నుండల కాంగ్రెస్ నాయకులలో ఒకరైన బి. లక్ష్మారెడ్డి దీనికి నాయకత్వం వహించారు.

కాంగ్రెస్‌వారు కర్రలు, బడీలు ధరించి, పాపిరెడ్డికోసం గాలించారు. ఆయన తమ్ముడు చెన్నారెడ్డిని దెబ్బలు కొట్టారు.. వారి తల్లిని బూతులు తిట్టారు. అప్పటినుంచి పాపిరెడ్డిగారు భయపడి ఇంట్లో లేరు. వారు ఇంట్లో వుంటే చిత్రహింసలపాలు చేయాలనే ప్రయత్నంలో వున్నారు.

చిరుమర్తి పంచాయతీబోర్డునుండి పాములపాడు గ్రామాన్ని వేరుచేసి దానిని రద్దుచేయాలని ఎన్నికలలో ఓడిపోయిన కాంగ్రెసువారు విశ్వ ప్రయత్నం చేస్తున్నారు.

పాములపాడు గ్రామంలో అప్పుడప్పుడు వ్యక్తులమధ్య వచ్చే చిన్న తగాదాలు చిల్లర తగాదాలలో జోక్యం కలిగించుకొని వాటికి రాజకీయ స్వరూపం కలిగించుకొని కాంగ్రెసు-కమ్యూనిస్టు తగాదాలుగా చిత్రించడానికి పూనుకుంటున్నారు.

పాపిరెడ్డిగారితోసహా 12 మందిపై ఎన్నికల సమయంలో జరిగిన ఒక ఘటనను పురస్కరించుకొని కేసునడిపిస్తున్నారు. ఎన్నికల కాలంలోని కేసులన్నీ ఉపసంహరించుకున్నారు కాని డి. ఐ. జి. కి మెమోరాండం యిచ్చినా ఇంతవరకు ఈ కేసును ఉపసంహరించుకోలేదు.

పాపిరెడ్డిగారు ఈ నెల 11వ తేదీన జరిగిన ఘటనను గురించి స్టేషనుకు స్వయముగావెళ్ళి రిపోర్టు యిచ్చారు. ఎస్. ఐ. లేరని రైటరు రిపోర్టు తీసుకోవడానికే నిరాకరించారు.

ఎన్నికలకు ఎవ్వరూ నిలబడని పంచాయతీ !

నరసరావుపేట, అక్టోబరు 18

నరసరావుపేట తాలూకా యడ్లపాడు పంచాయతీ ఎన్నికలకు ఎవ్వరూ నిలబడలేదు.

నాదెండ్ల పంచాయతీ సమితి ప్రాంతంలో ఈ పంచాయతీ వుంది. అన్ని పంచాయతీల ఎన్నికలు సెప్టెంబరులోనే జరిగాయి. ఈ పంచాయతీ సమితి ఎన్నికలు అందరుండా మొదట్లో 18-10-59 అని ప్రకటించారు. తిరిగి దానినికూడా 17-10-59కి మార్చారు. సమితి ఎన్నికలు అక్టోబరు ఆఖరులో జరుగనున్నాయి. అప్పటికి యడ్లపాడు పంచాయతీ అధ్యక్ష ఎన్నికలు పూర్తి కావుగాన అందదు. తేదీలు మార్చిన గందరగోళంలో ప్రజలకు సరిగ్గా నామినేషన్లు దాఖలుచేసే సమయం తెలియదు. సమితి ఎన్నికలకు అందని కారణాన ఎవరికీ ఆసక్తి [illegible] ఎవరూ ఎన్నికలలో పాల్గొనలేదు.

ఈ గ్రామానికి జరిగిన అన్యాయాన్ని తెలియజేస్తూ సమితి ఎన్నికలు పొడిగించాలని గ్రామస్తులు పై అధికారులకు అర్జీలు పంపారు.

ఆలమూరులో భూస్వాముల దౌర్జన్య చర్యలు

కణుదు, అక్టోబరు 18

కణుదుతాలూకా ఆలమూరు పంచాయతీ ఎన్నికల్లో భూస్వాములకు ఓట్లు యివ్వనందులకు వ్యవసాయ కార్మికులపై భూస్వాములు, వారి ఏజంట్లు దౌర్జన్యానికి పూనుకుంటున్నారు.

కొందరు తమవద్దగల కూలీలను, పాలేర్లను మిల్లుకర్మకర్లను బలవంతంగా మాన్పించి వేస్తున్నారు. పైగా దౌర్జన్యచర్యలను రెచ్చగొట్టుచున్నారు. నోటికొచ్చినట్లు తిట్టుతూ కయ్యానికి కాలుదువ్వుతున్నారు. (వి. వి)

SINDOL
సిండాల్
తలనొప్పి
నొప్పులు
జ్వరము జలుబు
మొదలగువాటిని
అతి త్వరితముగా పోగొట్టును.
సిండాల్ పౌడరు. సిండాల్ బిళ్ళలు
పై పూతకు:
సిండాల్ పెయిన్ బామ్
ASEPTICUS COMPANY
G. P. O. 560, BOMBAY-1 (V)

పంచాయతీ ఎన్నికల్లో రజకులపై ఒత్తిడి

ప్రదేశ్ రజక సంఘం ప్రధాన కార్యదర్శి విజ్ఞప్తి

విజయవాడ, అక్టోబరు 18

ఆంధ్ర ప్రదేశ్ రజకసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ మునిపల్లి వీరయ్యగారు క్రింది ప్రకటన చేస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న పంచాయతీ ఎన్నికల్లో రాజ్యాంగం ప్రకారం తమ అభిమాన అభ్యర్థికి స్వేచ్ఛగా ఓటుచేసే హక్కు అందరికీ వుంది. కాని, గ్రామాలలో యింకా అలాంటి స్వేచ్ఛను అరికట్టి నిర్బంధ, దౌర్జన్యాల ద్వారా గ్రామ పెత్తందార్లు, భూస్వాములు ఎన్నో ఆటంకాలను కల్పిస్తున్నారు. అలాంటివాటికి గురైనవారిలో రజకులు కూడా వున్నారు.

తమకు ఓటివ్వలేదనే రజకులను భూస్వాములు కొట్టడం, తిట్టడం, పైపెచ్చు గ్రామాలలో వుండనివ్వమనీ, వృత్తి చేయనీయమనీ, చెరువులు, బంజర్లు, పోరంబోకులు, బజార్లలో కూడా తిరగనీయమని బెదరిస్తున్నారు. మాకు ఓట్లుయిస్తేనే గుడ్డలు వేస్తాము. లేకపోతే వెయ్యము అని సాఫీగా జరుగుతున్న వృత్తికి ఆటంకం కల్పిస్తున్నారు.

ఉదాహరణకు, గన్నవరంతాలూకా వీరపనేనిగూడెంలో రజకులు తమకు ఓటు యివ్వలేదనే కక్షతో యితర గ్రామాలనుండి పోటీగా రజకులను తీసుకువచ్చారు. అదేవిధంగా గుడివాడ తాలూకా, కురుమద్దాలి, కనుమూరు మొదలగు గ్రామాలలో భూస్వాములు రజకులపై అనేక విధాల ఒత్తిడి తీసుకొచ్చి వారిలో చీలికలు తీసుకురావటానికి ప్రయత్నాలు చేస్తున్నారు.

కాబట్టి ఆంధ్రప్రదేశ్‌లో వున్న యావన్మంది రజకులు భూస్వాముల మోసపుమాటలు నమ్మి సోదర రజకుల ద్రోహం చెయ్యవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇలాంటి ప్రజాస్వామ్యవ్యతిరేక పోకడలను, దౌర్జన్యచర్యలను అన్ని పార్టీలు అన్ని ప్రజాసంఘాలు ఖండించాలని కోరుతున్నాను. అభిప్రాయ స్వాతంత్ర్యాన్ని అరికట్టుతున్న భూస్వాములపై తగినచర్యలు తీసుకొని రజకులకు రక్షణ కల్పించవలసిందిగా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

పంచాయతీ ఎన్నికల ఫలితాలు

చీమలవాగుపల్లె, అక్టోబరు 19

అనంతపురం జిల్లా తాడిపత్రి తాలూకా చుక్కలూరు పంచాయతీకి ఈ క్రిందివారు పోటీ లేకుండా ఎన్నికైనారు.

శ్రీయుతులు బి. పల్లయ్య (క.), బి. అక్కన్న (క), డి. కేశప్ప(క.), యం. రామన్న (రి) (క.), క. రామచంద్రారెడ్డి (స్వ.), యం. వెంకటేశు (స్వ) గార్లు.

తాడిపత్రి తాలూకాలో కమ్యూనిస్టు పార్టీకి చాలవేముల, చుక్కలూరు పంచాయతీలలో మెజారిటీ లభించింది.

అయినపూరు

కృష్ణాజిల్లా గన్నవరం తాలూకా అయినపూరు పంచాయతీకి యీ దిగువ సభ్యులు ఎన్నికైనారు.

శ్రీయుతులు తమ్మా వెంకట్రామరెడ్డి (కమ్యూ), కొండా వెంకట్రామరెడ్డి (కమ్యూ) లోయ బాపయ్య (కమ్యూ), కొల్లి అప్పయ్య (కమ్యూ), నిమ్మగడ్డ విజయేంద్రరావు (కమ్యూ), గోరంట్ల నరసింహారావు (స్వ), దూడల అంజయ్య (స్వ).

లింగాల

నందిగామ తాలూకా లింగాల పంచాయతీకి ఈ దిగువ సభ్యులు ఎన్నికైనారు:

శ్రీయుతులు కొండెపు రాధాకృష్ణమూర్తి, వుల్లి రత్నాచారి, బుర్రా వెంకట్రామరెడ్డి, రాయల వెంకటరత్నం (కమ్యూనిస్టులు) పద్దిసేని సత్యనారాయణ, మాదల వెంకటరత్నం, పుట్టపల్లి నారాయణ (కాపాని వెంకటరత్నం వర్గం).

వత్సవాయి

వత్సవాయి గ్రామ పంచాయతీకి ఈ క్రింది కమ్యూనిస్టులు, కమ్యూనిస్టు బలపర్చిన అభ్యర్థులు ఎన్నికైనారు.

శ్రీయుతులు . మొగల్తుర్తి నాగభూషణం, బొగ్గారపు వెంకటేశ్వర్లు, మొంగర్తి దశరథరామయ్య, యేసోబు, బత్తినేని రామయ్య, చిమ్మమిర్ల నాగయ్య, యెర్రగుంట్ల నారాయణ, కాటమూర వెంకటప్పయ్య.

అనూరు

తూర్పు గోదావరిజిల్లా పెద్దాపురం తాలూకా అనూరు పంచాయతీకి ఈ క్రింది సభ్యులు ఎన్నికైనారు.

శ్రీయుతులు అలమూరి వెంకటాద్రయ్య, బోడెం కాశయ్య, పెద్దాడ సుబ్బారావు, దువ్వ క్రిష్ణమ్మ, కట్టుబోయిన వీరన్న, వైడుమళ్ళ కక్కిలయ్య, మాకవట్టి చిన్నయ్య (రిజర్వుడు).

కాశీబుగ్గ

కాశీబుగ్గ పంచాయతీకి యీ దిగువ సభ్యులు ఎన్నికైనారు.

శ్రీయుతులు కొట్నా సుబ్బమూర్తి (మాజీ అధ్యక్షుడు), పుప్పరపల్లి శ్రీధరరావు (మాజీ వుపాధ్యక్షులు) పైన దానయ్య, బాలాజీ పండ, బజ్జి బాబు మహాపాత్రో, పల్లిస్వామి నారాయణ సాహు, రంగుడు కృష్ణమూర్తి, మీసాల నీలయ్య.

గారపాడు

సత్తెనపల్లి తాలూకా గారపాడు పంచాయతీ అధ్యక్షులుగా వ్యవసాయ కార్మిక నాయకుడు శ్రీ వసంత వెంకటేశ్వరరావు ఎన్నికైనారు.

వీరిని, తదితర కార్మిక ప్రతినిధులను ఓడించాలని గ్రామ పెత్తందార్లు ఎంత ప్రయత్నంచేసినా లాభంలేకపోయింది. కార్మిక ప్రతినిధులు మొత్తం ఏడుగురు ఎన్నికైనారు.

హోలాలగుంది

కర్నూలు జిల్లా హోలాలగుంది పంచాయతీ ఉపాధ్యక్షులుగా శ్రీ నిద్దర గౌడుగారు ఎన్నుకోబడ్డారు.

కాశ్మీరు ప్రధాని బక్షీ గులామ్ మహమ్మద్ ఇకనుండి లడక్ వ్యవహారాల శాఖను స్వయంగా నిర్వహిస్తారు.

గట్లను బలపరచి, రెండవ పంటకు అనుమతి నివ్వండి

ప్రభుత్వానికి కాకినాడ తాలూకా రైతుల అభ్యర్థన

కాకినాడ, అక్టోబరు 18

తూర్పు గోదావరి జిల్లా కాకినాడ తాలూకా కోలంకలో కాజులూరు, కాళ్ళరేవు ఫిర్కాలకు చెందినటువంటి 15 గ్రామములనుండి వచ్చిన సుమారు 400 మంది రైతులు శ్రీ మోర్పూరి సత్యనారాయణగారి అధ్యక్షతను సమావేశమైయ్యారు. యిటీవల గోదావరివరదలవల్లసంభవించిన అపార కష్టనష్టములను సమావేశంలో చెప్పించారు.

రైతులకు వరదమూలమున సంభవించిన కష్టముల కారణంగా మొదటి పంటకు పూర్తి రెమిషన్ మంజూరు చేస్తూ, తక్కావి ఋణముల వసూళ్ళు వాయిదా వేయాలనీ, రెండవ పంటను అనుమతించి విత్తనములు, ఎరువులు సప్లయి చేయాలనీ, యీ ప్రాంతపు గోదావరి, తదితర డ్రెయినేజీ గట్లను బలపరచవలసినదిగా కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానములు చేశారు.

చిన్నాపురం అగ్రహారం రైతుల సమావేశం

విజయనగరం, అక్టోబరు 18

విజయనగరం తాలూకా చిన్నాపురం అగ్రహారం రైతులు మొన్న భీమునిపట్నం తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ యిస్తరి కోగారావుగారి అధ్యక్షతను సమావేశమై రైతు సంఘమును స్థాపించుకొని, క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. దీనికి శ్రీ కోగారావుగారు అధ్యక్షులు, శ్రీ పిల్లల అప్పన్నగారు కార్యదర్శి.

చిన్నాపురం అగ్రహారం భూములను సర్వేచేసినప్పుడు రైతుల పేర నమోదుచేయకుండా, భూస్వామి పేర నమోదుచేయడం అన్యాయమని ఖండిస్తూ, ఈ భూములను వెంటనే మరలా సర్వేచేయించి రైతులకు న్యాయం కలుగచేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుచూ ఒక తీర్మానం చేశారు.

బారువ గ్రామంలో రైతుసంఘ నిర్మాణం

చీపురుపల్లి, అక్టోబరు 16

శ్రీకాకుళం జిల్లా బారువ గ్రామంలో రైతుసంఘం నిర్మించబడింది. మహానవమి (ఈ నెల 10వ) నాడు ఆఫీసుపై జండా ప్రతిష్టాపన జరిపి ప్రారంభోత్సవం జరిపించారు.

తాలూకా రైతుసంఘ నాయకులు శ్రీ యం. అప్పలనాయుడు గారు హాజరయ్యారు. ఆ సాయంత్రం జరిగిన బహిరంగసభకు వెయ్యిమంది హాజరయ్యారు. ఇది ఆ గ్రామ చరిత్రలో అపూర్వం. ఈ నెలాఖరుకు 800 సభ్యత్వం చేర్పించాలని కోటా తీసుకున్నారు.

గ్రామసంఘానికి అధ్యక్షులుగా శ్రీ మీసాల సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా శ్రీ దొడ్ల వెంకటసుబ్బారావు ఎన్నికయ్యారు.

ఉపాధ్యాయుల శ్రమదానం

కరీంనగర్, అక్టోబరు 18

కరీంనగరం తాలూకా కోహెడ యూత్‌క్లబ్ గ్రంథాలయంవారి నాయకత్వాన గ్రామీణులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు శ్రమదానంచేసి గ్రామం మధ్యలో ప్రజలకు ప్రమాదకరంగా వున్న ఊర్లబావికి కట్ట కట్టారు. శ్రమదానంద్వారా అందరు తరగతులకు సరిపోయే పాఠశాల భవనం కట్టాలని కూడా శపథం చేశారు.

అమెరికాలో ఉక్కు కార్మికుల సమ్మె

వాషింగ్టన్, అక్టోబరు 18

అమెరికాలో దేశవ్యాపితంగా జరుగుతున్న ఉక్కు కార్మికుల సమ్మెను గురించి, విచారణ సాగించేందుకై అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ నియమించిన ముగ్గురు సభ్యుల సంఘం నేడు సమావేశం అయింది. ఆ సమ్మె పరిష్కారానికి నేడు ఈ సంఘం ప్రయత్నించింది.

ఈ వారాంతంలో సమ్మె పరిష్కారమవుతుందన్న ఆశలు రాత్రిలో భగ్నమయ్యాయి. గత రాత్రి జరిగిన ఉభయ పక్షాల ప్రతినిధులు పరస్పరం ఘాటుగా నిందించుకున్నారు. దాంతో సమావేశం భగ్నమయింది.

ఈ ముగ్గురు ప్రతినిధులతో కూడిన ఉపసంఘం తన నివేదికను ఐసెన్‌హోవరుకు రేపు అందచేయాలి. ఈ సమస్య పరిష్కారం అయ్యే అవకాశం గనుక లేకపోతే, కార్మికులను పనిలోకి పంపించే ఉత్తర్వు చేయవలసిందిగా ఐసెన్‌హోవరు కోర్టులో ఇంజక్షను పిటిషన్ దాఖలు చేస్తారు.

ఈ సమ్మె 95 రోజులుగా సాగుతూంది.

సమస్య పరిష్కారానికై కార్మికుల యూనియన్ చేసిన సూచనలకు ప్రత్యామ్నాయంగా యజమానులు చేసిన సూచనలు ఏమాత్రం అంగీకారయోగ్యంగా లేవని అమెరికా ఉక్కు కార్మికుల యూనియన్ అధ్యక్షుడు మెక్డొనాల్డు ప్రకటించారు.

గతరాత్రి సమావేశం విఫలమయిన తర్వాత, మరో సమావేశం జరపాలని అనుకోవడం జరుగలేదని ఆయన చెప్పారు.

ఆయన కార్మికుల తరఫున చేసిన సూచనలేమిటో చెప్పలేదు కాని, కార్మికులు కోరిన జీతం పెంపుదలలో మూడవ వంతును తగ్గించడానికి సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది.

హైదరాబాద్ నూలు మిల్లులో రేషనలైజేషన్

హైదరాబాద్, అక్టోబరు 18

స్థానిక డి. బి. ఆర్. మిల్లులో రేషనలైజేషన్ ప్రవేశపెట్టారు. ఇద్దరు కార్మికులు చేసేపనిని ఒక కార్మికుని చేత చేయించుచున్నారు. మేనేజిమెంటుకు అనుకూలంగావున్న ఏడుగురు కార్మికులచేత ఈవిధంగా పనిచేయించడం ప్రారంభించారు. వీరు పనిచేస్తూండగా సాయుధ పోలీసులు కాపలా కాస్తున్నారు.

కార్మికులు ఇందుకు నిరసన తెలియజేశారు.

నిజామాబాద్ రైతుల పర్యటన సమాప్తి

హైదరాబాద్, అక్టోబరు 19

నిజామాబాద్ జిల్లాకు చెందిన 500 మంది రైతులు ప్రత్యేక రైలుపై 35 రోజులపాటు భారతదేశంలో వివిధ ప్రాంతాలను సందర్శించి నేడిక్కడకు చేరుకున్నారు. వీరు సందర్శించిన ప్రాంతాలలో ప్రధాన నగరాలు, భాక్రానంగల్ మొదలైన 'ప్రాజెక్టు'లు, హరిద్వారం, గయ మొదలైన పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. వీరి పర్యటన నేటితో ముగిసింది.

చేనేతవారిపై ఇంటిపన్నులు రద్దు చేయించాలని

ప్రభుత్వానికిచేనేతవారివిజ్ఞప్తి

సామర్లకోట, అక్టోబరు 17

"చేనేత పారిశ్రామికులు ప్రస్తుతం పనులులేక నిరుద్యోగంలో బాధలు పడుతున్నారు. గనుక వారిపై ఈ ఏడాదికిగల ఇంటిపన్నులను మునిసిపాలిటీలు, పంచాయతీలు వేరే రద్దుచేయించవలసినదిగా ఆంధ్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ" సామర్లకోట చేనేత సంఘ సమావేశంలో తీర్మానించారు. మరియు చేనేత పరిశ్రమకువున్న దీర్ఘకాలవ్యాధి నివారణకుగాను చేనేతలో "స్టేట్ ట్రేడ్" విధానాన్ని అమలుజరుపవలసిందనికూడా వారు ప్రభుత్వానికి మనవి చేశారు.

సామర్లకోట మున్సిపల్ ఏరియా చేనేత పారిశ్రామికసంఘ సర్వసభ్య సమావేశం శ్రీ ఆకుల నాగరాజుగారి అధ్యక్షతను మొన్న యిక్కడ జరిగింది.

ఈ క్రింది తీర్మానాలను కూడా ఆమోదించారు.

ప్రాథమిక చేనేత సహకార సంఘములలో వున్నటువంటి చేనేతబట్ట నిల్వలను పూర్తిగా కొనుటకు స్టేటు సొసైటీ వారికి రాష్ట్ర ప్రభుత్వం తగిన ఆర్థిక సహాయం చేయాలి.

ప్రస్తుతం సిల్కు చేనేత సంఘంలో పనిచేయుటకు తగిన పెట్టుబడిలేక పారిశ్రామికులకు పూర్తిపని కల్పించలేక పోవుచున్నది గాన వారికి పూర్తి పనికల్పించుటకు వీలుగా ఒక్కొక్క మగ్గమునకు రు 1500 లు వరకు పెట్టుబడి నిమిత్తం అప్పు [illegible] చేయాలి.

పట్టణ చేనేత సంఘమునకు శ్రీ మాదెం నారాయణమూర్తి అధ్యక్షులుగా, శ్రీ కట్టా వీర్రాజుగారు కార్యదర్శిగా మరికొందరు సభ్యులుగల ఒక కార్యవర్గాన్ని యెన్నుకొన్నారు.

గుంటూరు పట్టణంలో చేరిన కొరిటెపాడు గ్రామంలో బాలానంద కేంద్రానికి ఈనెల 2వ తేదీన ప్రారంభోత్సవం జరిగింది. సభకు పిన్నలు, పెద్దలు 200 మందికి పైగా హాజరైనారు.

భారత - చైనా సరిహద్దు సమస్య

కేరళ ఎన్నికలకు వినియోగించే యత్నాల ఖండన

మధురై, అక్టోబరు 19

"భారత - చైనా సరిహద్దుపై కమ్యూనిస్టు పార్టీ వైఖరికి తప్పుడు వ్యాఖ్యలు చేసి, కమ్యూనిస్టేతరపక్షాలు వాటిని ఎన్నికల్లో ఉపయోగించుకోవాలని ప్రయత్నాలు చేస్తున్నాయి." అని పార్లమెంటు సభ్యుడు శ్రీ కె. టి. కె. తంగమణి నేడిక్కడ ఒక సభలో అన్నారు.

వారింకా ఇలా అన్నారు: "వాస్తవంలో ఈ సమస్యపై కమ్యూనిస్టుపార్టీ దృక్పథంలో ఏమీ తప్పు లేదు. ఎన్నికల్లో కమ్యూనిస్టుపార్టీ సక్రమంగా పనిచేయకుండా వీరెన్ని చర్యలు తీసుకొంటారనే భయం కూడా వారికున్నది."

భారత చైనా సరిహద్దు విషయమై కమ్యూనిస్టుపార్టీ అగ్రనాయకుల్లో పెద్ద అభిప్రాయభేదాలులేవని కూడా శ్రీ కె. టి. కె. తంగమణి అన్నారు.

చౌకడిపోలద్వారా గోధుమ సరఫరా

చిల్లరవర్తకుల వ్యతిరేకత

హైదరాబాద్, అక్టోబరు 18

కార్పొరేషన్ చౌకడిపోల ద్వారా గోధుమను పంచాలన్న సూచన అమలు జరిగితే చిల్లర వర్తకులందరూ తమ వ్యాపారాన్ని మానివేయవలసి వుంటుందనీ అందుచేత ఆ సూచనను అమలు జరపరాదని హైదరాబాద్ ఆహారధాన్యాల చిల్లర వర్తకుల సంఘ కార్యదర్శి అబిద్ అహూయ్ నేడు తెలియజేశారు.

చౌకడిపోలద్వారా పంచదార అమ్మించటంవలననే ధరలు తగ్గాయని కార్పొరేషన్ అధికారులు అంటున్నారనీ కాని పంచదారమిల్లులు వారు జంటనగరాలలో స్వయంగా చిల్లర దుకాణాలు తెరవడంవలననే నిజంగా ధరలు తగ్గాయని శ్రీ అబిద్ అన్నారు.

రైల్వే కార్మికులకు చౌక డిపోలద్వారా ధాన్యం సరఫరాచేయాలని అభ్యర్థన

హైదరాబాదు, అక్టోబరు 18

రైల్వే కార్మికులకు చౌకడిపోల ద్వారా ఆహారధాన్యాలను సరఫరా చేయాలని జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసుకు అనుబంధించబడిన కేంద్ర రైల్వే మజ్దూరు సంఘ కార్యవర్గం నేడిక్కడ తీర్మానించింది. రైల్వే కాలనీలలో ఉచితవిద్య ప్రవేశపెట్టాలని కూడా కోరారు.

కృష్ణాజిల్లా విద్యార్థి ఫెడరేషన్ సమావేశం

విజయవాడ, అక్టోబరు 18

కృష్ణాజిల్లా విద్యార్థి ఫెడరేషన్ కార్యవర్గ సమావేశం శ్రీ యాదృవకంటి నాగేశ్వరరావుగారి అధ్యక్షతను విజయవాడలో జరిగింది.

రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ కార్యవర్గ నిర్ణయాలను కార్యదర్శి శ్రీ కొల్లి నాగేశ్వరరావుగారు వివరించారు.

యూనియన్ ఎన్నికలను సమర్థిస్తూ ఫెడరేషన్ అభ్యర్థుల విజయానికి దోహదంచేసిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

నవంబరు 10వ తేదీలోగా తమ కొత్త కోటా ప్రకారం సభ్యత్వం పూర్తిచేయాలని నిర్ణయించారు. ప్రదేశ్ విద్యార్థి మహాసభలకు కనీసం 25 మంది ప్రతినిధులు వెళ్ళాలని తీర్మానించారు.

శ్రీ పి. నాగేశ్వరరావును రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నిర్ణయించారు.

ఎస్. ఎస్. ఎల్. సి. విద్యార్థులకు వచ్చే మార్చి పరీక్షలలో ప్యాసు మార్కులు 40 శాతమునుండి 35 శాతముకు తగ్గించాలని కోరుతూ తీర్మానించారు.

బెనారసు హిందూ కళాశాలలో ఇంతవరకు యూనియన్ ఎన్నికలు జరుగకపోవడాన్ని గర్హిస్తూ వెంటనే ఎన్నికలు జరపాలని కోరారు.

కలకత్తా, అలహాబాద్ విద్యార్థులపై పోలీసు కాల్పులను ఖండిస్తూ తీర్మానించారు.

'అపరాజిత' 1958-59 లో ఉత్తమ తెలుగు కథానిక

హైదరాబాద్, అక్టోబరు 19

శ్రీ వాకాటి పాండురంగారావు రచించిన కథానిక 'అపరాజిత'ను 1958-59 లో ఉత్తమ కథానికగా ఎంపిక నవ్యసాహితీ సమితివారు నేడిక్కడ రచయితకు సన్మానం జరిపారు. 1500 కథలలో ఈ కథ ఉత్తమంగా ఎంచబడింది. శ్రీ దేవులపల్లి రామానుజరావు, శ్రీ త్రిపురనేని గోపీచంద్, ఆచార్య శ్రీ కురుగంటి పరీక్షాధికారులుగా పనిచేశారు.

సన్మానసభకు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు. సమితి అధ్యక్షులు శ్రీ బోయి భీమన్నగారు సదస్యులకు స్వాగతం యిచ్చారు. శ్రీ కురుగంటి కృష్ణమోహనరావు గారు 'అపరాజిత' కథలోని ఉత్తమ లక్షణాలను వివరించారు. తెలుగులో ఈ కథ ఒక కొత్తపుంత తొక్కిందన్నారు.

ఉత్తమకథకు రు 116 బహూకరించుతామని వాగ్దానం చేసిన శ్రీమతి దువ్వూరి ప్రసన్న కుమారి రచయితకు ఆ మొత్తాన్ని సభలో స్వయంగా బహూకరించారు. శ్రీ పాలగుమ్మి రచించిన 'బెంగనీడలు' నాటిక ప్రదర్శనతో సభ జయప్రదంగా ముగిసింది.

శ్రీ వాకాటి పాండురంగారావుగారు కర్నూలులో ప్రభుత్వోద్యోగిగా ఉన్నారు.

మంగళగిరి యువజన సంఘం

మంగళగిరి, అక్టోబరు 18

మంగళగిరి పట్టణ యువజన విజ్ఞానాభ్యుదయ సమితి వార్షికోత్సవం, పట్టణ యువజన సంఘ నిర్మాణం సందర్భంలో బహిరంగ సభ, వైజ్ఞానిక కార్యక్రమాలు జరిగాయి.

పట్టణ యువజన సంఘానికి అధ్యక్షులుగా శ్రీ కమతం హనుమంతరావు గారిని; కార్యదర్శిగా శ్రీ యనమదల చిన వెంకటేశ్వరరావు గారిని ఎన్నుకొన్నారు.

బహిరంగసభకు శ్రీ పూరే కోటేశ్వరరావుగారు అధ్యక్షత వహించారు. సభలో రాష్ట్ర యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ జి. వి. నారాయణరావు, గుంటూరు తాలూకా యువజన సంఘ కార్యదర్శి శ్రీ నాసిరెడ్డి సాంబశివరావుగార్లు ఉపన్యసించారు. సభకు రెండు వేలమంది ప్రజలు వచ్చారు. సభానంతరం యువజన విజ్ఞానాభ్యుదయ సమితివారు రెండు నాటికలను ప్రదర్శించారు.

దీపావళి పండుగకు జీతాలు

అక్టోబరు 28 లోపున యివ్వాలని అభ్యర్థన

గుంటూరు, అక్టోబరు 18

ఆంధ్ర ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ రాయలసీమ ప్రాంతీయ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. యస్. నాగేశ్వరరావుగారు దీపావళి పండుగకు, కార్మికులందరకు అక్టోబరు నెల జీతాలను 28 తేదీ లోపుగానే ఇవ్వాలని ప్రభుత్వ కార్యదర్శి, విద్యుచ్ఛక్తి బోర్డు కార్యదర్శి, విద్యుచ్ఛక్తి శాఖ ఛీఫ్ ఇంజనీరుగార్లకు నిన్న టెలిగ్రాంలు పంపారు.

ఓ. యస్. యస్., వర్కుచార్జిడు కార్మికులందరికి, దీపావళికి గాను అడ్వాన్సులు కూడా ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ ఎలక్ట్రికల్ ఇంజనీరు (జనరల్) కర్నూలువారి ఆధిపత్యంలో పని చేసే విద్యుచ్ఛక్తి కార్మికులకుకూడా ఇది వర్తింపచేయాలని ప్రత్యేకంగా అర్థించారు.

చంపూరు ప్రీ - ఎక్స్‌టెన్షన్ బ్లాక్

వరంగల్, అక్టోబరు 18

వరంగల్ తాలూకా చంపూరులో ఈ సంవత్సరం ప్రీ - ఎక్స్‌టెన్షన్ బ్లాక్ ఏర్పాటుచేయడానికి ప్రభుత్వం ఆమోదించినట్లు జిల్లా ప్లానింగ్ ఆఫీసర్ తెలియజేశారు.

జనగామ ప్రీ - ఎక్స్‌టెన్షన్ బ్లాక్ అక్టోబరు 2వ తేదీనుండి ప్రథమ దశ బ్లాక్‌గా మార్చబడింది. ఈ బ్లాక్‌లో 48 గ్రామాలు వున్నాయి.

ఢిల్లీలో విద్యార్థుల పత్రికల ప్రదర్శన

నవంబర్ 9 నుండి

న్యూఢిల్లీ, అక్టోబరు 19

భారతదేశంలోని పరిశోధనా సంస్థలు, విశ్వవిద్యాలయాలు, విద్యార్థులచే నడుపబడుతున్న మాగజైన్లు, బులిటెన్లు, తదితర పత్రికల ప్రదర్శన నొకదాన్ని నవంబరు 9 నుండి 11వ తేదీవరకు ఢిల్లీలోని "ఢిల్లీ పాలీటెక్నిక్" కళాశాలలో ఏర్పాటు చేస్తున్నారు.



ఓరియంటల్ బామ్
కీళ్లనొప్పులు, వాతనొప్పులు, బెణుకులు, తలనొప్పి, గుండెజలుబు, పంటనొప్పి, మున్నగువాటిని నివారించగలదు.



CARTER MFG., CO., BOMBAY 8.
కార్టర్ మాన్యుఫాక్చరింగ్ కో., బొంబాయి - 8
ఏజెంట్లు, డిస్ట్రిబ్యూటర్లు కావలెను.



దగ్గు రాకుండా
చేస్తే చాలదు
దగ్గు వచ్చే చోటునే
ఉపశమింప చేయాలి

బి. ఐ. కాఫ్ సిరప్
మొండి దగ్గులకు
కూడా మహోపకారి.

బి.ఐ.
కాఫ్
సిరప్
బెంగాల్ ఇమ్యూనిటీ
డిపో: సౌత్ ఇండియా కెమికల్ & బైలాజికల్ ఏజన్సీ
మెయిన్ బజారు, విజయవాడ - 1



కేవలం
రెండు నిమిషాలు
రోజుకు
ఒకసారి
వాడితే మిమ్ము యువకునిగా చేస్తుంది. తెల్లజుట్టు పోగొట్టేందుకు వాస్‌మోల్ రోజుకు రెండు నిమిషాలు మాత్రం వాడండి. దీన్ని యితర శిరోజ లేపనాల్ని వాడినట్లే వాడండి. జుట్టు కుదుళ్ళకు అందేవరకు పూర్తిగా రుద్దండి. ఆపైన మీజుట్టు క్రమేపీ నల్లగా నిగనిగలాడుతూ రావటం గమనించండి. జుట్టు నల్లబడ్తేది. శిరోజముల టానిక్, అహ్లాదకరమైన సువాసనకు వాస్‌మోల్ జుట్టుఆరోగ్యమునకు ఉత్తమమైనది
Available as emulsified hair oil and as pomade at all stores.
హైజినిక్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్, పో. బా. నెం. 1192, బొంబాయి-1.
ఆంధ్ర కోస్తాజిల్లాలకు డిస్ట్రిబ్యూటర్లు: శారదా ఏజెన్సీస్, విజయవాడ-1.
ప్రతి మంగళవారం రాత్రి 8-30 గంటలకు రేడియో సిలోన్ 45 & 25 మీటర్లపై వస్మాల్ సంగీత బహార్‌విని విలువైన బహుమతులు పొందండి. HVB

కాశీలో జరిగిన భారత జాతీయ మహిళాసమాఖ్య తృతీయ మహాసభ

స్త్రీ జనాభ్యుదయానికి ప్రభుత్వం తగినంత కృషి చేయటం లేదని విమర్శ: స్త్రీలలో నిరుద్యోగ, నిరక్షరాస్యతా నిర్మూలనకు కార్యక్రమం ప్రతిపాదన

ఈ నెల 4, 5, 6 తేదీలలో కాశీ పట్టణంలో భారత జాతీయ మహిళా సమాఖ్య తృతీయ మహాసభ జరిగింది. భారత దేశంలో దాదాపు అన్ని రాష్ట్రాలనుండి ప్రతినిధులు ఈ మహాసభకు హాజరయారు. ఈ ప్రతినిధులలో కార్మికులు, రైతులు, విద్యార్థినులు, ఉద్యోగస్థులు, గృహిణులు వున్నారు. పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు, మునిసిపల్ బోర్డు సభ్యులుగాను వుండి వివిధ పాలనా వ్యవహారములలో అనుభవం సంపాదించిన వారున్నారు. సుమారు రెండువందలకు పైగా ప్రతినిధులు అన్ని ప్రాంతాల నుండి విచ్చేసి మహిళా సమస్యలను చర్చించుటకు అక్కడ సమావేశమయారు.

భారతదేశ స్త్రీలే గాక విదేశాల నుండికూడ ఈ మహిళా సమాఖ్య చర్చలనరసి తిలకించుటకు, వారి సమస్యలను అర్థం చేసికొనుటకు సౌహార్ద్ర ప్రతినిధులు హాజరయారు. ఈ విదేశ ప్రతినిధులలో నూతనంగా స్వాతంత్ర్యం సంపాదించిన ఘానాకి చెందిన వారున్నారు. ఆసియా దేశాలయిన వియత్నాం, ఇండోనేషియా దేశాల ప్రతినిధులు హాజరయారు. తూర్పు యూరోపియను ప్రజారాజ్యాలయిన యుగోస్లేవియా, రుమేనియా, జెకోస్లోవేకియా దేశాల నుండి, రష్యా నుండి ప్రతినిధులు హాజరయ్యారు. మహాసభ జరిగిన మూడురోజులు ఈ సౌహార్ద్ర ప్రతినిధులందరు భారతదేశ మహిళా సంస్థల సమస్యలను అర్థం చేసికొనడానికి ప్రయత్నించారు.

ఈ మూడు రోజులు సమావేశమయి ఈ మహిళలు చేసిన చర్చలేమిటి? ఈ రకరకాల అంతస్తులకు, రంగాలకు, వృత్తులకు చెందిన స్త్రీలు ఏమి నిర్ణయాలు చేశారు? కాశీనగరం చరిత్ర ప్రసిద్ధికెక్కిన బహు ప్రాచీన నగరం. పురాణ గాథల కాలాల నాటి మహాపట్టణం. ఇక్కడ బహుశా కొన్ని శతాబ్దాలు జరిగిపోయి ఉండవచ్చును. హరిశ్చంద్ర మహారాజు పట్టండి బజారులో, భార్య సుతులను స్వంతవస్తువులలాగ విక్రయిస్తుంటే "ఔరా! ఏమి సత్యసంధత" అని పొగుడుచుండారేగాని "ఇరసంత మనిషిని ఈవిధంగా నడిరోడ్డుమీద అమ్మడమా! ఇది తగదు" అని అడ్డగించిన నాటిపురజనులు లేరు. స్వయంగా సంతానా నిరూపణకు అమాయక భార్యను కష్టాలకు గురిచేయడానికి ఆ మహారాజు వెనకాడలేదు. ఆనాటి సామాజిక పరిస్థితులలో స్త్రీకి, సమాజంలో అయినవారికి ఉన్న స్థానం అది. ఈ గాథ జరిగి కొన్ని వందలసంవత్సరాలు అయింది. కాని ఈనాటికీ మహిళల పరిస్థితి, కాశీపట్టణంలో ఏమీ మారలేదు. పూర్వంవలె స్త్రీలను అమ్మకపోవచ్చును గాక. కాని గంగాస్నానం విశ్వేశ్వర దర్శనానికి మినహా ఇతరసమయాలందు ఇల్లు కదలడానికి అవకాశంగాని, అధికారంగాని స్వతంత్రంగాని లేని స్త్రీలకు పుట్టినిల్లు. రోడ్డుమీద ఆడవాళ్లు నడిస్తే తెల్లబోయి చూచే మహాజనులు అఖిలభారత మహిళాసభ జరుగుతుంటే ఇదేమి వింతరా! అని ఆశ్చర్యపోయే వ్యక్తులు కొల్లలు. జమీందారీ యుగపు సాంఘిక శృంఖలాలలో స్త్రీలను నిర్బంధించి వుంచడానికి అనువుగా ఏ మూల చూచినా ఏ చెట్టు క్రింద చూచినా ఒక శివలింగం దానికొక గుడి, మూఢవిశ్వాసాలను స్థిరీకృతం చేయడానికి తోడ్పడుతూ ఉంటాయి. ఈ పరిసరాల్లో, వాతావరణంలో తృతీయ మహిళాసభ జరిగింది. ఆ పట్టణంలో ఈ మహాసభ జరిగించడమే ఒక మహా విప్లవకార్యం. మహాసభ జరిగిన అన్ని రోజులకీ, కనీసం ముఖతా ఈ పాలాని కలుగా ఒక వందమంది స్త్రీలను మహాసభ ప్రాంగణంలో చూడటానికి వీలుకాలేదు. ఇంత వెనకబడి ఉన్న స్త్రీలను ముందుకునడిపి, సాంఘిక ఆర్థిక రాజకీయ రంగాలలో తమ వ్యక్తిత్వాన్ని నిలుపుకోగలిగిన సుయోగ్యులయిన పౌరులుగా తయారు చేయడానికి భారత జాతీయ మహిళా సమాఖ్య గత ఆరు సంవత్సరముల నుండి కృషి చేసింది. మహిళాసమాఖ్య గత కొద్ది సంవత్సరాలుగా చేసిన కృషిని వివరించిన తరువాత ఈ మహాసభ మహిళలకు చెందిన కొన్ని సమస్యలను కూలంకషంగా చర్చించి తీర్మానాలు చేసింది. అవి ఏమిటో వివరంగా చూద్దాం.

స్త్రీలు - సాంఘిక దురాచారాలు

పన్నెండు సంవత్సరాలుగా దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించినా స్త్రీలకు సాంఘిక అనాచారాలనుండి ఇంతవరకు విముక్తి లభించనందుకు మహాసభ తన ఆందోళనను వెలిబుచ్చింది. అనాదిగా వస్తున్న జమీందారీ యుగపు ఆచారాలు, కట్టడాలు ఏ విధమయినమార్పు చెందనందున, ప్రత్యేకంగా గ్రామసీమలలో వున్న స్త్రీలు అనుభవిస్తున్న యాతనలు వివరించారు. నిరక్షరాస్యం ఆర్థికపరాధీనత, కుటుంబాలలో ప్రస్తుత స్త్రీకి వున్న నికృష్టస్థానం. ఇంకా కొన్ని ప్రాంతాలలో వున్న ఘోషా పద్ధతి, ఈ అనాచారాలను అవమానములను ఎదిరించడానికి కావలసిన శక్తి సంపదలు ఏ మహిళకీ లేకుండాచేశాయి. పట్టణాలలోవున్న స్త్రీలలోకూడ అధిక భాగం తమ జీవితాన్ని బాగుపరచుకోడానికి అశక్తులుగా ఉన్నారు.

వివాహం, వారసత్వం, దత్తత మొదలగు సమస్యలమీద ప్రభుత్వం కొన్ని చట్టాలుప్యాసుచేసినా, వాటిని స్త్రీలు హెచ్చుగా ఉపయోగించుకోలేకపోతున్నారు. ఈ చట్టాలు అమలులో వున్నాయనే విషయం అసంఖ్యాకమయిన స్త్రీలకు తెలియదు. చట్టాలను ఉపయోగించుకొని ముందడుగు వేయవచ్చునని తెలియని అభాగినులు ఎంతోమంది ఉన్నారు. ఈ చట్టాలనుగురించి తెలిసిన పరిస్థితులలో కూడ సామాజిక కట్టుబాట్లను ఎదిరించి నిలబడడానికి తయారుగా వున్న మహిళలకు రక్షణ అవసరం. ప్రస్తుత సామాజిక కట్టుబాట్లను ఎదిరించి వెలికి వచ్చిన స్త్రీని కాపాడుటల్లాగా పీడ్చుని తిరిగి కత్తులతో పోటేమీ లేదు మన భారతదేశంలో. నీళ్ళలో నుంచి బైటపడ్డ చేపలాగా గిలగిలా తన్నుకొని చావవలసినదే, లేదా తిరిగి అదే నీళ్ళలో దూకాలి. ఈ పరిస్థితి నుండి స్త్రీకి స్థానిక రక్షణ అందచేసే సంస్థలుంటే తప్ప ఈ చట్టాలు అమలులోకి రావడం జరుగదు. కొన్ని సంవత్సరాల పోరాటఫలితంగా లభించిన లాభాలు నయినా పొందాలంటే ఈ రక్షణకు మహిళాసంస్థలు తీవ్రంగా పూనుకోవాలి. అభ్యుదయకర సంస్థలన్నీ ప్రథమంగా ఈ బిల్లులను వాటిని గురించి విపరాలను స్త్రీలలో ప్రచారం చేయవలసిన బాధ్యత వుంది. తరువాత సంఘంలో మహిళాలోకానికి జరుగుతున్న అన్యాయాలను ఎదిరించడానికి సిద్ధంగావున్న మహిళలకు చేయూతనిచ్చి వారికి రక్షణ యివ్వవలసిన బాధ్యత వుంది. ప్రత్యేకంగా మహిళల సంస్థలు ఈ కార్యక్రమంలో ఇతర అభ్యుదయకరసంస్థలను ప్రభుత్వ సహాయం మునుకూడ పొందుటకు ప్రయత్నించవలెను. ఈ అభాగినులకు చేయూతనిచ్చి వారిలో పెట్టుటకు అవసరమయిన వసతులనన్నిటినీ కల్పించుటకు మహిళా సంఘాలు తీవ్రంగా కృషిచేయాలి.

భారత మహిళాలోకాన్ని ఎదుర్కొంటున్న మరొక తీవ్రసమస్య వరకట్న నిషేధం. కొన్ని సంవత్సరాలుగా ఈ సమాఖ్య, కట్నాల నిషేధానికై ఆందోళన చేస్తున్నది. ఈనాడు ప్రభుత్వం వరకట్న నిషేధ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి సెలెక్టు కమిటీని నియమించినందుకు హర్షామోదాలను తెలిపింది.

స్త్రీలు - చదువు

పన్నెండు సంవత్సరాల స్వపరిపాలన తరువాతకూడ మన దేశంలో స్త్రీల విద్య వెనుకబడి ఉండడమే కాకుండా త్వరలో అభివృద్ధి పొందే సూచనలు ఏమీ కన్పించడంలేదు. మనం చూచినట్లయితే ప్రతివందమంది బాలికలలో 85 మంది బాలికలు చదువుకోటం లేదు. వెనుకబడి వున్న రాజస్థాన్‌లాంటి రాష్ట్రాలలో ఈ సంఖ్య మరీ ఎక్కువ. ఇంతవరకు దేశంలో నిర్బంధ ప్రాథమిక విద్య ప్రవేశపెట్టలేకపోయినందుకు వయోజనులలో ఉన్న నిరక్షరాస్యతను నిర్మూలించడానికి భారత ప్రభుత్వం ఏవిధమయిన చర్యలు తీసికోవడంలేదని విమర్శించింది మహాసభ. ప్రతి స్త్రీ తన పిల్లలు పెరిగి పెద్దవాళ్ళయి సంఘంలో ప్రముఖపాత్ర వహించాలని కోరుకొంటుంది. వారు సుఖప్రదమయిన జీవితాలు గడపాలని ఆశిస్తుంది. పేరు ప్రతిష్టలు సంపాదించాలని కలలు కంటుంది. ఈకలలు నిజరూపం ధరించడానికి, బిడ్డల అంతర్గత శక్తులు వికసించి పుష్పించడానికి చదువు అనివార్యమని నేడు భారత స్త్రీ గుర్తించింది. అంటే, ఉద్దేశ ఏవిధంగా ప్రతి పిల్లవానికి అవసరమో అదేవిధంగా చదువుకూడ అనివార్యమని గుర్తించింది కనుక ప్రతిపౌరునికీ విద్య గరపవలసిన బాధ్యత ప్రభుత్వం విస్మరించరాదని ఈ మహిళా సమాఖ్య హెచ్చరిక చేసింది.

ఈకార్యక్రమాన్ని నెరవేర్చడానికి ప్రభుత్వానికి మూలధనమెంతయినా అవసరం. ఈ ధన సేకరణకు పరిపాలన వ్యవస్థలో ప్రభుత్వం పొదుపు చేయాలని మహాసభ కోరింది. దేశంలో ఉన్న వనరులన్నిటిని గాలించి, విద్యారంగంపైకి తరలించవలసిన బాధ్యత ఉన్నదని గుర్తిస్తూ మహిళా సంఘాలన్నీ ఈ క్రింది కార్యక్రమాలను చేపట్టాలని ఆదేశించింది.

1. రాత్రి పాఠశాలలద్వారా వయోజనులలో నిరక్షరాస్యతను నిర్మూలించాలి. ప్రభుత్వంమీద ఒత్తిడితెచ్చి ధనసహాయం సంపాదించాలి.
2. ఉచిత ప్రాథమిక నిర్బంధ విద్య ప్రవేశపెట్టేంతవరకు ఆందోళనా కార్యక్రమం కొనసాగించాలి.
3. మాతృభాషలోనే విద్యాబోధన జరగాలనీ, తద్వారా అన్నిజాతుల సంస్కృతి అభివృద్ధి చెందడానికి అవకాశమివ్వాలని ఆందోళన చేయాలి.
4. నిరుపేద విద్యార్థుల సహాయార్థం ఉచిత గ్రంథాలయాలు తెరవాలనీ, పాఠ్యపుస్తకాల ధరలు పెరగకుండా ప్రభుత్వం చర్యలు తీసికోవాలనీ ఆందోళన చేయాలి.
5. బాలికలకు ప్రత్యేక పాఠశాలలు నిర్మించడానికి అవకాశము లేనిచోట్ల అన్ని స్కూల్సులోను షిఫ్ట్ సిస్టము ఏర్పాటుచేసి బాలికల చదువును ప్రభుత్వం ప్రోత్సహించాలి.
6. హాస్టళ్ళు, రవాణా సదుపాయాలు కలుగచేసి (Conveyance) బాలికల చదువును ప్రభుత్వం ప్రోత్సహించాలి.

స్త్రీలు - ఉద్యోగాలు

ఈరోజు హెచ్చుమంది స్త్రీలు ఉద్యోగాన్వేషణలో ఉన్నారు. కుటుంబ నిర్వహణకొరకు విద్యావంతులు, అవిద్యావంతులు, సామాన్య గృహిణులు కూడ ఉద్యోగాలకు ఎదురు చూస్తున్నారు. వీరందరికీ ఉద్యోగాలు చూపించవలసిన బాధ్యత ప్రభుత్వామీద వుందని మహిళా మహాసభ భావించింది. ఈ ఉద్యోగాలను చూపించటంలో రెండు రకములకు సంబంధించిన ఉద్యోగాలు ఉండాలని మహాసభ సూచించింది. మొదటిరకం గృహిణి. తన సంసార బాధ్యతలను నిర్వహిస్తూ తీరిక సమయాలలో కొద్దిపాటి సంపాదన కుపకరించేవి (Part time Jobs) రెండవది పూర్తికాలపు ఉద్యోగము (Wholetime Job)

డాక్టర్ జె. వి. లక్ష్మి

కుటీర పరిశ్రమలు

మన దేశంలో అసంఖ్యాక స్త్రీలకు ఉపయోగపడే ఈ కుటీర ఉద్యోగాలు గ్రామసీమలలో కుటీర పరిశ్రమలు సంపాదించుటద్వారా లభిస్తాయి. "కేంద్ర సాంఘికసంక్షేమ సంస్థ, కమ్యూనిటీ డెవలప్‌మెంటు శాఖలు ఈ రంగంలో పని చేయడానికి ప్రారంభించినందుకు వారిని మహాసభ అభినందించింది. కాని వారి ప్రయత్నాలు ఎక్కువగా సఫలీకృతం కానందుకు, తన విచారాన్ని తెలియచేసింది. ఈ ప్రణాళికలు సఫలీకృతం కాకపోవడానికి ముఖ్యకారణం, ఏ మహిళకు కుటీర పరిశ్రమలో నేర్పు సంపాదించుటద్వారా ; నికరమయిన పర్మనెంటు ఆదాయం లభించక పోవడమే. కనుక ఆలోపాన్ని సవరించి సహకార పద్ధతులమీద కుటీర పరిశ్రమలను నిర్మించి, ఆ ప్రాంతాల స్త్రీలకు పర్మనెంటు ఉద్యోగాలు దొరికేటట్లు ఆ సంస్థలు ప్రయత్నించాలని మహాసభ కోరింది. ఈ ప్రయత్నాలలో మహిళా సంఘాలు తమ బాధ్యతలు నెరవేరుస్తాయని ఆశించింది.

వ్యవసాయకూలీలు

1954 లో నియమించబడిన ఎగ్రికల్చర్ లేబర్ ఎంక్వైరీ కమిటీ రిపోర్టు ప్రకారం వ్యవసాయకూలీల జీతాలలో స్త్రీపురుషుల మధ్య వ్యత్యాసమున్నది. ఈ వ్యత్యాసాన్ని తొలగించి సమాన కూలి స్త్రీ పురుషులకు లభించేటట్లు చూడాలని ఈమహాసభ ప్రభుత్వాన్ని కోరింది.

ఫ్యాక్టరీలు, గనులు, టీ తోటల పనివారు

పై పరిశ్రమలన్నిటిలోను హెచ్చుమంది స్త్రీలు పనిచేస్తున్నారు. ఈ మధ్య ఈ పరిశ్రమల నుండి స్త్రీలను తొలగించివేయడం హెచ్చుగా కన్పిస్తున్నది. మైకా పరిశ్రమలో 1951లో వున్న కార్మికులు 7188 అయితే 1955 నాటికి ఆ సంఖ్య 2688 కి తగ్గింది. ఈ తగ్గింపువల్ల మైకా పరిశ్రమలో కనీస వేతనాలు హెచ్చించగనే జరిగింది. అలాగే కోల్ ట్రిబ్యునల్ ఎవార్డు స్త్రీపురుషులకు సమానవేతనాలు నిర్ణయించగనే 1950లో ఉన్న 57000 మంది స్త్రీ కార్మికులసంఖ్య 1956 నాటికి 46,000 కి తగ్గింది. అదేవిధంగా నేతపరిశ్రమలలో, జూట్ పరిశ్రమలో స్త్రీ కార్మికుల సంఖ్య తగ్గిపోతున్నది. టీ తోటలలో కూడ ఈ తొలగింపు కన్పిస్తున్నది. కనుక - వెను వెంటనే ప్రభుత్వం స్త్రీ కార్మికుల సంఖ్య ఎందువలన తగ్గిపోతున్నదో ఎంక్వయిరీ జరిపించి, దానిని అరికట్టడానికి తగు చర్యలు తీసుకోవాలని మహాసభ కోరింది.

ఫ్యాక్టరీ చట్టప్రకారం, స్త్రీ కార్మికులు పనిచేసే ఫ్యాక్టరీల యజమానులు, క్రెష్‌లు, విశ్రాంతి గదులు, మెటర్నిటీ సెలవులు మొదలగు సౌకర్యములు కలిగించాలి. ఈ సదుపాయముల కయ్యేఖర్చు వారిలాభాలను అరికడుతుందనే దురుద్దేశముతో స్త్రీ కార్మికులను ఉద్యోగాలనుండి తొలగిస్తున్నారని అభిప్రాయపడుతూ, ఈ పరిస్థితులు కొనసాగకుండా ప్రభుత్వం కలుగచేసికోవాలని మహాసభ కోరింది.

ఇదే కారణంచేత చిన్న చిన్న పరిశ్రమల యజమానులు స్త్రీ కార్మికుల పేర్లను రిజిష్టరులో నమోదు చేయ నిరాకరిస్తున్నారు. స్త్రీ కార్మికులకు ఫ్యాక్టరీచట్టం ప్రకారం సౌకర్యములు కలుగచేయవలసిన అవసరం లేకుండా పోతుంది, పరిశ్రమల యజమానులకు. ఈ పొరపాట్లకొరకు స్త్రీలు సంఘటితపడిన సమయాల్లో తేలిగ్గా ఉద్యోగాల్లోనుంచి తొలగిస్తున్నారు. ఇది కొనసాగకుండా చూడాలని మహాసభ ప్రభుత్వాన్ని కోరింది.

నిపుణతతో కూడిన ఉద్యోగాలను (Skilled Jobs) స్త్రీలకివ్వకపోవడం ఒక ఆచారంగా వస్తున్నది. దీనివలన 20, 30 సంవత్సరములు సర్వీసు వున్న స్త్రీలు కూడ ఏ విధమయిన అభివృద్ధి లేక [illegible] జరుగుతున్నది. అనేక దేశాలలోని స్త్రీలు సున్నితమయిన యంత్రాలనే ఉపయోగించగల నేర్పు ప్రదర్శించారు. అందుచేత నిపుణత అవసరమయిన పనులలో కూడ స్త్రీలకు ఉద్యోగాలనిచ్చి, వారి అభివృద్ధికి సహాయపడవలెనని మహాసభ ఉద్ఘాటించింది.

ఉపాధ్యాయ, వైద్యం మొదలగు ఉద్యోగాలు

ఈ రోజుల్లో హెచ్చుమంది స్త్రీలు ఉపాధ్యాయినులు గాను, వైద్యులుగాను, నర్సులుగాను, గ్రామ సేవికలుగాను, టెలిఫోను ఆపరేటర్లుగాను, గుమాస్తాలుగాను ఉద్యోగాలను స్వీకరించడం చూసి మహాసభ తన సంతోషాన్ని వ్యక్తం చేసింది. అదే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో పనిచేసే స్త్రీల సంఖ్య కూడ పెరిగినందుకు తన సంతోషాన్ని వ్యక్తం చేసింది. 1947లో ప్రభుత్వ డిపార్టుమెంటులలో పనిచేసే స్త్రీల సంఖ్య చాలా స్వల్పం. ఈనాడు 20,000 మందిదాకా పనిచేస్తున్నారు.

అయినా ఇంకా హెచ్చుమంది స్త్రీలు ఉద్యోగాన్వేషణలో ఉన్నారనే విషయం ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజిలెక్కలు తెలియచేస్తున్నాయి. 1954లో 4810 మంది స్త్రీలు నమోదు చేయబడివుంటే ఈసంవత్సరం 10,259 మంది నమోదు చేయబడి ఉన్నారు. కాని వారందరికీ ఉద్యోగాలు చూపించడంలో ప్రభుత్వం విఫలమయింది. 1954 లో రిజిష్టరయిన వారిలో నాటికి 148 మందికి ఉద్యోగాలు దొరకగా ఈనాడు నాటికి పదిహేనుమందికి మాత్రమే ఉద్యోగాలు దొరికాయి. ఈ రంగంలోకూడ స్త్రీలకు ఉద్యోగావకాశాలు సన్నగిల్లుతున్నాయని తెలియచేస్తుంది.

రాజ్యాంగచట్టం స్త్రీపురుష భేదాలను పాటించకుండా ఉద్యోగావకాశాలను గ్యారంటీ చేసినాకూడా, కొన్నిరంగాలలో "స్త్రీలు దరఖాస్తులు పంపకూడదు" అని ప్రకటనలు జరుగుతున్నాయి. ఈకొద్దిమార్పు ప్రభుత్వ యాజమాన్యాన నడుస్తున్న విద్యా, పరిశోధన శాఖలలోకూడ కన్పిస్తున్నది. Indian airlines Corporation "స్త్రీలు పనికిరారు" అని నిషేధించింది. ఈ మహాసభ ప్రభుత్వాన్ని ఈ అభ్యంతరాలను వెంటనే తొలగించవలెనని కోరింది.

వివాహిత స్త్రీలు ఉద్యోగాలు చేయకూడదు అనే నిబంధన కొన్ని రంగాలలో అమలులో ఉండడంచూసి ఈ మహాసభ ఆందోళన చెందింది. ఈ నిబంధన వలన ఉద్యోగంలో ఉన్న స్త్రీలు వివాహము కాలేదని అసత్యపు రిపోర్టు ఇవ్వవలసి వస్తున్నది. ప్రతి స్త్రీకి సహజమయిన మాతృత్వము సిద్ధించకుండా జాగ్రత్తలు తీసికొనవలసిన అవసరాన్ని కలిగిస్తున్నది. కనుక అన్నిరంగాలలో ఈ నిబంధనను తొలగించాలని ఈ మహాసభ కోరింది.

గ్రామ సేవికలుగాను, ముఖ్య సేవికలుగాను ఉద్యోగాలు చేస్తున్న స్త్రీలు చాల వెనకబడిన గ్రామాలలో పని చేయవలసి వస్తున్నది. సాంఘిక కట్టుబాట్లు, మూఢ విశ్వాసాల కారణంగా ఈ స్త్రీలు గ్రామసీమలలో సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు నిర్వర్తించుటలో పడుతున్న అవస్థలను అర్థంచేసికొని ఈ ఉద్యోగస్థులకు వారిబాధ్యతలను సక్రమముగా నిర్వర్తించుటకు అనుకూలంగా గ్రామాలలో వసతి భోజన సదుపాయములు కలుగచేయవలెనని ప్రభుత్వాన్ని కోరింది.

ఉపాధ్యాయ నర్సింగ్ వృత్తులలో ఉన్న స్త్రీలకు పనిఒత్తిడి జాస్తి అయి పని హెచ్చయిపోతున్నదనీ, అందుకని [illegible] స్త్రీలకు సర్వీసు, ఉపాధ్యాయ ప్రమాణాలనిచ్చి, ఈ పని ఒత్తిడిభారాన్ని తగ్గించాలని ఉద్ఘాటించింది మహాసభ.

సాంఘిక సంక్షేమ సంస్థలో స్త్రీల ప్రాతినిధ్యం

మహిళాభ్యుదయం కొరకు కేంద్ర సాంఘిక సంక్షేమసంస్థ తయారుచేసిన పథకాలమీద తృతీయ మహాసభ తన అభిప్రాయాన్ని వెల్లడిచేసింది.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో సాంఘిక సంక్షేమ పథకాలకు కేటాయించబడిన మొత్తాన్ని తగ్గించినందుకు తన విచారాన్ని తెలియచేస్తూ, సాంఘిక సంక్షేమసంస్థ నిర్వహణలో కొన్ని మార్పులను సూచించింది.

దేశంలో సాంఘిక సంక్షేమ పథకాలు, అవసరాలను అందచేయుటకు నిర్ణయించబడిన మూడు కమిటీలలోను భారత జాతీయ మహిళా సమాఖ్యకు ప్రాతినిధ్యం ఇవ్వనందుకు తన అసమ్మతి తెలియచేస్తూ, ఇంతవరకు ఆ కమిటీల రిపోర్టులనయినా ప్రచురించకపోవడం చాల శోచనీయమని భావించింది.

సాంఘిక సంక్షేమసంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాలలో చాలా లోపాలుంటున్నాయి. స్త్రీలు పిల్లలకు సంబంధించిన సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు నిర్వర్తించవలసిన బాధ్యతలు ఎంత హెచ్చుగా ఉన్నాయో, వాని నిర్వర్తించగల కార్యకర్తలు అంత స్వల్పంగా ఉన్నారు. ఈ కార్యక్రమాలు జయప్రదంగా నిర్వహించబడాలంటే, మహిళాభ్యున్నతికి పాటుపడుతున్న సంస్థలన్నిటిని ఈ కార్యక్రమాల నిర్వహణలో బాధ్యులుగా చేయవలసిన అవసరమున్నది ఇంతవరకు కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థ నిర్వహణలోగాని, ఆ సంస్థ ప్రారంభించిన స్కీముల నిర్వహణలో గాని, భారత జాతీయ మహిళా సమాఖ్యకు ఏ విధమయిన ప్రాతినిధ్యమూ లభించలేదు. అసంఖ్యాక స్త్రీలకు సాంఘిక సంక్షేమ కార్యక్రమాలవలన లాభం కలగాలంటే ఈ విధానాన్ని విడనాడి, దేశంలోని అన్ని మహిళా సంస్థల సహకారాన్ని కేంద్ర సాంఘిక సంక్షేమసంస్థ పొందాలని ఈ మహాసభ కోరింది. అదేవిధంగా స్వచ్ఛంద సేవాసంస్థలకు విరాళమునిచ్చునప్పుడు కొన్ని షరతులకు లోబడినట్టి, కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు గుర్తించినట్టి సంస్థలకు మాత్రమే గాక, అన్ని సంస్థలను ఒకే దృష్టితో చూడాలని విశదపరచింది. కేంద్ర సాంఘిక సంక్షేమబోర్డులో అన్ని అఖిలభారత మహిళాసంస్థలకు ప్రాతినిధ్యం ఉండాలని ఉద్ఘాటించింది.

ఆహారము - అధికధరలు

పన్నెండు సంవత్సరాల స్వాతంత్ర్యం తరువాత, రెండు పంచవర్ష ప్రణాళికల అనంతరంకూడ ప్రజల కవసరమయిన ఆహారపదార్థాలను సమకూర్చలేక పోయినందుకు ప్రభుత్వాన్ని విమర్శించింది. దేశంలో ఆహారకొరతను తక్కువ అంచనా వేసి పరిష్కార మార్గాన్ని అవలంబించటంలో అలసత్వం చూపిన రాష్ట్ర, కేంద్ర మంత్రులు పరస్పరవిరుద్ధ ప్రకటనలతో గందరగోళం చేస్తున్నారని విమర్శించింది. ఈ అలసత్వాన్ని వదలి కొన్ని రాష్ట్రాలలోనయినా కరువు ప్రమాదాన్ని నివారించడానికి ఈ క్రిందిచర్యలు తీసికోవాలని ప్రభుత్వాన్ని కోరింది.

1. పంటల కాలంలో రైతుల దగ్గర నిర్ణీతధరలకు ఆహారధాన్యాలు కొని ఆహారధాన్యాల స్టాకును ప్రభుత్వం ఏర్పరచుకోవాలి.
2. ఆహారధాన్యాల ధరల పెరుగుదలను [illegible] దానికి ప్రభుత్వం చర్యలను తీసికోవాలి.

ఆహారధాన్యాల ధరల పెరుగుదల దేశ ఆర్థిక విధానాన్నే తల్లక్రిందులు చేస్తుందని కాని ప్రభావం ప్రతి గృహిణిమీద వుంటుంది కనుక ఆహారధాన్యాల ధరల తగ్గుదలకు ఆందోళనలో పురుషులతో సమానంగా స్త్రీలు పాల్గొనాలని ఉద్ఘాటిస్తూ వచ్చేయ రంగాలలో ఈ ఉద్యమంలో స్త్రీలు విరివిగా పాల్గొనడాన్ని ప్రోత్సహించింది.

శాంతి - ఆసియా సమైక్యత

యుద్ధ వాతావరణం ఏ దేశ పురోగమనానికయినా, ముఖ్యంగా మహిళల పురోగతికి గొడ్డలిపెట్టని గుర్తించి; ప్రపంచంలో శాంతి స్థాపన జరిగే ప్రయత్నాలను హర్షిస్తూ తీర్మానం చేసింది.

అగ్రరాజ్యాలయిన అమెరికా, రష్యా దేశాలు రెండూ శాంతిస్థాపనకు చేస్తున్న కృషిని హర్షిస్తూ, ప్రత్యేకంగా గత కొద్ది సంవత్సరాలలో సంపూర్ణ నిరాయుధీకరణకు రష్యా ప్రధానమంత్రి క్రుశ్చేవ్ చేసిన ప్రతిపాదనను ఆహ్వానించింది మహాసభ.

ఆసియాలోకెల్ల పెద్ద దేశాలయిన చైనా, భారత దేశాల ప్రధాన మంత్రులు లిఖితరూపం రూపొందించిన పంచశీల సిద్ధాంతం యుద్ధ వాతావరణాన్ని తగ్గించడానికి, దేశాలమధ్య సహృదయతను పెంపొందించడానికి ఉపయోగపడిందని, అందుచేత ఆ పంచశీల సిద్ధాంతాన్నే, అన్ని సమస్యల పరిష్కారానికి ఉపయోగించుకోవాలని భారత, చైనా ప్రభుత్వాలను కోరింది.

శాంతి అవిభాజ్యమైనదని, అన్ని దేశాలనాయకులు ముఖ్యంగా ఆసియా దేశాల నాయకులు యుద్ధప్రయత్నాలు ఏమాత్రము జరిగినా అవి చెదరడానికి చర్యలు తీసికోవాలనీ, వివాదగ్రస్తమయిన సమస్యలు కలిసి చర్చించుకొని పరిష్కరించుకోవాలనీ భారత జాతీయ మహిళా సమాఖ్య కోరింది.

తీర్మానాలు ముగిసిన తరువాత భారత జాతీయ మహిళా సమాఖ్య కార్యదర్శి విజయవాడలో జరిగిన ద్వితీయ మహాసభ నాటినుండి నేటివరకు జరిగిన కార్యక్రమ రిపోర్టును ప్రవేశపెట్టారు.

భారత మహిళా సమాఖ్య సభ్యత్వం 1,30,000 అని, భారత దేశంలోని 14 రాష్ట్రాలలోను, 11 రాష్ట్రాలలో అనుబంధ శాఖ లున్నాయనీ తెలియచేశారు. ప్రారంభంనుంచి భారతజాతీయ మహిళా సమాఖ్య స్త్రీల సాంఘిక హక్కులకొరకు పోరాడుతున్నదనీ; సమాఖ్య అనుబంధశాఖలన్నీ ఈ కార్యక్రమాన్ని చేపట్టాయని తెలియచేశారు. గత రెండు సంవత్సరాల కాలంలోనూ వరకట్న నిషేధబిల్లు కొరకు 50,000 సంతకాలు సేకరించబడి [illegible] సభ్యులకు జరిగాయని తెలియచేశారు.

జాతీయ మహిళా సమాఖ్య అనుబంధశాఖలు అనేక పట్టణాలలో వస్తీలలో-ప్రైవేటు నర్సరీ స్కూల్సు, చేతి పనుల కేంద్రాలు, వయోజన స్త్రీలకు పాఠశాలలు, కో ఆపరేటివు సొసైటీలు, నర్సరీలు [illegible] నడుపుతున్నారని తెలియచేశారు.

విజయవాడ కాన్ఫరెన్సు అనంతరం జాతీయ మహిళా సమాఖ్య నిర్మాణంలో ప్రముఖమయిన మార్పు వచ్చిందని తెలియచేయబడింది. మధ్యతరగతి స్త్రీలలోనే ఉన్న సంఘ నిర్మాణం కార్మిక స్త్రీలలోకికూడ విస్తరించడం జరిగింది. పశ్చిమ బెంగాలు మహిళా శాఖలు [illegible], ఖరగ్‌పూర్ మహిళా సమితి రైల్వేశాఖలలో పనిచేయు స్త్రీ కార్మికులలోను, బొంబాయిలో జౌళి పరిశ్రమలో పనిచేయు స్త్రీలలోను పనిని ప్రారంభించినాయి.

పట్టణాలలో సమాఖ్య కార్యక్రమం మధ్యతరగతి గృహిణులకు మాత్రమే పరిమితమయి వున్నది. ఈ స్త్రీలకు సంబంధించిన సాంఘిక, ఆర్థిక సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నాలు జరుగుచున్నవి. ఈ మధ్య ఆహారం - అధిక ధరలమీద, పంజాబ్, బెంగాలు, పాండిచ్చేరి, విజయనగరం మొదలగు స్థలాల్లో సంతకాలు సేకరించబడినాయి.

అణు ఆయుధాలను నిషేధించాలని ప్రపంచ మహిళా సమాఖ్య ప్రచురించిన విజ్ఞప్తిపత్రంమీద 25000 సంతకాలు సేకరించబడ్డాయని తెలియచేశారు.

భారత జాతీయ మహిళాసమాఖ్య ప్రపంచ మహిళా సమాఖ్యకు అనుబంధించబడి వున్నదనీ, మన సమాఖ్య తాలూకు ప్రతినిధి ఒకరు ప్రపంచ మహిళా సమాఖ్య ఆఫీసులో (బెర్లిను) పనిచేస్తుంటారని తెలియచేశారు. ఆ ప్రతినిధి సెక్రటేరియట్ సభ్యులుగా ఉంటారు.

భారత జాతీయ మహిళాసమాఖ్య ఇంగ్లీషులో "Women's News" అనే పత్రికను ప్రచురిస్తున్నదని తెలియచేశారు. ఈ పత్రిక మూడునెలల కొకసారి వెలువడుతుంది.

భారత జాతీయ మహిళాసమాఖ్య కార్యక్రమాలు నిర్వర్తించుటలో, కార్యకర్తల మూలధనం లోపంవలన చాలా లోపాలు జరుగుతున్నాయని, మూలధనాన్ని సేకరించుటలోను, కార్యకర్తలను తయారు చేసికొనటంలోను ఇకముందు శ్రద్ధవహించాలని తెలియచేశారు.

మూడురోజులు ఏకధాటిగా ప్రతినిధుల సమావేశాలు జరిగిన తరువాత అక్టోబరు ఆరవతేదీ సాయంత్రం బహిరంగసభ జరిగింది. బహిరంగసభలో విదేశాలనుండి విచ్చేసిన సౌహార్ద్ర ప్రతినిధులందరూ భారత జాతీయ మహిళా సమాఖ్యకు, భారత మహిళలకు అభినందనలు తెలియచేశారు. బహిరంగసభలో శ్రీమతి అరుణా అసఫాలీ ఉపన్యసించారు.

నాలుగవ మహాసభ జరిగిందాకా భారత జాతీయ మహిళా సమాఖ్య అధ్యక్షురాలిగా శ్రీమతి అనసూయా జ్ఞానచంద్, ప్రధాన కార్యదర్శిగా శ్రీమతి హజ్రాబేగం ఎన్నికయినారు.

లేఖలు

చిలకలూరిపేటలో ఎరువుల బ్లాక్ మార్కెట్

ఆర్యా,

చిలకలూరిపేటలో గ్రామ కో-ఆపరేటివ్ సొసైటీ లేదు. అందువల్ల స్థానికరైతులు, ఇతర గ్రామాల రైతులు అనేక బాధలు పడుచున్నారు. ఎరువుల రేట్లు రోజురోజుకు విపరీతంగా పెరుగుచున్నవి.

అమోనియా 112 పౌనుల బస్తా కంట్రోలుధర రు. 19 50 న. పై. వుండగా రు. 31.82 లు, సైట్రేట్ 112 పౌనుల బస్తా కంట్రోలు ధర రు. 23 50 న. పై. వుండగా రు. 33.35 లు చొప్పున బ్లాకు మార్కెట్లో అమ్ముతున్నారు. ఈ రేట్లకు కూడా ఎరువులు దొరకక రైతులు బాధలు పడుచున్నారు.

వేరుశనగపిట్టు ధరకూడా పది రోజుల క్రితం రు. 24-50 న. పై. వుండగా ఈరోజు 160 పౌనుల బస్తా (గోతంతో సహా తూకం గలది) రు. 27-50 న.పై వరకు రేటు పెరిగింది. కొలదిరోజుల క్రితం యిక్కడ ఒకరిదగ్గర 60 బస్తాల అమోనియాను ఫ్లైయింగ్ స్క్వాడ్ పట్టుకొని కేసు పెట్టారు. ఈ రోజువరకు దానిని రైతులకు కంట్రోలు రేటుకు అందచేయలేదు. ప్రభుత్వం యీ స్టాకును వెంటనే కో-ఆపరేటివ్ సొసైటీద్వారా రైతులకు అమ్మించాలని కోరుచున్నాను. బ్లాకులో పట్టుకొన్న వాటిని వెంటనే కంట్రోలు ధరలకు అమ్మించినట్లయితే బ్లాకు మార్కెట్టు తగ్గి రైతులు ఉత్సాహపడతారు.

గార్లపాటి రాధాకృష్ణమూర్తి,
చిలకలూరిపేట.

మానుకోట తాలూకాలో సాగుకు లాయక్కైన ఫారెస్టు

ఆర్యా,

మానుకోట తాలూకా [illegible] దాదాపు సేద్యానికి యోగ్యమైన 900 ఎకరాల రిజర్వు ఫారెస్టు భూమి వున్నది. ఈభూమి ఫారెస్టునుండి ఖారిజుచేసి పేదప్రజల కివ్వాలని గత 14 సంవత్సరాలనుండి ఆందోళన జరుగుతున్నది. మంత్రులు యిస్తామని కూడా వాగ్దానం చేశారు.

ఈ భూమిలో కొంత భాగం కల్లెడ భూస్వామి కమలాకరరావుకు యివ్వనారని తెలిసింది. ఆయనకు ఇలాగా దొరకవలసింది సుమారు 400 ఎకరాలు. దీనిలో 120 ఎకరాలు కమలాకరరావుగారి కుటుంబీకులకు [illegible] యిచ్చినట్లు తెలిసింది. దీనిఅర్థం కమలాకరరావుకు 240 యకరాల భూమి దొరకాలి. ఈపాటికి 30 ఎకరాలు భూమి కల్లెడ వారికి ఈరిజర్వు ఫారెస్టునుండి పట్టా ఇచ్చారు. ఇక 210 ఎకరాలు యివ్వాలి. కాంతభూమి ఎర్రబెల్లి గూడెం, సోమనాపల్లిలో కల్లెడవారికి ప్రభుత్వం యిచ్చినట్లు తెలిసింది.

ఏది ఏమయినా లెక్కలన్నీ స్పష్టంగా తీస్తే కల్లెడవారు ఈ నాడు తమదని చెప్పుకొంటున్నంత వైశాల్యం కొరగుట్టల భూమిలోలేదు. దానిలో నుండి 200,250 ఎకరాలు విడగొట్టవలసి వున్నది.

ఈ మధ్య కల్లెడవారు కొంత భూమిని దున్నారు. లంబాడీల పశువులు నిలిచే స్థలాన్ని కుండంగచేసే స్థలాన్నికూడ దున్నారు. లంబాడీలు, గ్రామప్రజలు చాలా ఉద్రేకపడ్డారు. కచేరీలో దరఖాస్తు యిచ్చారు. కల్లెడవారు దున్నిన భూమిలో బంచరాయి భూమికూడ వున్నది. ఆ గ్రామానికి బంచరాయి లేదు. ఇదే బంచరాయిభూమి. ఫారెస్టు ఎత్తివేస్తున్నప్పుడు బంచరాయి క్రిందకు రావాలి. బంచరాయి దున్నడం ఆపాలని గిర్దావరుకు [illegible]. అయినా వారేమీ తీసుకోలేదు.

తిరిగి ఆ భూమి కల్లెడ కమలాకరరావు దున్న ప్రయత్నం చేయగా ప్రజలు తీవ్రమైనఆందోళనచేశారు.

కావున ప్రభుత్వం ఈ క్రింది చర్యలతీసుకోవాలనికోరుచున్నాను.

కల్లెడ కమలాకరరావుకు యిచ్చిన భూమి స్పష్టంగా తేల్చాలి. మిగిలింది దానినుండి తీయాలి. సర్వే నెంబరు 280 బంచరాయిగా కేటాయించాలి. దీనిలో లంబాడీల పవిత్రస్థలాలుకూడా వున్నవి. తరువాత భూమిని ఫారెస్టు నుండి ఖారిజుచేసి పేదల కీయాల్ని ఉంచాలి. ప్రజల పైన, ప్రజా సంఘాల కార్యకర్తల పైన పోలీసువారు పెట్టిన కేసులు ఉపసంహరించాలి. పోలీసులను అక్కడినుండి వెనక్కి రప్పించాలి. ఈ భూమిలో తిరిగే పశువులను బందెలలో తోలకూడదు.

శ. గోపాలరావు,
మానుకోట.

దేవాలయ ఈనాములకు ప్రభుత్వం పట్టాలిస్తుందా?

ఆర్యా,

దేవాలయ ఈనాములకు పట్టాలివ్వబోతున్నారని కొంతమంది అర్చకులవద్ద డబ్బు వసూలుచేస్తున్నారు. కోవెలగుంట్ల తాలూకాలో యిది యెక్కువ ప్రచారంలోవుంది. ఇది యెంతవరకు నిజమో ప్రభుత్వం త్వరగా ప్రకటించవలెనని కోరుతున్నాను.

ఇట్లు,
పి. సి. వెంకటస్వామి
తాడిపత్రి తాలూకా కమ్యూనిస్టు కమిటీ సభ్యులు, వేములపాడు.

కొత్తగూడెంలో లైసెన్సు లేని సారా దుకాణాలు

ఆర్యా,

కొత్తగూడెంలో లైసెన్సు లేకుండా సారా దుకాణాలు నడుపబడుచున్నవి. అవి జనసమ్మర్ధమైనవ్యాపారస్థలాలలో వుండటంవల్ల, వ్యాపారానికి ఆటంకం కలుగుతున్నది.

సారా దుకాణదార్లు, వారికి విరివిగా వచ్చిన సారా సీసాలలోనింపి, వానిని కలిగించే యితర పదార్థాలుకల్పి అమ్ముతున్నారు. అధికలాభంకోసం చిన్న గ్లాసులు ఉపయోగించబడుచున్నవి.

ఈ దుకాణాలను ప్రభుత్వం క్రమ పద్ధతులలో నడిపించాలని ప్రార్థన.

ఇట్లు
వెంకటనర్సయ్య కార్యదర్శి,
పట్టణ మైనర్సు అసోసియేషన్,
కొత్తగూడెం.

ప్రభుత్వ ఉత్తర్వులను లెక్కించని తహశీల్దారు

ఆర్యా!

ఈ సంవత్సరం ఆదిలాబాదుజిల్లా బోథ్ తాలూకాలో దాదాపు 3,4 మాసాలనుండి ఏకధాటిగా వర్షం కురియుటవల్ల అనేకగ్రామాల్లోవున్న పంటలు పూర్తిగా దెబ్బతిన్నవి. అట్టి భూములలో తిరిగి రబ్బీ వేయుటకు విత్తనాలులేక, ఒకవైపు రైతులు ఆందోళన చెందుచుండగా, మరోవైపు బోథ్ తహశీల్దారు శ్రీ వి. యస్. భారిగారు, ప్రభుత్వం 1957 కు పూర్వంగల అన్ని తక్కావీ బకాయీలను ఆరు కిస్తీలలో చెల్లించాలన్న ఉత్తర్వు వుండి వున్నప్పటికీ—దానిని లెక్కించకుండా, అట్టి బకాయీలను ఒకేసారి చెల్లించాలని నోటీసులిస్తూ, ఒప్పలద్వారా వసూలు చేయుటకు పూనుకున్నారు. తహశీల్దారు ప్రవర్తనవల్ల రైతులు నానా యిబ్బందులకు గురి కావలసి వస్తున్నది.

కావున ప్రభుత్వం వెంటనే తహశీల్దారుపై తగు చర్య తీసుకొని రైతులకు ప్రభుత్వం కల్పించిన అవకాశాలను కాపాడాలని, రబ్బీ విత్తనాలు సప్లయి చేయాలని కోరుచున్నాను.

ఇట్లు,
ఏ. బాపురెడ్డి, కార్యదర్శి
బోథ్ తాలూకా రైతుసంఘం

శ్రీ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి జన్మదినోత్సవం

రాజమండ్రి, అక్టోబరు 19

ఆంధ్రప్రదేశ్ ఆస్థానకవి మహామహోపాధ్యాయ శ్రీ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి 94 వ జన్మదినోత్సవం అక్టోబరు 22, 23, 24 తేదీలలో రాజమండ్రిలో జరుగుతుంది.

అంతర్వేదిపాలెం ఫిర్కాలో చక్కెర కొరత

నర్సాపురం, అక్టోబరు 18

తూర్పు గోదావరిజిల్లా, రాజోలు తాలూకా అంతర్వేదిపాలెంఫిర్కాలో ఒక నెలనుండి చక్కెర కొరత ఏర్పడి ప్రజలు చాల యిబ్బందిపడుచున్నారు.

ఈ ఫిర్కా కిరాణీ వ్యాపారస్తులందరూ ఎన్నో సంవత్సరములనుండి పాలకొల్లులోనే తమకు కావాల్సిన సరకును ఖరీదుచేయుట మామూలు. ఈ కారణంచేతనే ఆంధ్ర షుగర్ ఫ్యాక్టరీవారి పాలకొల్లు డిపోను, కిర్లంపూడి చక్కెర ఫ్యాక్టరీ వారి పిఠాపురం, రాజమండ్రి ప్రాంతీయ డిపోలను ఫిర్కా వర్తకుల తరపున [illegible] కలుసుకొని తమకు చక్కెర సరఫరా చేయాలని కోరారు. కాని అందరూ నిరాకరించారు.

పై ప్రతినిధివర్గమే ఈ నెల 9 న తూర్పుగోదావరిజిల్లా కలెక్టరుగారికి తమ ఫిర్కా వర్తకులకు చక్కెర సరఫరా చేయమని ఒక పిటీషను దాఖలు చేశారు.

దొంగతనంగా వీశె 2-4-0 నుండి 2-8-0 వరకూ అమ్ముతున్నది.

* * *

నిజామాబాద్ తాలూకా నవీపేట గ్రామ కమ్యూనిస్టు కమిటీవారు గ్రామ పెద్దల సహకారంతో మందిర నిర్మాణానికి శంకుస్థాపనచేయించారు. మందిరానికి శ్రీ మాధవరావుగారు స్థలం ఇచ్చారు.

భారత శబ్ద వ్యుత్పత్తి శాస్త్రంపై సోవియట్ గ్రంధాలు

భారతీయ సంస్కృతి యన్నా, విజ్ఞానమన్నా, సోవియట్ ప్రజలకే అమితమైన ఉత్సాహము. భారతీయ విజ్ఞానము లోతుపాతులు తరచి తరచి తెలుసుకోవాలని, ఆర్థిక, చారిత్రిక, (శబ్ద)శాస్త్రాంశములు అభివృద్ధి [illegible] తెలుసుకోవాలని ఉత్సాహ పడుతుంటారు. సోవియట్ ప్రజల ఈ కోరిక ననుసరించే యిటీవల శాస్త్రీయ గ్రంథాలు ప్రచురించే ప్రయత్నాలు [illegible]. ముఖ్యంగా సోవియట్ ప్రాచ్యపరిశోధన మండలి మున్నగు విజ్ఞాన సంస్థలు అనేక సాంస్కృతిక, విజ్ఞాన సాహిత్య గ్రంధములు, వ్యాసములు, కరపత్రములు ప్రచురించారు.

"సోవియట్ పండితులు ఎందరో భారతీయ భాషలను క్షుణ్ణంగా అభ్యసించి, వాటిని పరిశీలించి, ఆ భాషలకు, సాహిత్యములకు ప్రత్యేకమైన [illegible] పరిశోధనలు జరుపుతున్నారు. ప్రాచ్యభాషాసంస్థ, "సోవియట్ [illegible]" "ప్రాచ్య భాషాశాస్త్ర పరిశోధనల పత్రిక" మున్నగు పత్రికలు ప్రచురిస్తున్నది.

సోవియట్ ఎకాడమీ అఫ్ సైన్సెస్ వారి ప్రాచ్యశాఖ ఇటీవల "పండితుల నివేదిక" అని ఒక వ్యాస సంపుటి ప్రచురించింది. సోవియట్ దేశములో భారతీయ విజ్ఞానమునూర్చి పరిశోధనలు జరుపుతున్న పలువురు వ్యాసములు ఇందులో పొందుపరచబడినవి.

ఈ సంపుటిలో ప్రాకృత [illegible] ప్రముఖ [illegible] చాలమంది యందరివి. ప్రఖ్యాతి చెందిన భారత విజ్ఞాన శాస్త్రవేత్త కీ. శే. ఎ. పి. బరన్నికోవ్ [illegible]. ఈ యువపరిశోధకులు ఎ. బరన్నికోవ్ అధ్వర్యాన అనేక సంవత్సరాలు [illegible] కృషి చేసి, సేకరించిన విషయములే ఈ వ్యాససంపుటిలో ప్రచురించారు. బరన్నికోవ్ భారతీయ విజ్ఞానంగూర్చి ప్రచురించబడిన వ్యాసములు, శోధించబడిన విషయములు ననుసరించే ఈ వ్యాసము [illegible] విషయములు నిర్ణయించబడినవి.

ఈ వ్యాసములు మూడు తెగలుగా విభజించబడినవి; మొదటి: వివిధ భారతీయ భాషల శబ్ద శాస్త్ర పరిశీలన, రెండవది ఆధునిక భారతీయ సాహిత్యములోని నూతన పోకడలు, మూడవది భారతీయ భాషల చరిత్రను గురించినవి.

ఐతిహాసిక సాంస్కృతికము

"శబ్దవ్యుత్పత్తి శాస్త్ర పరిశోధన విద్వాంసి వి. వి. ఇవనోవ్ "ఐతిహాసిక సాంస్కృతిక భాష [illegible] భూతకాలము" అన్న విషయముపై ముఖ్యంగా [illegible] అధ్యాయంలోని ఒక వ్యాసం ప్రచురించారు. సోవియట్ ప్రాచ్యభాషా శాస్త్రవేత్తలకు వేలాది [illegible] సంస్కృత భాషతో అంతగా సంపర్కము లేదు.

వేలాది సంస్కృతభాష మూర్చి సంపూర్ణ శాస్త్రీయ గ్రంథము ప్రచురించింది. వానిలో ముఖ్యముగా పేర్కొనదగినవి వి. తై. [illegible] ఎ. కొస్సోవిచ్, వి. ఐ. పెర్స్ బెర్గ్ కలిసి రచించిన "సంస్కృత వ్యాకరణము". "ప్రాచీన భారత భాషయొక్క వ్యాకరణము" అను గ్రంథము 1878 లోనే ప్రచురింపబడినది [illegible] "భాషా భాగములను, [illegible] సామరస్యము" అను వ్యాకరణమును ప్రచురించింది. ఐ. పి. మినయేవ్, డి. ఐ. కుద్రియావ్‌స్కీ, [illegible] సంయుక్తంగా 39 8 లో "సంస్కృత వ్యాకరణ [illegible]" అను గ్రంథము రచించారు. అదే సంవత్సరములో [illegible] "సంస్కృత వ్యాకరణ పాఠ్యగ్రంథము" ప్రచురించినారు. ఈ సోవియట్ ప్రాచ్యభాషా శాస్త్ర కోవిదు అందరిలోనూ అగ్రస్థానం కీ. శే. ఎ. పి. బరన్నికోవ్ గారికే చెందును [illegible] సంస్కృత భాషయొక్క ప్రత్యేకతను గూర్చి కల్యానోవ్ గారు రచించి, సంస్కృత భాషా పరిశోధనములో ఒక [illegible] వెలిగించింది.

ఈ గ్రంథములో భాష పరిణామములో, అర్థానుగుణంగా భూతకాల ప్రయోగములందు వచ్చిన మార్పులు సవిమర్శగా పరిశీలింపబడినవి. సోవియట్ శాస్త్రకోవిదులు భారత విజ్ఞాన శాస్త్రము నందు యిటువంటి విషయము గురించే వ్రాయుట యిదే ప్రథమము.

"ఐతిహాసికకాల సంస్కృతమందు ఆ యుగమునందు ప్రచారములోనున్న జానపద భాషలను ప్రయోగముల ప్రభావము గోచరించుచున్నది. ఇది ప్రత్యక్షముగా భూతకాల ప్రయోగములలో కానవచ్చుచున్నది. "వేదకాల సంస్కృతమందలి భూతకాల ప్రయోగములవలెను [illegible] లేదమున్నదని

వైదిక భాష వాడుకలో నున్న చిన్న భూతకాల ప్రయోగములు కాలక్రమేణా మారి ఐతిహాసిక యుగమునందు ఒకే ఒక భూతకాలముగా రూపొందినది" అని కల్యానోవ్ తన అభిప్రాయము చెప్పారు. "ఈ మార్పు కొన్ని వేల సంవత్సరాలకాలంలో, భాషా ప్రయోగములందలి మార్పుల ప్రత్యక్షముగా ఏర్పడ్డదు, రానురాను వాడుకలో నున్న క్రియారూపము పొంది స్థిరత్వము, నిశ్చలత్వము పొందినవి." అందుకే ప్రాకృతములో గోచరించు అవశ్యాంగములు, పరిణామంలో విభజన చెంది స్పష్టమైన రూపాంతరములు పొందినవి.

ఉపసర్గల ఉనికి

ఎ. యస్. బార్ఖుదరావ్, ఇండో-ఆర్యన్ భాషలందలి ఉపసర్గల మూర్చి పరిశోధించి, [illegible] ఇండో-ఆర్యన్ భాషలలో ఉపసర్గల అస్తిత్వము కాలక్రమేణా క్షీణించి వాటి స్థానే మిశ్రక్రియా ప్రయోగములు, విభక్తి ప్రత్యయములు ఉద్భవిల్లినవి. ఇది ఈ భాషలన్నిటికి సాధారణము. ఉపసర్గలు సంస్కృత భాషయందు [illegible] ఆధునిక భారతదేశ మందలి భాషలలో [illegible] రూపాంతరములు పొందినవి. ఈ ఉపసర్గలు క్రియా ధాతువులతోను, [illegible] వర్గములతోను

ఎ. యరెట్ సీవ్

[illegible] గ్రంథములోనూ ఈ పదములుగా [illegible] పొందినవి. నేటి ఆధునిక భాషలలో, సంస్కృతమందలి ఉపసర్గ ప్రయోగములు, పండిత ప్రయోగ తెచ్చిపెట్టుకొని ఉపయోగము కొట్టవచ్చినట్టు కనిపిస్తాయి.

కీ. శే. వొరోబియావ్ దెస్యాతోవ్‌స్కీ ఇండో-ఆర్యన్ భాషలలోని [illegible] సర్వనామముల ప్రయోగము గూర్చి వ్రాస్తూ, ఈ సర్వనామములు అస్పష్టమైన నిసూచకమైన ధ్వనించు శబ్దములుగా [illegible] కాలములో మారినవని చెప్పారు. ఈ నిర్ణయ [illegible] నాదములందలి అస్పష్టత ఆ భాషల అభివృద్ధికి తోడ్పడుతుందని అభిప్రాయము వెలిబుచ్చారు.

హిందీభాషలో పరిశోధనలు

[illegible] వ్యాసములో "ఆధునిక హిందీ పదముల వ్యుత్పత్తి, అభివృద్ధి" అన్న వ్యాసము ఇ. ప. చెల్ షెవ్ వ్రాశారు. ఈ ఆధునిక పద పరిణామం రెండు మూడు [illegible] కలయిక వలనను, [illegible] భాష పురోభివృద్ధికి తోడ్పడిన దని చెప్పారు.

ఆధునిక హిందీ భాషలోని మరికొన్ని వాక్యములను గూర్చి వ్రాసిన వ్యాసంలో ఈ మూడు వాక్యములు నిశ్చయము, అనిశ్చయము, అనుమానాస్పదము అని మూడు రకములుగా ఎల్. బి. [illegible] వారు వివరించి యీ మూడు వాక్యములలో సహాయక క్రియాపదము లపై వ్యాఖ్యానించిరి.

కీ. శే. ఎ. పి. బరన్నికోవ్ 1927 హిందుస్తానీభాషలోని మిశ్రక్రియా పదములను గూర్చి ఒక వ్యాసము వ్రాశారు. ఇందులో హిందూస్తానీ పదములకు దగ్గిర సమ్మిశ్ర పదములు కూర్చిరి.

ఎ. దవిడోవ్ హిందీ క్రియా పదములను, వివిధ తరగతులుగా వర్గీకరణ చేసి సహాయక్రియా పదముల యొక్కయు [illegible] క్రియాపదముల యొక్కయు లక్షణములను పొందుపరచ యత్నించినది.

ఎన్. జి. రూడిన్, హిందూస్థానీ శబ్దముల ఉచ్చారణ మూర్చి ఒక వ్యాసం రచించిరి. ముఖ్యముగా హిందూస్తానీ భాషలో [illegible] శబ్దములను నొక్కి పలుకుట మున్నగు విషయములను ప్రస్తావించిరి.

తెలుగు సాహిత్యము

ఎడ్. యస్. పెట్రూనిచేవా సోవియట్ పాఠకులకు ఆంధ్ర జాతి పుట్టు పూర్వోత్తరాలు, ఆంధ్ర వాఙ్మయము, ఆ కవులను తన వ్యాసంలో పరిచయం చేశారు. వ్యావహారిక భాషావాదము, జాతీయోద్యమ పర్యవసానము గా ఎలాగ ఉత్పన్నమైందో ఉదహరిస్తూ దాని ప్రాముఖ్యతను ప్రస్తావించారు. తెలుగు సాహిత్యములో వచ్చిన కొన్ని ప్రముఖ రచయితలను, కవులను వారు వివిధ సాహిత్యశాఖలకు చేసిన సేవను సాదోహరణముగా నిరూపించారు. భారతదేశ ప్రజా ఉద్యమాల్లో ఆంధ్ర ప్రజల ప్రముఖపాత్రను [illegible].

"పండితులకు ప్రాచ్యభాషాశాస్త్ర పరిశోధనలపైన నివేదిక" అను ఈ గ్రంథము భారతీయ విజ్ఞానశాస్త్రము పరిశోధించు పలువురు కోవిదులకు, భారత భాషలను అభ్యసించుచున్న సోవియట్ పాఠకులకు, సోవియట్‌లో భారత భాషలను బోధించున్న ఉపాధ్యాయులకు, యితరులకు మిక్కిలి సహాయకారిగా నుండగలదు.

హైవేస్ కార్మికుల కనీస వేతనాలు

కృష్ణా డివిజన్ బ్రాంచి తీర్మానం

విజయవాడ, అక్టోబరు 16

ఆంధ్ర ప్రదేశ్ హైవేసు ఎంప్లాయీస్ యూనియన్ కృష్ణా డివిజన్ బ్రాంచి విస్తృత సమావేశం అక్టోబరు 12 న శ్రీ జోస్యభట్ల సత్యనారాయణ గారి అధ్యక్షతను జరిగింది. సమావేశానికి అన్ని శెక్షనులనుండి, గుంటూరు డివిజనులోని మంగళగిరి, పొన్నూరు, గుంటూరు, రేపల్లె శెక్షనులనుండి, ఏలూరు డివిజను నుండి 50 మంది ప్రతినిధులు పైగా హాజరయ్యారు.

కార్యదర్శి మహాసభ అనంతరము నేటి వరకు జరిగిన యూనియన్ కార్యకలాపాలను సమీక్షించారు.

వర్కు-షాపులోని కార్మికులకు అధికారుల ఇష్టానుసారం నేటి వరకు జీతాలు ఇస్తున్నారు. ఒక సక్రమ పద్ధతి, ఆధారము వారికి లేదు. వాటిని సవరించి వర్కు-షాపు కార్మికులకు ఈ క్రిందరీతిగా జీతాలు నిర్ణయించాలని కోరుతూ తీర్మానించారు.

వాచ్‌మన్, స్వీపర్, ఫ్యాన్, లస్కర్, ఫ్లోర్‌బాయి, పిక్కర్, టిన్ అండ్ కాపర్ స్మిత్‌లకు 35-2-55 కరువుభత్యం రు 35 ఇంటి అద్దె రు 5 లు; ఫిట్టర్, మెకానిక్, కార్పెంటర్, మోల్డర్, టర్నర్, పెయింటర్, (అసిస్టెంటు) హామర్ మన్, స్ప్రింగ్, డ్రైవర్, క్లీనర్, ఆయిల్ మన్‌కు 50-3-70, కరువు భత్యం రు 35, ఇంటిఅద్దె రు 7 లు; మెకానిక్, డ్రైవర్, మోల్డర్, డ్రిల్లర్, స్టోర అసిస్టెంటు, పెయింటర్, ఎలెక్ట్రిషియన్, బ్లాక్‌స్మిత్, ఫ్లాంజర్, టర్నర్, ఫిట్టర్, [illegible], మేస్త్రీ, సుతారి, కార్పెంటర్‌లకు 70-5-100, కరువుభత్యం రు 40, ఇంటి అద్దె రు 10 లు; ఫోర్‌మన్, సీనియర్ మెకానిక్, చార్జిమన్, వర్క్‌షాప్ స్టోర కీపర్‌లకు 100-7-140 కరువుభత్యం రు 45, ఇంటి అద్దె రు 15 లు.

పాలకొల్లు మిత్రబృందం నాటికల పోటీలు

పాలకొల్లు, అక్టోబరు 18

'పశ్చిమగోదావరిజిల్లా పాలకొల్లు మిత్రబృందం దశమ వార్షికోత్సవ సందర్భంలో విజయదశమినుంచి ఆరు రోజులు నాటక పోటీలు జరిగాయి. ఈ పోటీలలో ఆంధ్రప్రదేశ్ నలుమూలలనుండి 17 సమాజాలు పాల్గొన్నవి.

ప్రదర్శనల అనంతరం జడ్జిలైన శ్రీ కె. మురళీధరరావుగారి అధ్యక్షతను బహుమతి ప్రదానసభ జరిగింది. 'మిత్రబృందం' అధ్యక్షులు శ్రీ [illegible] నాగేశ్వరరావుగారు సంస్థ ఆశయాలను వివరించారు.

స్థానిక సబ్ మేజిస్ట్రేట్ శ్రీ పి. [illegible] గారు [illegible] కేంద్రమైన పాలకొల్లులో నాటక [illegible] ఆశాభావాన్ని ప్రకటించారు.

న్యాయనిర్ణేతల నిర్ణయానుసారం బహుమతులు క్రింది విధంగా బహుకరించారు.

ఉత్తమ ప్రదర్శనకు ప్రథమ బహుమతి షీల్డు 'శైశవ' నాటికకు ప్రత్యూష [illegible] ఏలూరు వారికి, ద్వితీయ బహుమతి షీల్డు 'తనలో తాను' ప్రదర్శించిన [illegible] ప్రబోధం గుడివాడవారికి, తృతీయ బహుమతి 'మనస్తత్వాలు' ప్రదర్శించిన అభ్యుదయ నాట్యకళా సమితి ధవళేశ్వరం; అత్యుత్తమంగా 'దంతవేదాంతం' లో నటించిన శ్రీ [illegible] బలపతిరావు, 'మనస్తత్వాలు'లో నటించిన శ్రీ [illegible] కె. యస్. మణి, హాస్యనటునిగా 'బెట్ ఫర్ బెట్' లో నటించిన శ్రీ కె. సాంబశివరావు, సహాయనటునిగా 'శైశవ' లో నటించిన శ్రీ బి. ఆంజనేయులు, 'పిట్టపోరు'లో నటించిన శ్రీమతి సత్యవతి గార్లకు ప్రత్యేక బహుమతులున్నూ, 'తనలో తాను' లో నటించిన శ్రీ వి. వి. చలం, ఉత్తమరచనకు 'మనస్తత్వాలు' నాటిక వ్రాసిన శ్రీ భమిడిపాటి రాధాకృష్ణ, రంగాలంకరణకు శాంతి ఆర్ట్ థియేటర్స్ [illegible], 'శైశవ'ను దర్శకత్వం వహించిన శ్రీ యస్. ఆర్. కె. శీరభద్రస్వామి గార్లకు రజతపాత్రలున్నూ; సమర్థంగా తమ పాత్రలు పోషించిన 16 మంది ఇతర కళాకారులకు రజత పతకాలు బహుకరించి ఆయా కళాకారులను సత్కరించారు.

కమలమ్మ హత్యకేసు

ముద్దాయిని సెషన్స్‌కు పంపడానికి కారణాలు

విజయవాడ, అక్టోబరు 16

కమలమ్మను హత్యచేసిన నేరానికి సెషన్సుకు పంపబడిన శ్రీ గజపతి రావు నిన్న మధ్యాహ్నం ఇక్కడ నుంచి బందరు జైలుకు అధికారులు తీసుకువెళ్ళారు. రెండవ తరగతి మేజిస్ట్రేటు తన 9 పేజీల తీర్పులో పోలీసుల సాక్ష్యము, ఉమామహేశ్వరి సాక్ష్యం, ప్రాసిక్యూషన్ కథనాలను 14 పేజీలలో క్లుప్తంగా వ్రాశారు.

ఆ తరువాత నిందితుడు మొదట పోలీసులకు [illegible] ఇచ్చిన స్టేట్మెంటు సమాచారం గురించి ఇలా వ్రాశారు.

నిందితుడు పోలీసులకు ఆగస్టు 10 న 9 గంటలకు ఇచ్చిన స్టేట్మెంటు సమాచారంలో ఇలా తెలియజేశాడు.

'సుమారు 6 గంటలకు నేటి ఉదయం నా భార్య కమలమ్మ [illegible]. నేను నా రివాల్వరును [illegible] నా భార్య నా మీద పడింది. నాకు నా భార్యకు [illegible] జరిగినవి. నేను రివాల్వరుతో రెండుసార్లు పేల్చిన చప్పుడు విన్నాను. నా భార్య [illegible]' నిందితుని ఈ స్టేటుమెంటువల్ల రివాల్వరు ముద్దాయి చేతిలో వుండగా పేలినట్లు [illegible] తెలుస్తున్నది. ఆ సమాచారంవల్ల గుండు పేలడానికి ముందుగా ముద్దాయికి [illegible] పోట్లాట జరిగినట్లు కూడా తెల్పుతున్నది.

పోలీసుల ఎదుట ముద్దాయిచ్చిన స్టేటుమెంటును ముద్దాయికి వ్యతిరేకంగా ఏవిధంగానూ ఉపయోగించరాదని ముద్దాయి వకీలు వాదించారు.

ఒకప్పుడు తప్ప ఇక్కడ విషయాలను ఉపయోగించవచ్చునని ప్రాసిక్యూషన్ తరపున అసిస్టెంటు పబ్లిక్ ప్రాసిక్యూటరు అన్నారు. ఈ స్టేటుమెంటు ప్రాసిక్యూషన్‌కు చాలా ఉపయోగపడుతుంది" అని మేజిస్ట్రేటు తన తీర్పులో పేర్కొన్నారు.

ఉమామహేశ్వరి సాక్ష్యంగురించి ప్రస్తావిస్తూ ఇలా అన్నారు "ప్రాసిక్యూషన్ సాక్షి ఉమామహేశ్వరి తన సాక్ష్యంలో ముద్దాయి నేరంచేసినట్లు ఎక్కడా పేర్కొనలేదు. ఆమె పరోక్షంగా అక్కడ జరిగిన సంఘటనగురించి మాట్లాడింది. ఆమె ఏవిధమైన సాక్ష్యమూ ముద్దాయికి ఈ నేరంలో [illegible] చెప్పింది. పైగా నిహితురాలైన కమలమ్మ రివాల్వరు పట్టుకున్నదని చెప్పింది. కాని ఆమె 164 స్టేటుమెంటులో అలా చెప్పియుండలేదు. దానికి కారణం ముద్దాయి ఆమె తండ్రి కావడమే ఇది తెలిసిచెప్పిన అబద్ధ సాక్ష్యం" అని కూడా మేజిస్ట్రేటు తన తీర్పులో పేర్కొన్నారు.

"హాజీ ముద్దాయి ఆ రోజున [illegible] రక్తాన్ని పరీక్షించి ఇచ్చిన రిపోర్టును గురించి మేజిస్ట్రేటు ఇలా పేర్కొన్నారు. "రసాయన పరిశోధకుడి రిపోర్టువల్ల ముద్దాయి త్రాగి లేదని, వస్త్రంలో లేదని తెలిసింది. అందుచేత రివాల్వరును ఇతర ప్రయత్నంలో విచక్షణ నుపయోగించలేదని వుంటుందనే అభిప్రాయానికి వచ్చాను. ఈ పరిస్థితులన్నిటి దృష్ట్యా ముద్దాయి విచారణను ప్రాసిక్యూషనువారికి ప్రాథమిక ఆధారాలు, కేసు వుండని తలుస్తూ సెషన్సుకు పంపుతున్నాను" అని అందులో పేర్కొన్నారు.

ఒకే కాన్పులో ముగ్గురు పిల్లలు

గుడివాడ, అక్టోబరు 18

గుడివాడ [illegible] ఆస్పత్రిలో శ్రీమతి సీతారామానుజమ్మకు ఈ నెల 18 వ తేదీన ముగ్గురు ఆడపిల్లలు జన్మించారు. పిల్లలు, తల్లి క్షేమంగా వున్నారు.

విలేఖరులకు సూచనలు

విలేఖరులు, వార్తలు పంపేవారు ఈ క్రింది సూచనలను గమనించాలి.

1. కాగితానికి ఒకేవైపున సిరాతో విడివిడిగా తెలిసేటట్లు వ్రాయాలి. గొలుసు కట్టుతో వ్రాయరాదు. కనపడీ కనపడ కుండా ఉండేటట్లు పెన్సిల్ [illegible] పంపరాదు.
2. వార్తలు క్లుప్తంగా వుండాలి. విషయం స్పష్టంగానూ, సుబోధకంగానూ వుండేటట్టు వ్రాయాలి.
3. గ్రామాలనుండి వార్తలు పంపేవారు ఆయా తాలూకా, జిల్లాల పేర్లను కూడా ఉదహరించాలి.

—సంపాదకుడు

బ్రిటిష్ ఎన్నికలు:

లేబర్ పార్టీ ఓటమికి ఆ పార్టీనాయకులే కారణం

లేబర్ పార్టీ భవిష్యత్తేమిటి? బ్రిటన్‌లో గత వారం జరిగిన ఎన్నికల్లో ఎవ్వరూ అనుకోని విధంగా లేబర్ పార్టీ చిత్తుగా ఓడిపోయిన తరువాత, బ్రిటన్‌లోని రాజకీయ వర్గాల్లో వినబడుతున్న ప్రశ్న ఇది.

ఎన్నికల్లో తమ గెలుపు ఖాయమని [illegible] లేబర్ పార్టీ వారు నమ్ముకొని కూర్చున్నారు. అలాంటివారు ఓడిపోవడమే కాదు, ప్రత్యర్థుల చేతుల్లో పూర్తిగా దెబ్బతినిపోయారు. అయినా కన్సర్వేటివ్ పార్టీకి 13,715,121 ఓట్లూ, 365 సీట్లు రాగా, లేబర్ పార్టీకి 12,191,024 ఓట్లు, 258 సీట్లూ వచ్చాయి అంటే కన్సర్వేటివ్ పార్టీ కన్న లేబరుపార్టీకి 108 స్థానాలు తక్కువ వచ్చాయన్నమాట.

కన్సర్వేటివ్ ప్రభుత్వాన్ని బలపరచే వారుకూడా, ఆ పార్టీ సంపాదించిన పెద్ద మెజారిటీనిచూసి భయపడుతున్నారు. ఇంతటి మెజారిటీవున్నది కదా అని, వారు [illegible] విషయంలో మళ్ళీ [illegible] అని వారిభయం.

కన్సర్వేటివ్ పార్టీ 10 సంవత్సరాలుగా అధికారంలో వున్నప్పటికీ ఈ పది సంవత్సరాల పాలనంతయం ఎంత దారుణంగా వున్నప్పటికీ, [illegible] సూయజ్ పర్యాయం [illegible] ఎన్నికల్లో గెలవడం చూచి, [illegible] బ్రిటన్‌లో సమర్థవంతమైన, నిజమైన ప్రతిపక్షం [illegible] అనే ప్రశ్నలు కూడా ఉత్పన్న మవుతున్నవి. ఈ [illegible] ప్రజాస్వామ్యం సజీవంగా మనగలదా అనే సందేహాలు కూడా కలుగుతున్నాయి.

వాస్తవంలో లేబరు పార్టీ ఎన్నికల్లో గెలవాలని వుండవచ్చు. పలువురు ప్రజల రక్తం పిండి, పెట్టుబడిదారీ సంస్థలు సంపాదించిన అధిక లాభాలలో వృద్ధి భాగాన్ని ప్రజలకు పంచి, వారిని సంతృప్తి పరచడానికి ప్రయత్నించినప్పటికీ, కన్సర్వేటివ్ పార్టీ ప్రభుత్వవిధానాలు [illegible] బ్రిటిష్ ప్రజలు విసుగెత్తిపోయారు.

బ్రిటన్‌లో హైడ్రోజన్ బాంబుల స్థావరాలు పెంచడం, పశ్చిమ జర్మనీ పునరాయుధీకరణకు తోడ్పడం, సూయజ్ కాల్వ విషయంలో [illegible] ప్రజలు [illegible]. కాని ఇలాంటి [illegible] ఈ పార్టీ యే [illegible] బ్రిటిష్ ప్రజలు నిర్ణయించుకొన్నారంటే దానికి కారణం లేబర్ పార్టీ నాయకత్వమే. [illegible] లేబర్ పార్టీ, కన్సర్వేటివ్ పార్టీకి విభిన్నమైన ప్రతిపక్షంగా నిలబడటానికి నిరాకరిస్తూ వచ్చింది. పార్లమెంటులో ప్రధాన సమస్యలపై ప్రతిపక్షంగా వ్యవహరించకపోవడమే కాక, పార్లమెంటు వెలుపల ప్రజలకు నాయకత్వం వహించడానికి అది చేసిన కృషి కూడా శూన్యం.

ఎన్నికల ప్రచారం ఉధృతంగా జరుగుతున్న రోజుల్లో కన్సర్వేటివ్ పార్టీకి తాము గెలుస్తామనే ధైర్యం లేదు. ఓడిపోతామనే భయం చాలామంది పార్టీ నాయకులకు పట్టుకున్నది. అనుభవంలో కన్సర్వేటివ్ పార్టీకి [illegible] 51, 55 ఎన్నికల్లో లేబర్ పార్టీ ఓటమికి కారణభూతమైన ఆ పాత విధానాల ఆధారంతోనే ఆ పార్టీ ఈ ఎన్నికల పోరాటం ప్రారంభించింది. సోషలిజానికి స్వస్తి చెప్పి గెయిట్స్కెల్ "నూతన పంథా" తో వారు ప్రజల ముందు నిలబడ్డారు.

లేబరుపార్టీ విధానాలు

నేడు ప్రపంచంలో అన్నిటికన్నా ప్రధానమైన సమస్య శాంతికోసం సాగించే పోరాటం. ఈ సమస్యపై లేబర్ పార్టీ కన్సర్వేటివ్ పార్టీతో ఏకీభవిస్తున్నది.

ఇక దేశీయ విధానాలలో లేబర్ పార్టీ వైఖరి ఏమిటి? ప్రస్తుత ఆర్థిక వ్యవస్థను మార్చి సోషలిజం స్థాపించడానికి తాము కృషి వహించాలనే విషయం వారి విధానాల్లో ఎక్కడా కానరాదు. దేశంలోని పెట్టుబడిదారీ సంస్థల అధికార దర్పాలనూ, బలాన్ని తగ్గించడానికి లేబర్ పార్టీ ఒక కార్యక్రమంతో ముందుకురాలేదు. అంతేకాదు, [illegible] ఉత్పత్తి [illegible]. పోతే కొన్ని చిల్లరమల్లర సాంఘిక సంస్కరణలను కొన్నిటిని వారి కార్యక్రమంలో చేర్చారు. అయితే ఈ సంస్కరణలకు "ఆయుధాల ఉత్పత్తి చేయవచ్చంటారా" అని సమాధానం చెప్ప నిరాకరించారు. అంటే ఏమిటి? పెట్టుబడిదారీ సమాజాన్ని పెట్టుబడిదారులకన్నా సమర్థవంతంగా [illegible]. పెట్టుబడిదారుల పార్టీకే అప్పచెప్పడం మంచిదని బ్రిటిష్ ప్రజలు సహజంగా అనుకున్నారు.

[illegible] ప్రజలకిట్లు సంపాదించడానికై సోషలిస్టు విధానాలకే స్వస్తి చెప్పడంవల్ల కలిగిన ఫలిత మేమంటే, లిబరల్ పార్టీకి 1,613,540 ఓట్లు వచ్చాయి, లేబర్ పార్టీలోని [illegible] నిరాశా నిస్పృహలు అలవరించాయి.

ఎన్నికల ఫలితాలు ప్రకటించబడడంతో, కంపెనీల వాటాల ధరలు విపరీతంగా పెరిగాయి. 40 వ సంవత్సరంలో స్టాకు వ్యాపారంలో ఎన్నడూ లేనంత ఉత్సాహం వెల్లికింది. స్టాకు వ్యాపారస్థులు మాక్‌మిలన్‌ను [illegible].

ఎన్నికల ఫలితాలు తెలుస్తూనే, లిబరల్ పార్టీ నాయకుడు జో గ్రిమండ్, లేబరుపార్టీ లిబరల్ పార్టీతో కలిసి ఒక ప్రతిపక్షంగా ఏర్పడడం బాగుంటుందని సూచించారు. ఇక దీనితో సోషలిస్టు ప్రతిపక్ష మనేది దేశంలో వుండదనే ఆశతో, గ్రిమండ్ ప్రతిపాదన కన్సర్వేటివ్ పార్టీ వారికి చాలా సంతోషం కలిగించింది. కాని ఈ సమీకరణం [illegible] లిబరల్ పార్టీ [illegible] బ్రాడికల్, ఇతర లిబరల్ పార్టీ నాయకులు [illegible]. కాని విషయం ఇలాంటి ప్రతిపాదనలవల్ల లేబర్ పార్టీ, సోషలిస్టు సిద్ధాంతాల నుండి ఎంతదూరం వుందో తెలుస్తోంది.

కమ్యూనిస్టుపార్టీ వ్యాఖ్య

ఈ సందర్భంలో బ్రిటిష్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక "డెయిలీ వర్కర్" వ్యాఖ్యానించింది.

లేబర్ పార్టీ మితవాద విధానాలకు స్వస్తి చెప్పి, [illegible] మొగ్గాలని కమ్యూనిస్టుపార్టీ కోరింది.

"ప్రతి సహకారసంఘ కార్యకర్త, ప్రతి లేబరుపార్టీ, కమ్యూనిస్టుపార్టీ సభ్యుడూ ఈ పరాజయాన్ని ఎదుర్కొని [illegible] కార్యక్రమం [illegible] వుంది" అని 'డెయిలీ వర్కర్' వ్రాసింది.

పశ్చిమ జర్మనీనుండి వెలువడే పత్రికలు కూడా కన్సర్వేటివ్ పార్టీకి ఓటుచేసిన బ్రిటిష్ ప్రజలను ఇలా ఎత్తిపొడిచింది:

"బ్రిటన్‌లో కార్మికులు, టెలివిజన్ సెట్లు ప్రవాహంలో, బ్రిటిష్ ప్రజలకు "సూయజ్ కాల్వ ధూర్తత్వం"పైనా, బ్రిటిష్ పరిపాలకుల [illegible] పైనా [illegible] ఆగ్రహము [illegible] నిపోయిందని ఎన్నికల ఫలితాలు తెలుపుతున్నవి. మితవాదులతో [illegible] లేబరు పార్టీ [illegible] ఇలా వ్యాఖ్యానించారు.

"ప్రజలలో రెండు పరస్పర విరుద్ధమైన మనస్తత్వాలున్నాయి. తృప్తి, భయము. తాము [illegible] పెరిగిందనే సంతృప్తి, ఈ పరిస్థితులు ఎన్నాళ్ళుంటాయో అని సందేహమూ, [illegible] పెరుగుతున్నాయనే భయమూ"

అంటే చాలాకాలం క్రితమే మార్క్స్, లెనిన్‌లు బ్రిటిష్ ప్రజలను గూర్చి చెప్పిన మాటలను మరొక రూపంలో జెవాన్ అంగీకరిస్తున్నాడన్నమాట. వలస ప్రజల రక్తంతో [illegible] పాలక వర్గాలు తమ విస్తరణలోని ఎంగిలి మెతుకులతో బ్రిటిష్ కార్మికులను తృప్తిపరుస్తున్నారనీ, అందువల్ల వారు [illegible] కోల్పోవడానికి పూనుకోవట్లేదని మార్క్స్, లెనిన్‌లు అన్నారు.

కాని తాము ప్రజల విశ్వాసాన్ని కోల్పోవడానికి [illegible] తమ విధానాలే కారణమనే జ్ఞానం లేబరుపార్టీ నాయకుల కింకా కలిగి నట్లు లేదు.

నేషనల్ ఎకో రేడియోవారి టూల్‌రూమ్. ఈ ఫ్యాక్టరీలోని అన్ని రకాల యంత్రాలను అన్ని రకాల మరమ్మతులు చేయుటకు వీలుగా ప్రెస్ టూల్స్‌తో అమర్చబడినది. రేడియోలకు అవసరమైన మెటల్, బేకలైట్ పార్టులను తయారు చేస్తుంది.

సభలు సమావేశాలు

కృష్ణాజిల్లా టీచర్సుగిల్డు ఆంధ్రప్రదేశ్ టీచర్సు యూనియన్ల వార్షిక సమావేశాలు ఈ నెల 23, 24 తేదీలలో బందరు నోబుల్ హైస్కూలులో జరుగుతాయి.

పంచాయతీ ఎన్నికల ఫలితాలు

వత్సవాయి, అక్టోబరు 20

కృష్ణాజిల్లా జగ్గయ్యపేట తాలూకా వత్సవాయి పంచాయతీకి శ్రీయుతులు [illegible] మిర్యాల [illegible] నారాయణ, ముక్కపాటి నాగభూషణం, [illegible] ఏసోబు, [illegible] వెంకటేశ్వర్లు, [illegible] దశరథ రామయ్య, బత్తిన రామయ్య, [illegible] వెంకటకృష్ణయ్యగార్లు ఎన్నికయ్యారు.

మోగులూరు

నందిగామ తాలూకా మోగులూరు పంచాయతీకి యీ క్రిందివారు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

శ్రీయుతులు [illegible] వెంకటేశ్వరరావు, మోగులూరు [illegible] రావు, గోకవరపు వెంకటేశ్వర్లు, [illegible], [illegible] రామయ్య, [illegible] గార్లు.

కొండేపాడు

గుంటూరుతాలూకా కొండేపాడు పంచాయతీకి శ్రీయుతులు ముప్పాళ్ళ సుబ్బారావు, (క), [illegible] వెంకటేశ్వరరావు (క), [illegible] వెంకటేశ్వరరావు (క. స. బ), ముప్పాళ్ళ శరభయ్య (క. స. బ.), [illegible] (స్వ) గార్లు ఎన్నికయ్యారు.

అనుమంచిపల్లి

కృష్ణాజిల్లా అనుమంచిపల్లి పంచాయతీకి శ్రీయుతులు [illegible] కోటయ్య, [illegible] రాములు, నందమూడి లక్ష్మీనారాయణ, బెదకం పుల్లయ్య, [illegible] కొండలరావు, [illegible] సత్తెయ్య, [illegible] పిచ్చయ్యగార్లు ఎన్నికయ్యారు.

నేషనల్ ఎకో రేడియో వారోత్సవం

జెనరల్ రేడియో అండ్ అప్లయన్సెస్ కంపెనీవారు తమ నేషనల్ ఎకో రేడియో [illegible] అక్టోబరు 18 నుండి 24 వరకు భారతదేశ మంతటా వారోత్సవం జరుపుతున్నారు. ఈ సందర్భంలో వారు రేడియోలవల్ల అటు వ్యక్తులకు ఇటు దేశానికి ఎలాంటి ప్రయోజనాలున్నాయో, ముఖ్యంగా ప్రజాక్షేమాభివృద్ధి విధానం అనుసరించి పురోగమించాలని [illegible] మనదేశంలో ముందు ముందు రేడియో చాలా ప్రధాన పాత్ర వహించగలదని అందువల్ల యీ వారోత్సవం జరిపి [illegible] నేషనల్ ఎకో రేడియోవారి [illegible] విస్తృతంగా ట్రాన్స్ మిటింగ్ [illegible] భాషలలో, అనేక [illegible] భారతదేశానికి సరియైన పద్ధతిలో [illegible] ప్రజలు తోడ్పడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

రేడియో

గురువారం, అక్టోబరు 22

విజయవాడ

357 1 మీటర్లలో (840 కిలో సై)

ఉదయం: 6-30 [illegible], ప్రసార వివరాలు; 6-35 నాదస్వర సంగీతం; 6-40 భక్తిరంజని; 7-0 తె. వా; 7-15 ఆకాశవాణి [illegible]: నాదస్వరం; 7-45 సంగీతశిక్షణ; 8-0 ఆం. వా; 8-15 హిం. వా; మధ్యాహ్నము: 12-30 వ్యవసాయం; 1.0 లలిత సంగీతం; 1-30 వి ఎస్. రాఘవాచార్; 1.50 తె. వా; 3 30 [illegible]; 3-45 మా. పా. విద్యార్థులకు; సాయంత్రం: 6.0 స్థానిక ప్రకటనలు; 6-5 ప్రాం. వా; 6-15 గ్రామస్థులకు; 7-0 తె. వా; 7-15 గ్రామస్థులకు; 7-30 నిమిషం తీరిక ఉంటే: కార్మికుల ప్రసంగము; 7-45 రాగం, తానం, పల్లవి; 8 30 రేడియో న్యూస్ రీల్ (ఢిల్లీ నుండి రిలే); 8-40 ఆకాశవాణి [illegible]: నాదస్వర; 9-0 ఆం. వా; 9-15 ఫిల్మ్ సంగీత; 9-30 అఖిల భారత నాటక కార్యక్రమం '[illegible]' (తెలుగు) - (మద్రాసు నుండి రిలే); 10 30 సమాప్తి.

హైదరాబాద్ - (ఎ)

405 4 మీటర్లలో (740 కిలో సై)

ఉదయము: 6-30 సుప్రభాత్; 6-35 కార్యక్రమ వివరణ; 6-40 భక్తిరంజని; 7-0 తె వా; 7-15 ఆకాశవాణి [illegible]: నాదస్వరం; 7-45 సంగీతశిక్షణ; 8-0 ఆం. వా; 8.15 హిం. వా; 8-30 హిందూస్తానీ సంగీతపాఠం; మధ్యాహ్నము: 12-30 వ్యవసాయం; 1-0 స్త్రీల కార్యక్రమం - (ఉర్దూ); 1-30 [illegible], 1-50 తె వా; 2-0 శాస్త్రీయ సంగీత్; 2-10 ఉర్దూలో వార్తలు; 3-35 మా. పాఠశాలలకు - (ఉర్దూ); 3 45 మా. పా. విద్యార్థులకు - (విజయవాడ నుండి రిలే); సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-5 ప్రాం. వా; 6-15 [illegible]; 7-0 తె. వా; 7-15 ఉర్దూ [illegible]; 7-30 నిమిషం తీరిక ఉంటే: కార్యక్రమ - ప్రసంగ; 7-40 [illegible]; 7-45 రాగం, తానం, పల్లవి; 8-30 రేడియో న్యూస్ రీల్; 8-40 [illegible] సంగీతం; 8-15 [illegible] సంగీత్; 9-0 ఆం. వా; 9-15 [illegible] వా; 9-30 అఖిల భారత నాటక కార్యక్రమం '[illegible]' - (తెలుగు) - (మద్రాసు నుండి రిలే); 10-30 సమాప్తి.

హైదరాబాద్ - (బి)

42 02 మీటర్లలో (7140 కిలో సై)

ఉదయం: 6-30 సుప్రభాత్; మధ్యాహ్నం: 12-30 వ్యవసాయం; 1 0 [illegible]; 1-30 [illegible]; 2-10 శాస్త్రీయ సంగీత; 3-45 మా. పాఠశాల విద్యార్థులకు; సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-15 గ్రామస్థులకు; 7.0 తె వా; 7-15 గ్రామస్థులకు; 7-30 ప్రసంగం - (హై. ఎ. రిలే); 9-15 లలితసంగీత్ - [illegible]; 9 30 హై. ఎ. రిలే; 10-30 సమాప్తి.

బజారు ధరలు

విజయవాడ, అక్టోబరు 20

[మధ్యాహ్నం గం॥ 1 వరకు]

బంగారం ధరలు		
తులము: పాత		124 8 0
కొత్త		123 8 0
సవరను		91 0 0
వెండి: 100 తులములు		203 0 0
తులము		2 2 0
ధాన్యం ధరలు		
24 నెంబరు		రు 32 0 0
[illegible]		30 8 0
12 నెంబరు		29 0 0
అక్కుళ్ళు		28 0 0
[illegible]		28 0 0
బియ్యం ధరలు		
24 నెంబరు		రు. 76 0 0
[illegible]		71 4 0
12 నెంబరు		68 0 0
అక్కుళ్ళు		66 0 0
[illegible]		64 0 0
అపరాల ధరలు		
మినుములు [illegible]		57 0 0
కందులు		52 0 0
[illegible] పెసలు(మాగాణి)		54 0 0
[illegible] పెసలు 230 [illegible]		56 8 0
[illegible] పెసలు(మెట్ట)		49 0 0
శనగలు (దేశవాళి)		45 0 0
శనగలు ([illegible])		37 0 0
ధనియాలు [illegible]	68/-70	0 0
ఉలవలు		39/45 0 0
ఆముదాలు		45 0 0
పంచదార (ఉయ్యూరు)		116 0 0
[illegible]		41/ 0 0
[illegible]		11 0 0
బెల్లం ,,	6-0-0	9 0 0
మిర్చి ,,	30-0-0	33 0 0
[illegible]		2 10 0
చింతపండు,,	10-0-0	18 0 0
[illegible] ,,		36 0 0
[illegible] 177 [illegible]		
[illegible]		65 0 0
[illegible]		61 0 0
[illegible]		18 2 0
[illegible] 160 [illegible]		25 0 0

కేరళ భూసంస్కరణల చట్టాన్ని ఆమోదించాలని ఆందోళన

పదిలక్షల సంతకాలతో రాష్ట్రపతికి విజ్ఞప్తి సమర్పించేందుకు కర్షకసంఘం సన్నాహాలు

తిరుచ్చూర్, అక్టోబరు 18

కేరళ వ్యవసాయ సంస్కరణల చట్టాన్ని ఆమోదించడానికి వీలుగా రాజ్యాంగచట్టం 201వ సెక్షన్ క్రింద గల అధికారాలను చేబడుతూ ప్రకటన జారీ చేయవలసిందిగా 10 లక్షల సంతకాలతో 'కేరళ కర్షక సంఘం' రాష్ట్రపతికి ఒక విజ్ఞాపన పత్రాన్ని సమర్పించనున్నది.

ఈ విజ్ఞాపన పత్రాన్ని రాష్ట్రపతికి సమర్పించేందుకు ఢిల్లీకి వెళ్ళనున్న ప్రతినిధివర్గానికి అఖిలభారత కిసాన్ సభ అధ్యక్షులు శ్రీ ఎ. కె. గోపాలన్ నాయకత్వం వహిస్తారు.

కేరళ కర్షక సంఘం కార్యవర్గం నిన్న ఇక్కడ సమావేశమై కమ్యూనిస్టు ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు రైతులు సాధించిన [illegible] ప్రస్తుతం జరుగుతున్న ప్రయత్నాలను ఖండిస్తూ తీర్మానించారు. ఇలాంటి ప్రయత్నాలను [illegible] కార్యవర్గం కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. తీర్మానంలో యింకా ఇలా విషయాలను పేర్కొన్నారు:

"కొన్ని వర్గాలు భూములపై కొన్ని [illegible] ప్రభుత్వం ఉత్తర్వు చేసింది. కాని రాష్ట్రంలోని [illegible] ప్రారంభించారు. కేరళ శాసనసభ ఆమోదించిన "వేదఖళ్ళ నిలుపుదల చట్టాన్ని" అమలుజరపడానికి కోర్టులు, పోలీసు అధికారులు ఇష్టపడడంలేదు. ఈ ధోరణిని అరికట్టడానికై రైతులంతా ఆందోళన ప్రారంభించారు.

[illegible] కొన్ని వర్గాలు [illegible] ఉధృతమవుతోంది. జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసుకు చెందని కార్మికులను యజమానులు ఉద్యోగాలనుండి తీసివేసి వారి స్థానంలో [illegible], ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ లేకుండా పోతోంది." అని ఆ తీర్మానంలో వివరించారు.

[illegible]



పెప్స్ గొంతు మరియు గుండె బిళ్లలను మీరు సేవించేయడం మీ దగ్గు త్వరితంగా పోవును [illegible] దగ్గులను త్వరితంగా నివారించును [illegible] వి. ఇ. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.
ఏజంట్లు: దాదా & కో., యప్పనాయక్‌వీధి, మద్రాస్-3

కేరళలో శాంతిభద్రతల స్థాపన

అఖిలపక్ష కమిటీలు అవసరమని సూచన

ఎర్నాకుళం, అక్టోబరు 19

రాష్ట్రంలో ఉద్రిక్తత వున్న ప్రాంతాలలో స్థానిక స్థాయిలో అన్ని పార్టీల నాయకులతో సమావేశాలు జరిపి శాంతి పరిస్థితులు ఏర్పడేటట్లు అధికారులు ప్రయత్నించాలని కేరళ మాజీ న్యాయశాఖా మంత్రి శ్రీ కృష్ణయ్యర్, పార్లమెంటు సభ్యుడు శ్రీ టి. సి. [illegible] కలిసి సంయుక్త ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ఉద్రిక్త పరిస్థితి ఏర్పడేచోట అటువంటి పరిస్థితి ఏర్పడకుండా నివారించేందుకుగాను అన్ని పార్టీల నాయకులు, సుహృద్భావం గల పార్టీయేతర పెద్దలు కలిసి [illegible] కూడా వారు ఆ ప్రకటనలో కోరారు.

కేరళ పోలీసు సంస్కరణల కమిటీ

అనంతపురం, అక్టోబరు 19

మాజీ కమ్యూనిస్టు ప్రభుత్వం నియమించిన కేరళ పోలీసు సంస్కరణల కమిటీ [illegible] సమావేశమై [illegible] నేటితో సమావేశం ముగిసింది.

వివిధ తరగతుల ప్రతినిధులు, యజమానులు, ప్రముఖ లాయర్లు, ఒక పార్లమెంటు సభ్యుడు, ఒక మాజీ కేరళ మంత్రి మొత్తం 17 మంది వద్ద కమిటీ సాక్ష్యం సేకరించింది.

వచ్చేనెలలో కమిటీ తిరువనంతపురంలో తిరిగి సమావేశం కానున్నది.

బెంగాల్, బీహారు సరిహద్దు వివాదం

బీహారు పోలీసును పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం అరెస్టు చేసిన వైనం

పాట్నా, అక్టోబరు 19

బీహారు రాష్ట్రంలోని పూర్ణియా జిల్లాలోని గోవిందపూర్ గ్రామంలో ముగ్గురు వ్యక్తులమీద జామీనుకులేని వారంట్లు జారీచేయడానికి వెళ్లిన ఒక బీహారు పోలీసును పశ్చిమ బెంగాల్ పోలీసులు అరెస్టుచేశారు. తర్వాత ఆ ప్రాంత ప్రజలపై [illegible] చేసుకున్నాడని, అతనిపై కేసు పెట్టారు.

అసలు యీ గోవిందపూర్ గ్రామం తమదని పశ్చిమ బెంగాలు ప్రభుత్వం వాదిస్తోంది. గతకొంతకాలంగా యీ గ్రామంనుంచి [illegible] కూడ వసూలు చేస్తున్నది.

ఈ విషయాన్ని నేడు బీహారు రాష్ట్ర అసెంబ్లీలో [illegible] ఉపమంత్రి శ్రీ పాండే తెలిపారు.

అయితే రెవెన్యూ రికార్డుల్లో 1847 నుంచీ యీ గ్రామం బీహారుకు చెందినదిగా [illegible] ఉందని శ్రీ పాండే ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

[illegible] అరెస్టు సంఘటన జరిగిన తర్వాత బీహారు రాష్ట్రంలోని [illegible] సర్కిల్ ఇన్స్పెక్టరు పశ్చిమ బెంగాలుకు చెందిన [illegible] వెళ్ళి, అక్కడ నిర్బంధంలో వున్న ఆ పోలీసును విడిపించుకు వచ్చారు.

పశ్చిమ బెంగాలు [illegible] ఈ వివాదాన్ని [illegible] బీహారు ప్రభుత్వం బెంగాలు ప్రభుత్వానికి ఒక లేఖ వ్రాసింది. కాని ఇంతవరకు దానికేమీ సమాధానం రాలేదు.

కేంద్రంతో కేరళ గవర్నరు సంప్రదింపులు

న్యూఢిల్లీ, అక్టోబరు 19

కేరళ రాష్ట్ర పరిపాలనా వ్యవహారాల గురించి కేంద్రప్రభుత్వంతో సంప్రదించే నిమిత్తం ఇక్కడకు వచ్చిన కేరళ గవర్నరు డా॥ బి. రామకృష్ణారావు నేడు కేంద్ర హోంశాఖామంత్రి శ్రీ గోవిందవల్లభపంత్‌ను కలుసుకుని మాట్లాడారు.

కేరళ రాష్ట్రంలో శాంతిభద్రతలు, రాబోయే ఎన్నికలకై జరుగుతున్న ఏర్పాట్లు, రాష్ట్రపతి ఆమోదం కోసం పెండింగులో వున్న బిల్లులు వగైరా విషయాలు యీ సంభాషణల్లో వచ్చాయని తెలుస్తోంది.

రాష్ట్రపతి ఆమోదం కోసం పంపబడిన బిల్లుల్లో కేరళ వ్యవసాయ సంబంధాల బిల్లు, వ్యవసాయ దార్ల రుణ నివారణ బిల్లు వున్నాయి.

సాధారణ ఎన్నికలు జరపడానికి అనువైన వాతావరణం [illegible] జరుగుతాయనీ, ఇదులో మార్పేమీ జరగబోవడంలేదనీ తెలుస్తోంది.

కేరళలో శాంతి భద్రతల పరిస్థితి [illegible] ఏర్పడిన [illegible] మీదని [illegible] పరిస్థితి ఏర్పడిందని డా॥ రావు కేంద్ర ప్రతినిధులతో చెప్పినట్లు తెలుస్తోంది.

పత్రికలవారితో యీ విషయాలపై చర్చించడానికి కేరళ గవర్నరు నిరాకరించారు. [illegible] తిరువనంతపురం వెళతున్నారు.

తాతాకంపెనీలో సమ్మె

జంషెడ్‌పూర్, అక్టోబరు 19

ఒక కార్మికుని తగు కారణం లేకుండా ఉద్యోగంనుంచి తాత్కాలికంగా బర్తరఫు చేసినందుకు నిరసనగా 110 మంది కార్మికులు "టెల్కో కంపెనీ"లో [illegible] సమ్మె ఆరంభించారు.

నాజర్‌కు పాకిస్తాన్ ఆహ్వానం

లాహోర్, అక్టోబరు 19

పాకిస్తాన్‌ను సందర్శించవలసిందిగా పాక్ ప్రభుత్వం అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాజర్‌కు ఆహ్వానం పంపినట్లు ఇక్కడ అరబ్ రిపబ్లిక్ రాయబారి తెలిపారు. ఇందుకు సమాధానం యింకా రాలేదని ఆయన చెప్పారు.

పాలకొల్లు సహకార పంచదార ఫ్యాక్టరీ

పాలకొల్లు, అక్టోబరు 18

పాలకొల్లులో నిర్మించ తలపెట్టిన సహకార పంచదార ఫ్యాక్టరీకి కావలసిన యంత్రాలు భారత పంచదార ఇంజనీరింగ్ శాఖవారు సరఫరా చేస్తారు. అందుకు రు. 84 లక్షలను కేంద్రం ఈ సంస్థకు యిచ్చింది. ఫ్యాక్టరీ నిర్మాణానికి మొత్తం 1 కోటి 85 లక్షలు ఖర్చు అవుతుంది.

'ప్రజాతంత్ర సోషలిస్ట్ శక్తులు ఒకే పార్టీగా ఏర్పడాలని త్రిపాఠీ ప్రకటన

నైనిటాల్, అక్టోబరు 18

దేశంలోని "ప్రజాతంత్ర సోషలిస్టు శక్తులన్నీ" కలిసి కాంగ్రెసు స్థానంలో ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పరచగల ఒకే పార్టీగా ఏర్పడవలసిన అవసరమున్నదని ఉత్తర ప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకరు, సోషలిస్టు యూనిట్ పార్టీ నాయకుడూ అయిన శ్రీ ఆర్. యస్. త్రిపాఠీ నేడిక్కడ పత్రికాగోష్ఠిలో అన్నారు.

ఆయన ఇలా అన్నారు:

"నేడు దేశంలో కాంగ్రెసులోని అభివృద్ధి నిరోధక శక్తులు, అటు కాంగ్రెసులోను, ఇటు కాంగ్రెసు వెలుపల స్వతంత్ర పార్టీ రూపంలోనూ, [illegible] శక్తులు [illegible] పోరాడుతున్నవి. కాబట్టి సోషలిజం, ప్రజాస్వామ్యం—ఈ సిద్ధాంతాలు గల వ్యక్తులు, పార్టీలు అన్నీ ఏకమై ఒకే జండా క్రింద సంఘటితం కావలసిన అవసరముంతో వున్నది. కేరళలోని ప్రజాతంత్ర సోషలిస్టు పార్టీలు ఈ సమయంలో సక్రమంగా ప్రవర్తించకపోతే, చరిత్ర వారిని క్షమించదు."

కేరళంలోని సోషలిస్టు పార్టీల మధ్య విధాన కార్యక్రమాల విషయంలో మౌలికమైన భేదాలు లేవని, అందువల్ల [illegible] కావడానికి అటువంటి [illegible] లేవని శ్రీ త్రిపాఠీ అన్నారు.

డాక్టర్ రామమనోహర్ లోహియా తన [illegible] కేరళంలోని సోషలిస్టుశక్తుల [illegible] కలుగుతుందని అన్నారు.

భారతదేశంలో మొరాకో నాయకుడు

న్యూఢిల్లీ, అక్టోబరు 19

మొరాకో [illegible] భారతదేశంలో పర్యటించడానికి నేడిక్కడికి వచ్చారు. ఆయన భారత ప్రభుత్వ అతిథిగా వుంటారు.

సోంపేట, అక్టోబరు 19

సోంపేట [illegible] అధ్యక్షులుగా శ్రీ [illegible] నేడు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.



అర్థశతానుభవము కలిగిన రసాయన శాస్త్ర నిపుణుని పర్యవేక్షణలో నూతన పరికరముల ననుసరించి తయారుచేయబడుచున్నది.
కృష్ణవేణి సిరా
నేషనల్ ప్రొడక్ట్సు సిండికేట్, 292, [illegible] మద్రాసు-21

బొంబాయి ఇంజనీరింగ్ పరిశ్రమలో అగ్నిప్రమాదం

రు 2 లక్షల ఆస్తినష్టం

బొంబాయి, అక్టోబరు 18

[illegible] ఇక్కడ ఒక ఇంజనీరింగ్ పరిశ్రమలో పెద్ద అగ్నిప్రమాదం సంభవించింది. ఫలితంగా [illegible] పెద్దభాగం ధ్వంసమైనాయి. ఇదిగాక అనేక [illegible], ఆఫీసు సరంజామా, [illegible] కూడా తగులబడిపోయాయి.

మంటలు ఆర్పడానికి బొంబాయి ఫైర్ బ్రిగేడ్‌కు చెందిన 16 ఫైర్ ఇంజన్లు ప్రమాదస్థలానికి హుటాహుటిని వచ్చి ఒక్క గంటలో మంటల్ని ఆర్పివేశాయి.

అగ్నిప్రమాదంవల్ల జరిగిన నష్టం 2 లక్షల రూపాయలు ఉంటుందని పోలీసు అధికారుల అంచనా.

అగ్నిప్రమాదానికి కారణాన్ని గూర్చి విచారణ జరుగుతోంది.

సవరణ

విశాలాంధ్ర అక్టోబరు 20 సాయంత్రం [illegible] 4వ పేజీలో నిజామాబాద్ న్యూస్‌ప్రింటు ఫ్యాక్టరీ వార్తలో ఒక పొరపాటు దొర్లింది.

[illegible] 'కాగితం ఫ్యాక్టరీని' అని ఉండాలి.

కేంద్రం న్యూస్‌ప్రింటు ఫ్యాక్టరీ స్థాపించకపోతే, [illegible] రాష్ట్ర ప్రభుత్వమే, మామూలు కాగితం ఫ్యాక్టరీని స్థాపిస్తుందని శ్రీ [illegible] ప్రకటించారు. [illegible] చింతిస్తున్నాము.

—సంపాదకుడు.

జపాన్‌లో శ్రీ మొరార్జీ దేశాయి

టోక్యో, అక్టోబరు 19

జపాను ఆర్థిక మంత్రి యసాకి సాటోతోను, అంతర్జాతీయ వాణిజ్యం, పరిశ్రమల మంత్రి తానకాతో భారత ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీదేశాయి నేడిక్కడ చర్చలు ఆరంభించారు.

భారతదేశంలో తలపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలకోసమై జపాను యివ్వగలిగిన ఆర్థిక సహాయాన్ని గురించి యీ సంభాషణలు జరిగాయి.

ప్రస్తుతం భారతదేశానికి సుమారు 24 కోట్ల రూపాయల పెట్టుబడిని జపాను ఇచ్చింది. భారతదేశంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకోసం పెట్టుబడిని ఇంకా పెంచాలని భారత ఆర్థిక మంత్రి అభ్యర్థించినట్టు జపాను ఆర్థిక మంత్రి ప్రతినిధి ఒకరు తెలిపారు.

ఇచ్చిన పెట్టుబడిని భారతదేశం [illegible] జపాను ఆర్థికమంత్రి చెప్పగా, వచ్చే ఆరు నెలల్లో [illegible] ఉపయోగించగలమని భారత ఆర్థిక మంత్రి జవాబిచ్చినట్టు [illegible] తెలియజేశారు.

లండన్, వాషింగ్టన్ నగరాలు దర్శించి భారతదేశానికి తిరిగివస్తూ శ్రీ దేశాయి ఇక్కడికి వచ్చారు.

ఇండియాలో వరదలు: ఐరాస సానుభూతి

ఐరాస కార్యాలయం, అక్టోబరు 19

ఇటీవల సంభవించిన వరదల వల్ల నష్టానికి గురైన భారత ప్రజలకు సానుభూతి తెలుపుతూ నేటి సమావేశం ఆరంభంలో ఐక్యరాజ్య సమితి సాధారణ సభాసమావేశం అధ్యక్షులు డా॥ విక్టర్ ఆండ్రీస్ బెలాండే ప్రసంగించారు.

"భారత ప్రజలు అనుభవిస్తున్న ఘోర విపత్తుకు యీ సమితి తరఫున, నా తరఫున సానుభూతి తెలుపుతున్నాను" అని డా॥ బెలాండే అన్నారు. ఈ సందేశాన్ని భారత దేశానికి పంపవలసిందని తన కార్యాలయాన్ని ఆదేశించారు.

సింహళ ప్రభుత్వంపై బి. బి. సి. లో విమర్శ

సింహళ ప్రధాని నిరసన

కొలంబో, అక్టోబరు 19

ఇటీవల బి. బి. సి. రేడియోలో సింహళ నూతన మంత్రివర్గాన్ని వ్యాఖ్యాతలు [illegible] చేసినందుకు ప్రధాని దహనాయక నేడు బ్రిటిష్ ప్రభుత్వానికి తన నిరసనను తెలియజేశారు.

ఈ నిరసనపత్రాన్ని కొలంబోలోని బ్రిటిష్ హైకమిషన్ కార్యాలయం ద్వారా అందజేశారు.

బి. బి. సి. రాజకీయ వ్యాఖ్యాతలలోని ప్రధానవ్యాఖ్యాత నిన్న బ్రిటిష్ పత్రిక "సండే అబ్జర్వర్" మొదటి పేజీలో ప్రముఖంగా ప్రకటించింది. అందులో యిలా వ్రాసి వుంది:

"ప్రస్తుత సింహళ మంత్రివర్గంలో మందమతులంతా చేరారు. ఇటువంటి వారితో మంత్రివర్గానికి సారథిగా అనుభవశూన్యుడైనవాడు [illegible]. ఇటువంటి పరిస్థితుల్లో దహనాయక గాని లేదా ప్రస్తుత మంత్రివర్గంగాని ఎక్కువకాలం అధికారంలో వుండడం కష్టం."

ఆ పత్రిక యింకా యిలా వ్రాసింది:

"ఇటీవల సింహళంలో [illegible] విధి [illegible] ప్రజాధిపత్యాన్ని [illegible] ప్రభుత్వం [illegible].

"ఈ పరిస్థితిని దహనాయక త్రోసివేయలేరు. ప్రస్తుత అధికారపార్టీ అధికారంలోకి రావడానికి తోడ్పడింది ఈ [illegible]. అందుచేత ఇప్పుడు వారిని శత్రువులుగా చేసుకొంటే వచ్చే ఎన్నికల్లో తాము అధికారంలోకి రావడం కష్టమని దహనాయకకు తెలుసు."

సింహళ పత్రికల విమర్శ

బి. బి. సి. వ్యాఖ్యానాలు చాల "అసభ్యంగా, హీనంగా" వున్నాయని "టైమ్స్ ఆఫ్ సిలోన్" పత్రిక వ్యాఖ్యానించింది. ఒక విధంగా బి. బి. సి. వ్యాఖ్యానాలు [illegible] అని వ్రాసింది. "ప్రాచ్యదేశాలలోని ప్రజాస్వామ్య వ్యతిరేక శక్తులకు యిది పెద్ద అవకాశం" అనికూడా వ్రాసింది.

రష్యాలో అమెరికా ఉద్యోగి రహస్య కార్యకలాపాలు

వాషింగ్టన్, అక్టోబరు 17

నిన్న మాస్కోలో [illegible] అయిదుగురు సోవియట్ ఉద్యోగులు ఒక అమెరికా ఉద్యోగిని పట్టుకొని, గూఢచారి కార్యకలాపాలను సాగిస్తున్నందుకు అతన్ని హెచ్చరించారు.

ఈ సంఘటన జరిగిన వెంటనే అమెరికా, సోవియట్ యూనియన్‌కు ఒక నిరసనపత్రం అందజేసింది.

సోవియట్ అధికారులు పట్టుకున్న ఉద్యోగి పేరు [illegible]. అతను అమెరికా రాయబార కార్యాలయ ప్రధాన [illegible] ఉద్యోగి. అతనిప్పుడు సోవియట్ నుండి వెళ్ళగొట్టబడ్డాడని అమెరికా విదేశాంగశాఖ ప్రకటించింది.

సాహిత్య వారం 1

సారస్వత వారానికి
మా నూతన ప్రచురణలు

స్వతంత్రపార్టీ అవతరణ ఎవరి శ్రేయస్సుకొరకు? మద్దుకూరి చంద్రశేఖరరావు	0-25
సహకార వ్యవసాయం : వివిధ వాదోపవాదాలు - చండ్ర రాజేశ్వరరావు	0-40
జ్వాలాసుందరి (నవల) అంగర వెంకటకృష్ణారావు	1-50
కొత్తదారి (నవల) 'మంజుశ్రీ'	2-25
లక్ష్యాలు - సాధనాలు కంభంపాటి సత్యనారాయణ	0-19
టిబెట్టు విప్లవం - నెహ్రూ శాశ్వతకీర్తన	0-31
వజ్రాయుధం (కావ్యం) - సోమసుందర్	1-00

అచ్చులో

భారత ప్రజాస్వామ్యానికి ప్రమాదం
— యం. బసవపున్నయ్య
కేరళలో కమ్యూనిస్టుప్రభుత్వ 28 మాసాల ప్రజాపరిపాలన
— పి. అచ్యుతమీనన్
చైనాప్రజల సంక్షిప్తచరిత్ర - అనువాదం: చంద్రం
లోకాంతరయానం - కారల్ గిల్జిన్
— అనువాదం: కొడవటిగంటి కుటుంబరావు
చైనాలో ప్రజాకమ్యూన్లు - అన్నాలూయీస్ట్రాంగ్
వెంకన్న కాపురం (కవితర పాటికలు) ముందిగొండ లింగమూర్తి
ప్రొద్దుపొడుపు (కేరళ వీధిభాగవతం) దాంతట్ల కృష్ణమూర్తి
విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ



సంపాదకత్వం [illegible] విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరఫున ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్, [illegible] విజయవాడ-2.